


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 22 ఏప్రిల్ 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 177
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం శుద్ధ చతుర్దశి రా.2.46, హస్త రా.7.37 వర్జ్యం తె.4.23 నుంచి
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు, దుర్ముహూర్తం మ.12.24 నుంచి 1.14 వరకు తిరిగి మ.2.53 నుంచి 3.43 వరకు




## ఎన్నికల్లో గెలవలేని వారు
# రాజ్యసభకా ?

- టెక్ సిటీ బెంగళూరును ట్యాంకర్ సిటీగా మార్చారు
- బెంగళూరు నీటి కరువుపై ప్రధాని మోడీ విసుర్లు
- దేశాన్ని అన్నిరంగాల్లో గ్లోబల్ హబ్‌గా మారుస్తానని హామీ
- ఇండియా కూటమికి మాత్రం మోడీని తప్పించడమే లక్ష్యమని విమర్శ

రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్ పోటీ చేస్తున్న జాలోర్ ఎంపీ స్థానంలో బీజేపీ అభ్యర్థి లుంబరం చౌదరి తరుపున ప్రధాని మోడీ ఆదివారం ప్రచారం చేశారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలవలేని వారు, రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యులు అయ్యారు. అని అన్నారు. రాజస్థాన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. రాజస్థాన్ నుంచి ఒక దక్షిణాది నేతను కాంగ్రెస్ రాజ్యసభకు పంపింది. ఆయన ఎప్పుడూ రాజస్థాన్ గురించి మాట్లాడలేదు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ని కూడా రాజ్యసభకు పంపారు.


6లో


3లో

## శ్రీ సీతారాముల కల్యాణానికి
# కోటి తలంబ్రాలు సమర్పణ

ఒంటిమిట్టలో సోమవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను ఆదివారం సమర్పించారు. మొత్తం 180 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, అర్చకులు శ్రీ శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు. ఈ తలంబ్రాల కోసం ఆరు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి నాలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని శ్రీ కళ్యాణ అప్పారావు తెలిపారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## రాష్ట్రానికి ఏం చేసాడో చెప్పుకోలేకే
# జగన్ డ్రామాలు

- పెన్షన్ కుట్రలు, గులకరాయి డ్రామాలను ప్రజలు ఛీ కొట్టారు
- బీఫాం తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచిరావాలి
- ప్రచారానికి 20 రోజులే ఉంది..ఈ సమయం మీకు ఎంతో కీలకం
- ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలవాలి అన్నదే మన నినాదం


3లో

## ఏపీ కాంగ్రెస్ మూడో
# జాబితా విడుదల



### 9 మంది అభ్యర్థుల్ని ప్రకటించిన అధిష్టానం

ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఏపీ ఎన్నికలకు సంబంధించి ఇదివరకే రెండు జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్ ఆదివారం (ఏప్రిల్ 21న) మూడో జాబితా విడుదల చేసింది. తాజా జాబితాలో 9 లోక్ సభ స్థానాలకు కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ అభ్యర్థులను ప్రకటించింది.

వివరాలు-2లో

## పంద్రాగస్టులోపు
# రుణమాఫీ

- హామీల అమలులో వెనకంజ వేయం
- ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
- కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రైతులకు పలు హామీలు ఇచ్చింది. ఇందులో రైతు భరోసా కింద ఏడాదికి రూ.15 వేలు అందించడం. వరికి బోనస్ గా రూ.500 చెల్లించడం. అలాగే రూ.2 లక్షల రుణ మాఫీ చేయడం. అయితే కాంగ్రెస్ ఇప్పటి వరకు ఇందులో ఏ ఒక్కటి అమలు చేయాలేదు.


6లో

## అంతా ఇంతే!




మన బస్సులో కూడా ఫ్రీ అని మహిళలు ఎక్కుతారేమో సార్

## వైఎస్ జగన్ కంటే
# కుంభకర్ణుడు నయం

- కర్నూలులో షర్మిల ఎన్నికల ప్రచారం
- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని బీజేపీ మోసం చేసిందన్న షర్మిల
- ఏపీలో వైసీపీ కూడా నిరుద్యోగులను మోసం చేసిందని ఆగ్రహం
- ఎన్నికల ముందు దగా డీఎస్సీ ప్రకటించారని వైఎస్ షర్మిల విమర్శలు


3లో

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీ, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి బీజేపీ మోసం చేసిందని అన్నారు. ఆ లెక్కన ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు రావాలి కదా.. వచ్చాయా? అని ప్రశ్నించారు. ఏపీలో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా రాలేదని తెలిపారు.

## 140 కోట్ల మంది
# ప్రతినిధి మోడీ


5లో

- అభివృద్ధి కార్యక్రమాలకు మారుపేరు మోడీ
- రాబోయే ఐదేళ్లలో ప్రపంచంలోనే ముందు వరుసలో నిలిచేది భారత్
- పేదలకు అండగా మోడీ గ్యారెంటీ
- రాబోయే ఐదేళ్లలో ప్రతి ఇంటికి నీరు అందించేది మోడీ గ్యారెంటీ
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి

# కేసీఆర్‌ది చాణక్యనీతి

- వలసలకు అడ్డుకట్ట వేసే దిశగా కసరత్తు
- రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకోవడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించిన కేటీఆర్


5లో

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకున్నట్టు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి తో వెయిట్ చేయనా ఎమ్మెల్యే మరోవైపు కేటీఆర్ తో కూడా కలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్నారు. సిట్టింగ్ చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ గెల్చుకోవాలని బీఆర్ ఎస్ అధినాయకత్వం రంగంలోకి దిగింది.



## అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు బి.ఫాంలు అందించిన చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులకు బి.ఫాంలు అందించారు. ఉండవల్లిలోని తన నివాసంలో బి.ఫాంలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి మొదలు పెట్టి అభ్యర్థులకు బిఫాంలు అందించారు.

**తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ప్రతిజ్ఞ**

తెలుగుదేశం పార్టీ శాసనసభ / పార్లమెంటు అభ్యర్థిగా ఎంపికైన నేను పార్టీ ఆశయాలకు, సిద్ధాంతాలకు, నిర్ణయాలకు ఎల్లవేళలా కట్టుబడి ఉంటానని, పార్టీకి విధేయతతో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. నాకు రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన తెలుగుదేశం పార్టీ సాక్షిగా నీతి, నిజాయితీతో, నిరాడంబరంగా ప్రజా సేవకు అంకితమౌతాను. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ నైతిక విలువలతో, కుల, మత వర్గాలకు అతీతంగా సర్వవర్గ సంక్షేమానికి, ఆదర్శవంతమైన సమాజం కొరకు కృషి చేస్తాను. ప్రజా తీర్పు ద్వారా నాకు సంక్రమించే పదవిని బాధ్యతాయుతంగా స్వీకరించి, దేశ, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు కృషి చేస్తాను.

స్వర్గీయ ఎన్.టి.రామారావు ఆశయ సాధనకు పాటుపడుతూ, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని పరిరక్షిస్తాను. నేడు విధ్వంసమైన మన రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకోవడంలో భాగస్వామిని అవుతాను. ప్రజల, ప్రభుత్వ ఆస్తులకు, ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తాను.

ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర శ్రేయస్సు కోసం అవిశ్రాంతంగా మనసా, వాచా, కర్మేణా కృషి చేస్తానని మనస్సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని ప్రతిజ్ఞ చేయించారు.

# రాష్ట్రానికి ఏం చేసాడో చెప్పుకోలేకే జగన్ డ్రామాలు

- పెన్షన్ కుట్రలు, గులకరాయి డ్రామాలను ప్రజలు ఛీ కొట్టారు
- బీఫాం తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచిరావాలి
- ప్రచారానికి 20 రోజులే ఉంది..ఈ సమయం మీకు ఎంతో కీలకం
- రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం..సంకల్పంతో ముందుకెళ్లండి
- ప్రజలు గెలవాలి..రాష్ట్రం నిలవాలి అన్నదే మన నినాదం
- 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి.. ఓటు బదిలీ జరగాలి
- ప్రజాగళానికి వస్తున్న స్పందన జగన్ పతనాన్ని చాటిచెప్తోంది
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఫాంలు అందించిన చంద్రబాబు
- అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించిన అధినేత



అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి ఏం చేసాడో చెప్పుకోలేకే డ్రామాలకు తెరతీస్తున్నారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. పెన్షన్ల విషయంలో జగన్ చేసిన కుట్రలు, ఆడిన గులకరాయి డ్రామాను ప్రజలు ఛీ కొట్టారన్నారు. ప్రజాగళానికి వస్తున్న స్పందనే జగన్ పతనాన్ని చాటిచెప్తోందన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో పార్లమెంట్, శాసనసభకు పోటీ చేసే అభ్యర్థులకు చంద్రబాబు ఆదివారం బీఫాంలు అందించారు. శ్రీకాకుళం జిల్లా నుండి మొదలు పెట్టి అభ్యర్థులకు బీఫాంలు తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ బీఫాంలు తీసుకున్న ప్రతి అభ్యర్థీ గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే అభ్యర్థులు ఎంపిక చేశాం. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితుల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలన్నదే మన నినాదం. 3 పార్టీల నేతల మధ్య సమన్వయం ఉండాలి. ఓటు బదిలీ జరగాలి. వైసీపీలో సీటు ఇస్తానన్నా తీసుకోకుండా బయటకు వచ్చారు. వైసీపీ నుండి టీడీపీలోకి మంచి వాళ్లను మాత్రమే తీసుకుని నేను సీట్లు ఇచ్చా. పార్టీలో కొత్తగా చేరిన వారు పార్టీ లైను ప్రకారం నడుచుకోవాలి. ఎన్నికలకు ఇక 22 రోజుల సమయమే ఉంది. ప్రచారానికి 20 రోజులే ఉంది. ఈ 20 రోజులు మీకు ఎంతో కీలకం. నేను ఇప్పటికే 40కి పైగా ప్రజాగళం సభలు నిర్వహించాను. పలు సభలు పవన్ కళ్యాణ్ తోనూ కలిసి నిర్వహించాను. రాక్షసులతో యుద్ధం చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ సంకల్పంతో ముందుకెళ్లండి. లేనిది ఉన్నట్లు, ఉన్నది లేనట్లు చెప్పడంలో జగన్ నేర్పరి. ప్రతిసారీ సానుభూతితో గెలవాలని చూస్తున్నాడు. తండ్రి అధికారంలో ఉన్నప్పుడు రూ.43 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని సీబీఐ నిర్ధారిస్తే దాన్ని నిరూపించుకోకుండా తనపై అక్రమ కేసులు పెట్టారని ప్రచారం చేసుకున్నాడు. జగన్ బస్సుయాత్రలో వాళ్లే కరెంట్ తీసేసుకున్నారు...చీకట్లో నేను దాడి చేయించానని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఘటన జరిగిన కొద్ది క్షణాలకే ప్లకార్డులు పట్టుకుని వచ్చి ధర్నాలు చేశారు. రాయి విసిరిన వ్యక్తితో బోండా ఉమా ప్రమేయం ఉందని చెప్పించేలా కుట్రలు చేస్తున్నారు. పెన్షన్ల పంపిణీకి నిధుల్లేకుండా చేసి వాలంటీర్లతో పంపిణీ చేయొద్దనడంతో పెన్షన్లు ఆగిపోయాయని విష ప్రచారం చేశారు. జగనే అందరినీ అంతం చేయడానికి ప్రయత్నిస్తూ తనను అంతం చేయడానికి వస్తున్నారని ఎదుటివారిపై బురదజల్లుతున్నారు. అమరావతి, పోలవరంను విధ్వంసం చేశాడు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నాడు. కేడర్ తో ప్రతి అభ్యర్థీ అనుసంధానం కావాలి.

## ఘనంగా రేపాకుల సుబ్బమ్మ తోట ఉత్సవం



తిరుప్తి బ్యూరో ప్రతినిధి : తిరుపతి శ్రీ కోదండ రామాలయంలో కొలువైన శ్రీ సీతారాములు, లక్ష్మణస్వామి వారికి శ్నివారం రేపాకుల సుబ్బమ్మ తోట ఉత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 8.45 నుండి 9.30 గంటల వరకు శ్రీ కోదండరామాలయం నుండి శ్రీ సీతారాముల సమేత లక్ష్మణ స్వామివారి ఉత్సవ మూర్తులను పాత ప్రసూతి ఆసుపత్రి రోడ్డులోని రేపాకుల సుబ్బమ్మ తోట(ఆర్ఎస్ గార్డెన్స్)కు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, ఆస్థానం, నివేదన నిర్వహించారు. సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన స్వామివారి ఊరేగింపు రాత్ర 7 గంటలకు శ్రీ కోదండరామాలయానికి చేరుకుంది. శ్రీ కోదండ రామస్వామికి రేపాకుల సుబ్బమ్మ అపర భక్తురాలు. ఈమె వందేళ్ల క్రితం స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించేవారు. 1910వ సంవత్సరం నుండి కోదండరాముని బ్రహ్మోత్సవాల్లో కల్పవృఎక్ష వాహనం, సర్వభూపాల వాహన సేవలను సొంత ఖర్చులతో నిర్వహించేవారు. తన తదనంతరం కూడా ఈ సేవలు కొనసాగాలనే తలంపుతో 1933వ సంవత్సరంలో కొంత స్థలాన్ని కోదండరామాలయానికి విరాళంగా అందించారు. ఈ భూమిలోనే ప్రస్తుతం ఎస్వీ బాలమందిరం, ఆర్ఎస్ గార్డెన్స్ ఉన్నాయి. కోదండరాముని భక్తురాలైన రేపాకుల సుబ్బమ్మ కోరిక మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏటా ఈ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ్ డెప్యూటీ ఈవో నాగ్ర్న, ఏఈవో పార్థార్థి, సూపరింటెండెంట్ సోమ్శేఖ్ర్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు సురేష్, చ్లి, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సుజనా ప్రచారం..భవానీపురం బ్రహ్మరథం



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శివాలయం సెంటర్ నుంచి 42 వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు ముదిరాజు శివాజీ, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, వెంకటరమణి జనసేన డివిజన్ అధ్యక్షులు తిరుపతి సురేష్-అనూష దంపతులతో కలిసి సుజనా ప్రచారం చేశారు. డివిజన్ లోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో ఇంటింటికీ తిరుగుతూ స్థానికులను ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృఎద్ధి కోసం తానేం చేయబోతున్నానో వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్ లాంటి నియంతతో ఏపీ ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారని అమరావతిని అణగదొక్కి రాజధాని లేని రాష్ట్రంగా చేశారని దుయ్యబట్టారు. ఏపీలో అభివృఎద్ధి కావాలో అరాచకం కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావాలని, కూటమితోనే అభివృఎద్ధి సాధ్యమని అన్నారు. సాధ్యా సాధ్యాలు పరిశీలించి ప్రయత్న లోపం లేకుండా నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా అభివృఎద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విద్యా వైద్యం మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పశ్చిమ నియోజకవర్గ అభివృఎద్ధికి శక్తి వంచన లేకుండా కృఎషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రజలందరూ భారీ మెజారిటీతో కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# రాజకీయ పార్టీ అభ్యర్థుల ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

కాకినాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల ప్రచారానికి వ్యయ పరిమితికి మించి వెచ్చించే అవకాశం ఉన్న ఆయా అభ్యర్థుల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి నీనా నిగమ్ ఆయా నోడల్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే సాధారణ ఎన్నికల సన్నద్ధతపై ఆదివారం కాకినాడ కలెక్టరేట్ లో నీనా నిగమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్లకు ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నంలో భాగంగా నగదు, బహుమతుల పంపిణీపై సీ-విజిల్ లాంటి అప్లికేషన్ల ద్వారా ఫిర్యాదు దాఖలు చేసేలా ప్రజలను ప్రోత్సహించాలన్నారు. కాకినాడ జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా పనిచేయాలని ఆమె సూచించారు. కాకినాడ జిల్లాలో ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లు, సన్నద్ధత ప్రణాళిక పట్ల ఆమె సంతృఎప్తిని వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థుల సహా రిజిస్టరై, గుర్తింపు పొందని రాజకీయ పార్టీలు, వారి అభ్యర్థుల ప్రచార ఖర్చుల నమోదుపై కూడా అవగాహన కలిగి ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. బ్యాంకుల నుంచి జరిగే అనుమానాస్పద నగదు లావాదేవీలు, ముఖ్యంగా ఐదు లక్షలకు మించిన నగదు డిపాజిట్లపై, మద్యం షాపులకు వెళ్ళే సరకు రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ, అలాగే ఎన్నికల ప్రచారాన్ని తనిఖీ చేయడానికి ఇప్పటికే ప్రత్యేక బృఎందాలు.. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న తీరును వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ అడిగి తెలుసుకున్నారు. తొలుత జిల్లా కలెక్టర్ జె.నివాస్,



ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, డీఆర్వో డా.డి. తిప్పే నాయక్..ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్ కు పూల బొకేలు అందజేసి, స్వాగతం పలికారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ తొలుత ఎన్నికల వ్యయ ప్రత్యక పరిశీలకులు నీనా నిగమ్ కు జిల్లాలోని వ్యయ పర్యవేక్షణ బృఎందాల పనితీరు గురించి వివరించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృఎందాలు, జిల్లా ఎన్నికల నియంత్రణ కేంద్రం (కంట్రోల్ రూమ్), రాజకీయ ప్రచారానికి సంబంధించిన అనుమతుల వివరాలు, జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళిక కార్యకలాపాలు, ఎన్నికల సంబంధిత ఇతర అంశాలపై వివరించారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ జిల్లాలో ఎన్నికల కోసం చేసిన భద్రత ఏర్పాట్లను, చెక్ పోస్ట్ వద్ద తనిఖీ అంశాలను ఆమెకు వివరించారు. యానాం సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్, ఇప్పటి వరకూ సీజ్ చేసిన నగదు, మద్యం, బంగారం, గంజాయి వంటి వాటి వివరాలు, నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్ ల గురించి వివరించారు. అనంతరం కలెక్టరేట్ స్పందన హాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ను ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు నీనా నిగమ్..జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఆర్వో, డీఎఫ్ఓ ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. నివాస్ ఆయా విభాగాల వారీగా నిర్వహిస్తున్న విధులను ఎన్నికల పరిశీలకురాలకు వివరించారు. సమావేశంలో డీఎఫ్ఓ ఎస్.భరణి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి; డీపీవో కె భారతి సౌజన్య, కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ సుమతి, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ శ్రీలత; సీపీవో పీ.త్రినాధ్, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్, జిల్లా ఆడిట్ అధికారి వై.సురేష్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డీ.నాగార్జున, కాకినాడ పట్టణ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకట్రావు; కాకినాడ రూరల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఈట్ల కిషోర్, పెద్దాపురం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. సీతారామారావు, ప్రత్తిపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ. శ్రీనివాసరావు, జగ్గంపేట నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎం.శ్రీనివాసరావు, తుని నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి, జిల్లా ఖజానా, ఆదాయపు పన్ను శాఖాధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు

## ఏపీ కాంగ్రెస్ మూడో జాబితా విడుదల



అమరావతి : ఏపీ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఏపీ ఎన్నికలకు సంబంధించి ఇదివరకే రెండు జాబితాలు విడుదల చేసిన కాంగ్రెస్ ఆదివారం (ఏప్రిల్ 21న) మూడో జాబితా విడుదల చేసింది. తాజా జాబితాలో 9 లోక్ సభ స్థానాలకు కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ అభ్యర్థులను ప్రకటించింది. ఓవరాల్ గా చూస్తే ఏపీ ఎన్నికల్లో భాగంగా 126 అసెంబ్లీ స్థానాలకు, 20 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించినట్లు అయింది. మరోవైపు వైఎస్ షర్మిల తన నామినేషన్ దాఖలు చేయడం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. సోదరుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్ కు రూ.82 కోట్ల అప్పు, వదిన భారతి నుంచి సైతం తాను అప్పు తీసుకున్నానని అఫిడవిట్లో షర్మిల తెలపడం దుమారం రేపుతోంది.

తొమ్మిది మంది అభ్యర్థులుగా ఛాన్స్

శ్రీకాకుళం నుంచి పి పరమేశ్వరరావు, విజయనగరం నుంచి బొబ్బిలి శ్రీను, అమలాపురం (ఎస్సీ) నుంచి జంగా గౌతం, మచిలీపట్నం నుంచి గొల్లు కృఎష్ణ, విజయవాడ నుంచి వళ్లూరు భార్గవ్, ఒంగోలు నుంచి సుధాకర రెడ్డి, నంద్యాల నుంచి జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్, అనంతపురం నుంచి మల్లికార్జున్ వజ్జల, హిందూపురం నుంచి బీఏ సమద్ షాహీన్ కు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చింది. వీరితో పాటు ఝార్ఖండ్ లోని గొడ్డా నుంచి ప్రదీప్ యాదవ్, రాంచీ నుంచి యశస్విని సాహేలను అభ్యర్థులుగా ప్రకటించారు.

# రోజంతా కష్టపడినా బతుకుబండి లాగలేకపోతున్నాం

- పెరిగిన ధరలు, కరెంటుబిల్లులు భారంగా మారాయి
- నారా బ్రాహ్మణి ఎదుట మల్లెతోట మహిళా కూలీల ఆవేదన
- చంద్రబాబు వస్తారు...ప్రజల కష్టాల తీరుస్తారని భరోసా

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటిపన్నులు, కరెంటుబిల్లులు భారంగా మారాయి, రోజంతా కష్టపడినా బతుకుబండి లాగడం కష్టంగా ఉందని మహిళా కూలీలు ఆవేదన చెందారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి రూరల్ బేతపూడి మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళా కూలీలతో నారా బ్రాహ్మణి సమావేశమై వారి కష్టాలను తెలుసుకున్నారు. మల్లెతోటల వద్ద రాజధాని రైతులు, మహిళా కూలీలు ఘనస్వాగతం పలికారు. అనంతరం బ్రాహ్మణి ఎదుట వారు తమ గోడు వెళ్లబోసుకున్నారు. బేతపూడికి చెందిన దుర్గ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గత ప్రభుత్వంలో కందిపప్పు కేజీ రూ.70 ఉంటే నేడు రూ.170 వరకు పలుకుతోంది. కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేస్తున్నారని వాపోయింది. మా కోడలు బి.ఈడి చదువుకుంది, ఉద్యోగం లేదు, చంద్రబాబు సిఎం అయితే తమ బిడ్డల భవిష్యత్ బాగుంటుందని తెలిపింది.

**రాజధాని కూలీలకు పెన్షన్లు ఇవ్వడం లేదు**

చెరుకు కనకదుర్గ అనే మహిళ మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో భూమిలేని వారికి గతంలో ప్రకటించిన పెన్షన్లను రెండేళ్లుగా ఇవ్వడం లేదు. అమరావతి పనులను నిలిపివేయడంతో మా బిడ్డలకు ఉద్యోగాల్లేక కూరగాయలు, చిరువ్యాపారాలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. కురగల్లుకు చెందిన వీరరాఘవమ్మ మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో రాజధాని కూలీలకు నెలకు రూ.2,500 పెన్షన్ ఇచ్చేవారు. జగన్ వచ్చిన తర్వాత రూ.5వేలు ఇస్తామని హామీ నెరవేర్చకపోగా, గతంలో ఇచ్చే పెన్షన్ కూడా సరిగా ఇవ్వడంలేదు. పనుల్లేక చాలీ, చాలనీ ఆదాయంతో భారంగా జీవనం సాగిస్తున్నామని చెప్పింది.

**రేషన్ బియ్యం సరిగా ఇవ్వడంలేదు**

నవులూరుకు చెందిన కోవూరి పద్మ మాట్లాడుతూ... రేషన్ బళ్ల ద్వారా బియ్యం సరిగా ఇవ్వడం లేదు. తాము పనుల్లేక వచ్చినవుడు ఆ బళ్లు వచ్చి వెళ్తున్నాయి. కొన్నిసార్లు ప్లాస్టిక్ తో కూడిన కల్తీ బియ్యం వస్తున్నాయి. అవి నీళ్లలో నానబెడితే పైకి తేలుతున్నాయి. తినడానికి పనికిరాని బియ్యం ఇస్తున్నారు. గత నాలుగైదేళ్లుగా ఎటువంటి పనుల్లేక ఇబ్బందిపడుతున్న తమకు రేషన్ బియ్యం కూడా సరిగా ఇవ్వకపోతే ఎలా బతకాలని కన్నీళ్ల పర్యంతమైంది. గతంలో రేషన్ తో పాటు ఇతర నిత్యావసర సరుకులు అందించేవారు. నేడు అవన్నీ నిలిచిపోయాయి. మాకు సక్రమంగా రేషన్ అందేలా చూడాలని కోరింది.

**రాజధానికి భూములిచ్చి పూలు అమ్ముకుంటున్నాం**

రాజధానికి భూములిచ్చిన జూటా వెంకటేశ్వరమ్మ అనే మహిళా రైతు మాట్లాడుతూ రాజధానికి మేము 6ఎకరాల భూమి ఇచ్చాం, గత మూడేళ్లుగా కౌలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రాజధాని కోసం ఆనాడు మేం భూములు ఇచ్చాం. మా పొలాల్లో చెట్లు కూడా పీకేశారు. పిల్లలకు జాబులు వస్తాయని భావించి విలువైన పొలాలను ఇచ్చాం. గత అయిదేళ్లుగా పనులు కొనసాగించకుండా రాజధానిని ధ్వంసం చేయడంతో పనుల్లేక మా బిడ్డలు పూలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. రేషన్ కార్డులుకూడా లేవని ఆవేదన వ్యక్తంచేసింది.



**రెండునెలలు ఓపికపట్టండి : నారా బ్రాహ్మణి**

నారా బ్రాహ్మణి స్పందిస్తూ... మీ కష్టాలు వింటుంటే ఎంతో బాధగా ఉంది. రెండునెలలు ఓపికపట్టండి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వస్తారు, మీ కష్టాలన్నీ తీరుస్తారు. మల్లెతోటల్లో పనిచేస్తున్న మహిళలు ఖాళీ సమయంలో తాము ఏర్పాటుచేసిన స్త్రీశక్తి కేంద్రాల శిక్షణ తీసుకొని అదనపు ఆదాయం పొందాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నారా లోకేష్ గత అయిదేళ్లుగా సొంత నిధులతో 29 సంక్షేమ-అభివృఎద్ధి కార్యక్రమాలు చేపట్టారు. మహిళల స్వయం ఉపాధికి ఆయన ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. మీ ప్రేమాభిమానాలు చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. రాబోయే ఎన్నికల్లో లోకేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి, మంగళగిరిని దేశంలోనే నెం.1 తయారుచేస్తారని బ్రాహ్మణి పేర్కొన్నారు.

## మోడీ చెప్పారు అందుకే సుజనాకు మద్దతు



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎస్సీల వర్గీకరణకు ప్రధాని నరేంద్ర మోడీ సానుకూలంగా ఉన్నందున విజయవాడ వెస్ట్ బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)కు తమ మద్దతు ప్రకటిస్తున్నామని జాతీయ రెల్లి గ్రూప్ కులాల సంక్షేమం సంఘం అధ్యక్షుడు భూపతి అప్పారావు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు మోడీ మద్దతు తెలపడం హర్షణీయమని, అందుకే బీజేపీ పశ్చిమ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి)కి రెల్లి సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. భవానీ పురం బీజేపీ కార్యాలయంలో భూపతి అప్పారావు మీడియాతో మాట్లాడారు. విజయవాడ పశ్చిమంలో వేలాదిగా ఉన్న రెల్లి కులస్తులు సుజనా చౌదరికి సంపూర్ణంగా సహకరిస్తున్నారని తెలిపారు. రెల్లి యువతకు ఉద్యోగావకాశాలు లేవని, మున్సిపాలిటీల్లో శానిటరీ విభాగంలో ఉన్న ఖాళీ పోస్టులను రెల్లి యువతతో భర్తీ చేయాలని అప్పారావు డిమాండ్ చేశారు. ఈ పోస్టులను ఇతర కులాల వారితో భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. సులభ్ కాంప్లెక్స్ ల నిర్వహణ రెల్లి యువతకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రెల్లి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడుగుల నాగ శంకర్, నాయకులు మీసాల రాంబాబు, మల్లిఖార్జున్, తుపాకుల ఏడుకొండలు, కాశాల రామచంద్రరావు, విజయ్ కుమార్, కృఎష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోహినీ అలంకారంలో జగన్మోహనుడు



ఒంటిమిట్ట, సూర్య బ్యూరో ప్రతినిధి: ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు ఆదివారం ఉదయం మోహినీ అలంకారంలో రాములవారు జగన్మోహనా కారుడిగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటలకు స్వామివారి ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. కేరళ డ్రమ్స్, భక్తజన బృఎందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామి వారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మోహినీ అవతార వృఎత్తాంతం భాగవతంలో రమణీయంగా వర్ణింపబడింది. దేవతలు, రాక్షసులు అమృఎతం కోసం క్షీరసాగరాన్ని మథిస్తారు. చివరికి వారు కోరుకున్న అమృఎతం లభిస్తుంది. దానిని పంచుకోవడంలో కలహం ఏర్పడుతుంది. ఆ కలహాన్ని నివారించి, దేవతలకు అమృఎతాన్ని పంచడానికి శ్రీహరి మోహినీ రూపంతో సాక్షాత్కరిస్తాడు. తనకు భక్తులు కానివారు ఆ మాయలో ఉంటారనీ తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో రాములవారు ప్రకటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బేతంచెర్లలో మంత్రి బుగ్గనకు బ్రహ్మరథం

నంద్యాల, సూర్య బ్యూరో ప్రతినిధి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు బేతంచెర్ల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పట్టణంలోని మంత్రి బుగ్గన క్యాంపు కార్యాలయం నుంచి కాలినడకన ప్రచారం మొదలు పెట్టారు. అంగళ్ల బజార్ మీదుగా ప్రచారం చేస్తూ అమ్మవారి శాల ప్రాంతంలో ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం వాసవి కన్యక పరమేశ్వరి, దర్గాలను కూడా సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆ తర్వాత బీఆర్ పేటలోని పరిశుద్ధ మార్కు చర్చిలో మంత్రి బుగ్గన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. దుర్గాపేటలో ప్రజలు ప్రచారం చేసినంత సేపు పూలు చల్లి మంత్రి బుగ్గనకు జేజేలు కొట్టారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మళ్లీ బుగ్గనే రావాలంటూ హారతులిచ్చి..విజయ తిలకం దిద్దారు. బేతంచెర్ల ముఖద్వారం ఊరు వాకిలి చుట్టు పక్కల కాలనీల్లోనూ మంత్రి కలియతిరిగారు. అనంతరం వుల్లమ్మ కల్లం ప్రాంతంలోని ఓ టీ స్టాల్ వద్ద ఆగి టీ



తాగారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ..వచ్చి అడిగిన ప్రతి ఒక్కరితో మంత్రి బుగ్గన ఫోటోలు దిగారు. దుర్గాపేటలో ఓ వృఎద్ధురాలు మంత్రి బుగ్గనను ఆప్యాయంగా పలకరించారు.ఠంఛన్ గా పింఛన్ లు ఇచ్చి వృఎద్ధులకు ఎంతో సేవ చేసిన ప్రభుత్వానికి కృఎతజ్ఞతపూర్వకంగా ఆశీర్వాదమిచ్చారు. మరో వీధిలో ఓ మహిళ ఫ్యాను గుర్తుకే ఓటంటూ గట్టిగా నినదించారు. జై జగన్ అంటూ జేజేలు కొట్టారు. ఎన్నో కలలను నెరవేర్చి ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ కాలనీలలో పర్యటిస్తున్న ఆయనకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. అభివృఎద్ధి ప్రదాతకు హ్యాట్రిక్ విజయం ఖాయమంటూ శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేశారు. జై బుగ్గన అంటూ యువత నినాదాలు చేశారు. ఆటో వెనుక భాగంలో అమర్చిన మంత్రి బుగ్గన చిత్రపటానికి బోయపేట ప్రజలు రెండు నిండు బిందెలతో పాలాభిషేకం చేసి తమ ప్రేమాభిమానాలను చాటారు. అనంతరం మంత్రి బుగ్గనకు క్రేన్ సహాయంతో తీసుకువచ్చిన భారీ గజమాలతో సత్కరించారు. అనంతరం హ్యాండ్ హెల్డ్ స్పార్కల్ పైరో గన్ ను గాలిలోకి గురి పెట్టి కాల్పులు జరపడంతో యువకులు ఉత్సాహంతో కేరింతలు కొట్టి ఈలలు వేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి, వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి, ఇతర మండల స్థాయి నాయకులు, నియోజకవర్గ ప్రజలు మంత్రి ఎన్నికల ప్రచారానికి భారీగా హాజరయ్యారు.



# కూటమికి చిరంజీవి మద్దతు ఇవ్వడంపై సజ్జల స్పందన

- ఏపీలో మూడు పార్టీలు కలవడం శుభ పరిణామం అన్న చిరంజీవి
- కూటమికి చిరంజీవి మద్దతుపై తామేమీ ఆశ్చర్యపోవడం లేదన్న సజ్జల
- చిరంజీవే కాదు, ఇంకెవరు వచ్చినా తమకేమీ నష్టం లేదని స్పష్టీకరణ

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి :ఏపీలో మూడు పార్టీల కలయిక శుభ పరిణామం అని, కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని మెగాస్టార్ చిరంజీవి పిలుపు ఇవ్వడం పట్ల ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు.కూటమి అభ్యర్థులకు చిరంజీవి మద్దతు ప్రకటించడం పట్ల తామేమీ ఆశ్చర్యపోవడంలేదని అన్నారు. చిరంజీవే కాదు... ఇంకెవరైనా వచ్చి మద్దతు ఇచ్చినా తమకు నష్టం లేదని స్పష్టం చేశారు. ఎంతమంది కలిసి వచ్చినా వైసీపీని ఓడించడం జరగని పని అని ఉద్ఘాటించారు. ఏపీ ఎన్నికల ముఖచిత్రంలో ఇప్పుడొక స్పష్టత వచ్చిందని, ఇటువైపు సీఎం జగన్ ఒక్కరే ఉన్నారని, అటువైపు గుంటనక్కలు, తోడేళ్లు, ముళ్లపందులు ఉన్నాయని సజ్జల వ్యాఖ్యానించారు. ఇక, పవన్ కల్యాణ్ ఏమాత్రం పరిపక్వత లేని రాజకీయ నాయకుడు అని సజ్జల విమర్శించారు. పవన్ తీరు చూస్తుంటే చంద్రబాబు కోసమే పుట్టి, పెరిగినట్టున్నాడని వ్యంగ్యం ప్రదర్శించారు. చంద్రబాబు కోసమే పార్టీ పెట్టాడని, చంద్రబాబు బటన్ నొక్కితేనే కదులుతాడు, ఆగుతాడు అని ఎద్దేవా చేశారు. పవన్ రాజకీయ చరిత్రకు చంద్రబాబే ముగింపు పలుకుతారని సజ్జల వ్యాఖ్యానించారు.

# జగన్ కంటే కుంభకర్ణుడు నయం

- కర్నూలులో షర్మిల ఎన్నికల ప్రచారం
- ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని బీజేపీ మోసం చేసిందన్న షర్మిల
- ఏపీలో వైసీపీ కూడా నిరుద్యోగులను మోసం చేసిందని ఆగ్రహం
- ఎన్నికల ముందు దగా డీఎస్సీ ప్రకటించారని వైఎస్ షర్మిల విమర్శలు



కర్నూలు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా వైసీపీ, బీజేపీలపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి బీజేపీ మోసం చేసిందని అన్నారు. ఆ లెక్కన ఈ పదేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు రావాలి కదా.. వచ్చాయా? అని ప్రశ్నించారు. ఏపీలో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా రాలేదని తెలిపారు. బీజేపీ సంగతి అలా ఉంటే, ఏపీలో వైసీపీ కూడా అలాగే నిరుద్యోగులను మోసం చేస్తోందని మండిపడ్డారు. ప్రతి ఏడాది సంక్రాంతి ఎలా వస్తుందో, జాబ్ క్యాలెండర్ కూడా అలాగే వస్తుందని జగన్ మోహన్ రెడ్డి చెప్పారని షర్మిల వెల్లడించారు. రాష్ట్రంలో 2.30 లక్షలు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. నేను అధికారంలోకి వచ్చాక అవన్నీ భర్తీ చేస్తాను అని జగన్ గత ఎన్నికల సమయంలో చెప్పారని వివరించారు. ఐదేళ్లయినా గానీ ఆ రెండు లక్షల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ కాలేదని, మరి జగన్ ను ఎందుకు ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నట్టు అని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు నమ్మి ఓటేస్తే ఒక్క మాటైనా నిలబెట్టుకున్నారా? అని నిలదీశారు. రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే, ఈ ఐదేళ్లు ఎందుకు డీఎస్సీ వేయలేదని ప్రశ్నించారు. మెగా డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పిన జగన్ ఎన్నికలకు రెండు నెలల ముందు 6 వేల పోస్టులతో దగా డీఎస్సీ ప్రకటించారని షర్మిల మండిపడ్డారు. ఎన్నికల సమయంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే... వీళ్లకు పరీక్షలు ఎప్పుడు జరగాలి, వీళ్లకు ఉద్యోగాలు ఎప్పుడు రావాలి? ఇది అయ్యేదా, చచ్చేదా? అని వ్యాఖ్యానించారు. ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చి ఉండకూడదు? కనీసం కుంభకర్ణుడైనా ఆరు నెలలు నిద్రపోయి ఆరు నెలలు మేల్కొని ఉంటాడు. మరి జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాలు నిద్రపోయారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చాయని నిద్రలేచారు. సిద్ధం అంటూ బయల్దేరారు. ఇంతకుముందు ఎప్పుడైనా జగన్ ఇలా జనాల్లోకి వచ్చారా? బిడ్డలకు ఉద్యోగాలు వస్తున్నాయా అని అడిగారా? మీకు ఇళ్లు ఉన్నాయా అని అడిగారా? మరి ఇన్నేళ్లు ఏం చేస్తున్నట్టు? అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

## మీ ఇద్దరూ ఇక బ్యాండేజీలు తీసేయండి



ఇటీవల విజయవాడలో సీఎం జగన్ పై విజయవాడలో రాయి దాడి జరగడం, ఆయన నుదుటికి గాయం కావడం తెలిసిందే. ఏప్రిల్ 13న ఈ ఘటన జరగ్గా, సీఎం జగన్ ఇంకా నుదుటన బ్యాండేజితోనే దర్శనమిస్తున్నారు. ఇదే ఘటనలో మాజీ మంత్రి వెల్లంపల్లి కంటికి కూడా గాయం కావడంతో, ఆయన కూడా బ్యాండేజి వేయించుకున్నట్టు ఫొటోలు బయటికి వచ్చాయి. ఈ అంశాలపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పందించారు. ముఖ్యమంత్రి గారూ... మీరు, మీ అనుచరుడు వెల్లంపల్లి శ్రీనివాస్ మీ మీ బ్యాండేజిలు తీసేయండి. మీ నుదుటి దెబ్బకు మూడు రోజుల బ్యాండేజి చాలు. వెల్లంపల్లి కంటి దెబ్బకు రెండున్నర రోజులు చాలు. వెల్లంపల్లి కంటి బ్యాండేజి వెంటనే తీయకుండా ఎన్నికల దాకా ఉంచుకుంటే మొదటికే మోసం... గ్రహించగలరు అంటూ ట్వీట్ చేశారు.

## పవన్ కళ్యాణ్ గురించి అవాకులు, చెవాకులు

# పేలితే బట్టలూడదీసి నిలబెడతాం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : మాజీ జనసేన నాయకుడు పోతిన మహేష్ పవన్ కళ్యాణ్ పై చేసిన ఆరోపణలపై సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ జనసేన పార్టీ బాడిత శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోతిన మహేష్ విజయవాడ సిటీలో పార్టీని చంపేశారని ఆరోపించారు. ఆయన పార్టీని అడ్డు పెట్టుకొని అక్రమ వసూళ్లు చేశారని ఆరోపించారు. అమ్మవారి గుడిలో కాంట్రాక్టర్లను విసిగించి వారి దగ్గర నుంచి మామూలు దండుకోవటం ఆయనకు అలవాటని అన్నారు. మెగా కుటుంబానికి సంబంధించిన సినిమాలు రిలీజ్ అయిన సందర్భంలో డిస్ట్రిబ్యూటర్లకు థియేటర్ మేనేజర్లకు ఫోన్ చేసి వందల టికెట్లు తెప్పించుకుని అతని అనుచరులతో బ్లాక్ లో అందించడం అతని నైజం అని ఆరోపించారు. ఎన్నికల్లో కేశి ఎంనాని నానికి అమ్ముడు పోయారని, ఒక్క కార్పొరేటర్ అభ్యర్థినీ గెలిపించ గలిగే సామర్థ్యం లేదని ఆరోపించారు. భవానిపురంలో ఒక వికలాంగురాలు అధికార పార్టీ వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంటే స్థానిక కార్పొరేటర్ తో లాలూచీ పడి విషయాన్ని గుట్టు చప్పుడు కాకుండా కప్పివుచ్చారని ఆరోపించారు. పవన్ కళ్యాణ్ ఫోటో లేకపోతే పోతిన మహేష్ అన్న వ్యక్తి పక్కింటి వారికి కూడా తెలియదని, పార్టీని అడ్డుపెట్టుకొని ఆయన అడ్డదిడ్డంగా సంపాదించి సొమ్ము పోగు చేసుకున్నారని, స్థానిక డివిజన్లోనే ఒక అభ్యర్థిని కూడా గెలిపించుకోలేని అసమర్థుడు అని ఎద్దేవా చేశారు. తాజాగా కోటి రూపాయలకు అమ్ముడుపోయి జెండా కూలీగా మారిపోయారని పవన్ కళ్యాణ్ గురించి అవాకులు, చెవాకులు పేలితే ఈ ఎలక్షన్లలో బట్టలూడదీసి నిలబెడతానని గట్టిగా హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ తో నాగబాబుతో ఫోటోలు తీయిస్తానని కావు యువకులను, కార్యకర్తలను ప్రలోభాల గురి చేసి వారి దగ్గర నుండి చందాలు వసూలు చేశారని ఆరోపించారు ఈ విలేకరుల సమావేశంలో సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ కేఎస్ఎన్ మూర్తి, చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్యాం ప్రసాద్ గారు, లీగల్ సెల్ కృష్ణాజిల్లా గంజి పవన్ కృష్ణాజిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజనాయుడు, స్థానిక జనసేన డివిజన్ అధ్యక్షులు దాసరి నాగరాజు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి తలంబ్రాలు సమర్పణ



ఒంటిమిట్ట, సూర్య బ్యూరో ప్రతినిధి : ఒంటిమిట్టలో సోమవారం జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి తూర్పుగోదావరి జిల్లా కోరుకొండకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం అధ్యక్షుడు శ్రీ కళ్యాణ అప్పారావు ఆధ్వర్యంలో గోటితో ఒలిచిన కోటి తలంబ్రాలను ఆదివారం సమర్పించారు. మొత్తం 180 కిలోల బరువైన ఈ తలంబ్రాలను ఆలయం వద్ద డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, అర్చకులు శ్రీ శ్రావణ్ కుమార్ సమక్షంలో అందించారు. ఈ తలంబ్రాల కోసం ఆరు నెలల పాటు వరిని ప్రత్యేకంగా పండించి నాలుగు రాష్ట్రాలకు చెందిన భక్తులు ఎంతో భక్తిభావంతో మూడు నెలల పాటు గోటితో ఒలిచి సిద్ధం చేశారు. ఈ సంఘం ఆధ్వర్యంలో 13 ఏళ్లుగా భద్రాద్రి రామునికి, ఏడేళ్లుగా ఒంటిమిట్ట రామునికి కల్యాణోత్సవం సందర్భంగా అందజేస్తున్నామని శ్రీ కళ్యాణ అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బేతంచెర్లలో పండగలా ఆర్థిక మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం

నంద్యాల జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బేతంచెర్ల పట్టణ ప్రజలతో మమేకమయ్యారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన ప్రచారంతో పండగ వాతావరణంలా మారింది. బేతంచెర్ల అభివృద్ధి కోసం పాటుపడిన మంత్రి బుగ్గన తమ ఇళ్లకు రావడంతో మహిళలు హారతులు ఇచ్చారు. నుదుటన వీర తిలకం దిద్ది దిష్టి తీశారు. అవ్వ, తాతలు మనసారా ఆశీర్వదించారు.మంత్రి బుగ్గన తన క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి బేతంచెర్ల పట్టణంలోని కొత్తపేట,శ్రీనగర్ కాలనీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, వాటర్ ట్యాంక్ కాలనీ, సత్రం మీదుగా వెల్దుర్తికి వెళ్లే బయటి పేట, నాగులకట్ట,జెండా పేట, గౌరీ పేటలో పర్యటించారు. కొత్తపేట వీధికి వెళ్లే దారిలో ఆ ప్రాంత ప్రజలు క్రేన్ ద్వారా తీసుకువచ్చిన భారీ గజమాలతో మంత్రి బుగ్గనను సత్కరించారు. అనంతరం శ్రీనగర్ కాలనీలో ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేసిన నవరత్నాల పథకాల నేపథ్యంతో తొమ్మిది మంది మహిళలు మంత్రి వద్దకు వచ్చి విజయం బుగ్గనదేనంటూ హారతి పట్టారు. శ్రీనగర్ కాలనీ లో ఓ అవ్వ..మంత్రిని మనసారా అభినందించారు. అక్కడే తెనాలి బాష ఇంటికి వెళ్లారు. మంత్రి బుగ్గన సమక్షంలో ఆయన కుటుంబం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరింది. గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని బేతంచెర్ల ప్రజలకు అందించారంటూ వారు మంత్రిని ప్రశంసించారు. మంత్రి బుగ్గన ప్రచారం చేయక పోయినా ఆయన చేసిన అభివృద్ధి ప్రచారం చేస్తుందని స్థానిక ప్రజలు మంత్రి సేవలను కొనియాడారు. వృద్ధులు, ముస్లిం మైనారిటీ కుటుంబాలు మంత్రి బుగ్గనను ఆత్మీయ ఆలింగనం, అభివాదాలతో ముంచెత్తారు.

# కలవపూడి శివకు అడుగడుగునా నీరాజనాలు



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ కు అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కలవపూడి శివ కలవపూడి, పల్లిపాలెం గ్రామ దేవతల జాతర సందర్భంగా మారెమ్మ, మహాలక్ష్మి అమ్మవార్లకు ఉండి నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి కలవపూడి శివ పూజలు చేశారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో క్రొవిడి దుర్గ అధ్యక్షతన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉండి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ కు అన్ని వర్గాల నుండి పూర్తిగా మద్దతు లభిస్తుంది.ఆకివీడు నగర పంచాయతీ సమతా నగర్ లో ఆటోలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కలవపూడి శివ కు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పలికారు. శృంగవృక్షం గ్రామము లో జరిగిన శివ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆకివీడు నగర పంచాయతీ శాంతి నగర్ లో ఆటోలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కలవపూడి శివ కు అడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఆకివీడు నగర పంచాయతీ శాంతి నగర్ లో ఆటోలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కలవపూడి శివ కు అడుగునా ప్రజలు నిరాజనాలు పలికారు. ఉండి గోరింతోటలోని కలవపూడి శివరామరాజు కుమారుడు అభి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. **NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA.**
INITIAL PUBLIC OFFER OF EQUITY SHARES ON THE MAIN BOARD OF THE STOCK EXCHANGES (DEFINED BELOW) IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (**"SEBI ICDR REGULATIONS"**)

**PUBLIC ANNOUNCEMENT**

*(Please scan this QR code to view the DRHP)*

Premier® Energies

**PREMIER ENERGIES LIMITED**

Our Company was originally incorporated as a private limited company with the name "Premier Solar Systems Private Limited" under the provisions of the Companies Act, 1956, at Hyderabad, India, pursuant to a certificate of incorporation dated April 3, 1995, issued by the Registrar of Companies, Andhra Pradesh. Subsequently, pursuant to a board resolution dated May 6, 2019 and a resolution passed at an extraordinary general meeting dated July 25, 2019, the name of our Company was changed to "Premier Energies Private Limited" and a fresh certificate of incorporation dated August 6, 2019 was issued by the Registrar of Companies, Telangana at Hyderabad ("**RoC**"). Upon the conversion of our Company into a public limited company, pursuant to a Board resolution dated September 3, 2019 and a Shareholders' resolution dated September 4, 2019, the name of our Company was changed to "Premier Energies Limited" and a fresh certificate of incorporation dated September 25, 2019 was issued by the RoC. For details in relation to the changes in the name and the registered office of our Company, see ***"History and Certain Corporate Matters - Changes in the registered office of our Company"*** on page 244 of the draft red herring prospectus dated April 19, 2024, ("**DRHP**")

**Corporate Identity Number:** U40106TG1995PLC019909
**Registered Office:** Plot No. 8/B/1 and 8/B/2, E- City, Maheshwaram Mandal Raviryala Village, K.V. Rangareddy - 501 359, Telangana, India
**Corporate Office:** 8th Floor, Orbit Tower Hyderabad Knowledge City, Raidurg (Panmaktha Village), Serilingampally Mandal, Hyderabad - 500 019, Telangana, India.
**Contact Person:** Ravella Sreenivasa Rao, Company Secretary and Compliance Officer, **Tel:** +91 90 3099 4222; **E-mail:** investors@premierenergies.com; **Website:** www.premierenergies.com

**OUR PROMOTERS: SURENDER PAL SINGH SALUJA AND CHIRANJEEV SINGH SALUJA**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹1 EACH ("EQUITY SHARES") OF PREMIER ENERGIES LIMITED (OUR "COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE (THE "OFFER PRICE") AGGREGATING UP TO ₹[●] MILLION (THE "OFFER") COMPRISING A FRESH ISSUE OF UP TO [●] EQUITY SHARES BY OUR COMPANY AGGREGATING UP TO ₹15,000 MILLION (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO 28,200,000 EQUITY SHARES (THE "OFFERED SHARES") AGGREGATING UP TO ₹[●] MILLION (THE "OFFER FOR SALE"), COMPRISING UP TO 23,846,400 EQUITY SHARES AGGREGATING TO ₹[●] MILLION BY SOUTH ASIA GROWTH FUND II HOLDINGS LLC, UP TO 153,600 EQUITY SHARES AGGREGATING TO ₹[●] MILLION BY SOUTH ASIA EBT TRUST (TOGETHER, THE "INVESTOR SELLING SHAREHOLDERS") AND UP TO 4,200,000 EQUITY SHARES AGGREGATING TO ₹[●] MILLION BY CHIRANJEEV SINGH SALUJA (THE "PROMOTER SELLING SHAREHOLDER", AND TOGETHER WITH THE INVESTOR SELLING SHAREHOLDERS, THE "SELLING SHAREHOLDERS").**

**THE OFFER INCLUDES A RESERVATION OF UP TO [●] EQUITY SHARES, AGGREGATING UP TO ₹[●] MILLION (CONSTITUTING UP TO [●]% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL, FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES ("EMPLOYEE RESERVATION PORTION"). THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". THE OFFER AND THE NET OFFER SHALL CONSTITUTE [●]% AND [●]%, RESPECTIVELY, OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS, MAY CONSIDER ISSUE OF SPECIFIED SECURITIES, AS MAY BE PERMITTED UNDER THE APPLICABLE LAW, AGGREGATING UP TO ₹3,000.00 MILLION, AT ITS DISCRETION, PRIOR TO FILING OF THE RED HERRING PROSPECTUS WITH THE ROC ("PRE-IPO PLACEMENT"). THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, WILL BE AT A PRICE TO BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS. IF THE PRE-IPO PLACEMENT IS COMPLETED, THE AMOUNT RAISED PURSUANT TO THE PRE-IPO PLACEMENT WILL BE REDUCED FROM THE FRESH ISSUE, SUBJECT TO COMPLIANCE WITH RULE 19(2)(B) OF THE SECURITIES CONTRACTS (REGULATION) RULES, 1957, AS AMENDED.**

In case of any revision in the Price Band, the Bid/Offer Period shall be extended for at least three additional Working Days after such revision of the Price Band, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. In cases of force majeure, banking strike or similar circumstances, our Company may, for reasons to be recorded in writing, extend the Bid/ Offer Period for a minimum of three Working Days, subject to the Bid/Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band, and the revised Bid/Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges, by issuing a public notice and also by indicating the change on the websites of the BRLMs and at the terminals of the Members of the Syndicate and by intimation to the Self-Certified Syndicate Banks ("**SCSBs**"), the Designated Intermediaries and Sponsor Banks, as applicable.

The Offer is being made in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (the "**SCRR**"), read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made through the Book Building Process in accordance with Regulation 6(1) of the SEBI ICDR Regulations wherein not more than 50% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIBs**") (the "**QIB Portion**"), provided that our Company, in consultation with the Selling Shareholders and the BRLMs, may allocate up to 60% of the QIB Portion to Anchor Investors on a discretionary basis (the "**Anchor Investor Portion**"), of which one-third shall be reserved for domestic Mutual Funds, subject to valid Bids being received from domestic Mutual Funds at or above the price at which allocation is made to Anchor Investors ("**Anchor Investor Allocation Price**"). In the event of under-subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the remaining QIB Portion ("**Net QIB Portion**"). Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis only to Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price, and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIBs (other than Anchor Investors), including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 15% of the Net Offer shall be available for allocation to Non-Institutional Investors ("**NIIs**") ("**Non-Institutional Category**") of which one-third of the Non-Institutional Category shall be available for allocation to Bidders with a Bid size of more than ₹200,000 and up to ₹1,000,000 and two-thirds of the Non-Institutional Category shall be available for allocation to Bidders with a Bid size of more than ₹1,000,000 and under-subscription in either of these two sub-categories of Non-Institutional Category may be allocated to Bidders in the other sub-category of Non-Institutional Category in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 35% of the Net Offer shall be available for allocation to Retail Individual Investors ("**RIIs**") ("**Retail Category**"), in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. Further, Equity Shares will be allocated on a proportionate basis to Eligible Employees applying under the Employee Reservation Portion, subject to valid Bids received from them at or above the Offer Price. All Bidders (except Anchor Investors) shall mandatorily participate in this Offer only through the Application Supported by Blocked Amount ("**ASBA**") process and shall provide details of their respective bank account (including UPI ID (defined hereinafter) in case of UPI Bidders (defined hereinafter)) in which the Bid Amount will be blocked by the SCSBs or the Sponsor Bank(s), as the case may be. Anchor Investors are not permitted to participate in the Offer through the ASBA process. For details, see ***"Offer Procedure"*** beginning on page 437 of the DRHP.

This public announcement is being made in compliance with the provisions of Regulation 26(2) of the SEBI ICDR Regulations to inform the public that our Company is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to make an initial public offering of its Equity Shares pursuant to the Offer and has filed the DRHP with the SEBI on April 20, 2024. Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with SEBI shall be made public for comments, if any, for a period of at least 21 days from the date of such filing by hosting it on the website of SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, the website of the Company at www.premierenergies.com and the websites of the Book Running Lead Managers ("**BRLMs**"), i.e. Kotak Mahindra Capital Company Limited, J.P. Morgan India Private Limited and ICICI Securities Limited at https://investmentbank.kotak.com, www.jpmipl.com and www.icicisecurities.com, respectively. Our Company invites members of the public to give their comments on the DRHP filed with SEBI, with respect to disclosures made in the DRHP. The members of the public are requested to send a copy of their comments to SEBI and/or to the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs at their respective addresses mentioned herein. All comments must be received by SEBI and/or our Company and/or the Company Secretary and Compliance Officer of our Company and/or the BRLMs on or before 5.00 p.m. on the 21st day from the aforesaid date of filing of the DRHP with SEBI.

Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in the Offer unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in the Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares have not been recommended or approved by the SEBI, nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of this Draft Red Herring Prospectus. Specific attention of the investors is invited to ***"Risk Factors"*** beginning on page 31 of the DRHP.

Any decision to invest in the Equity Shares described in the DRHP may only be taken after the Red Herring Prospectus (**"RHP"**) has been filed with the RoC and must be made solely on the basis of such RHP, as there may be material changes in the RHP from the DRHP. The Equity Shares, when offered through the RHP, are proposed to be listed on BSE and NSE.

For details of the share capital and capital structure of the Company, and the names of the signatories to the Memorandum of Association and the number of shares subscribed by them, see '***Capital Structure***' beginning on page 95 of the DRHP. The liability of members of our Company is limited.

For details of the main objects of our Company as contained in the Memorandum of Association, see '***History and Certain Corporate Matters***' on page 244 of the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|---|
| kotak® Investment Banking | J.P.Morgan | ICICI Securities | KFINTECH |
| **Kotak Mahindra Capital Company Limited**<br>1st Floor, 27 BKC, Plot No. C-27, 'G' Block<br>Bandra Kurla Complex, Bandra (East),<br>Mumbai - 400 051, Maharashtra, India<br>**Tel:** + 91 22 4336 0000<br>**E-mail:** premierenergies.ipo@kotak.com<br>**Investor Grievance ID:**<br>kmccredressal@kotak.com<br>**Contact Person:** Ganesh Rane<br>**Website:** https://investmentbank.kotak.com/<br>**SEBI Registration Number:** INM000008704 | **J.P. Morgan India Private Limited**<br>J.P. Morgan Tower, Off. C.S.T. Road Kalina,<br>Santacruz (East), Mumbai - 400 098,<br>Maharashtra, India<br>**Tel:** +91 22 6157 3000<br>**E-mail:** PREMIER_IPO@jpmorgan.com<br>**Investor grievance e-mail:**<br>investorsmb.jpmipl@jpmorgan.com<br>**Contact Person:** Aanchal Mittal / Akhand Dua<br>**Website:** www.jpmipl.com<br>**SEBI Registration No.:** INM000002970 | **ICICI Securities Limited**<br>ICICI Venture House, Appasaheb Marathe Marg,<br>Prabhadevi, Mumbai - 400 025,<br>Maharashtra, India<br>**Tel:** + 91 22 6807 7100<br>**E-mail:** premierenergiesipo@icicisecurities.com<br>**Investor grievance e-mail:**<br>customercare@icicisecurities.com<br>**Contact Person:** Sumit Singh / Ashik Joisar<br>**Website:** www.icicisecurities.com<br>**SEBI Registration No.:** INM000011179 | **KFin Technologies Limited**<br>Selenium, Tower-B, Plot No. 31 and 32<br>Financial District Nanakramguda, erilingampally<br>Hyderabad - 500 032 Telangana, India<br>**Tel:** +91 40 6716 2222<br>**E-mail:** pel.ipo@kfintech.com<br>**Website:** www.kfintech.com<br>**Investor grievance e-mail:**<br>einward.ris@kfintech.com<br>**Contact Person:** M. Murali Krishna<br>**SEBI Registration No.:** INR000000221 |

All capitalized terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.

For **PREMIER ENERGIES LIMITED**
On behalf of the Board of Directors
*Sd/-*
**Ravella Sreenivasa Rao**
Company Secretary and Compliance Officer

Place: Telangana
Date: April 20, 2024

**PREMIER ENERGIES LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares and has filed the DRHP with the SEBI on April 20, 2024. The DRHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, on the websites of the Stock Exchanges i.e. BSE Limited and National Stock Exchange of India Limited at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.premierenergies.com and on the websites of the BRLMs, i.e. Kotak Mahindra Capital Company Limited, J.P. Morgan India Private Limited and ICICI Securities Limited at https://investmentbank.kotak.com, www.jpmipl.com and www.icicisecurities.com, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, please see the section entitled ***'Risk Factors'*** on page 31 of the DRHP. Potential investors should not rely on the DRHP filed with SEBI for making any investment decision.

This announcement is not an offer of securities for sale in the United States or elsewhere. This announcement has been prepared for publication in India only and is not for publication or distribution, directly or indirectly, in or into the United States. The Equity Shares have not been, and will not be, registered under the United States Securities Act of 1933, as amended (the "**U.S. Securities Act**") or any state law of the United States and may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act or any state law of the United States. Accordingly, the Equity Shares are only being offered and sold (a) in the United States only to "qualified institutional buyers" (as defined in Rule 144A under the U.S. Securities Act) in transactions exempt from, or not subject to, the registration requirements of the U.S. Securities Act and (b) outside the United States in "offshore transactions" in reliance on Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdiction where those offers and sales occur.

Adfactors 21

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 22 ఏప్రియల్ 2024

suryaeditpage@gmail.com

## నువ్వూ నేనూ



నువ్వూ నేనూ
నేలా,నింగీ.
మబ్బు తునకై పలకరిస్తావు
వాన చినుకై ముద్దిడతాను
హరితమై హసిస్తావు
వెలుతురై వికసిస్తాను
నీకూ నాకూ మధ్య
ఎడతెగని ఎద బాసలు
రవళిస్తూ, ప్రవహిస్తూ
కఠిన కాలాల్ని కరిగిస్తూ
నడుమ దూరాల్ని తొలగిస్తూ.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

## పంచభూతాలతో పరిహాసం

(సౌదీ అరేబియా లో తుఫాన్ కు స్పందిస్తూ..)



అంత వరకు బాగానే ఉంది
ఎవరి పనుల్లో వారు నిమగ్నం
ఈదురు గాలులతో అతలాకుతలం
వాతావరణమంతా గందరగోళం అయోమయం
పెద్ద పెద్ద చెట్లు కూకటి వేళ్లతో
పెకలించి నేల రాలడం
పెద్ద పెద్ద భవనాలు కుప్పకూలడం
కార్లు స్కూటర్ లు వాహనాలు
ఎగిరి పడి తునాతునకలయ్యాయి
అరుపులు ఆర్తనాదాలు ఏమి
జరుగుతుందో ఏమౌతుందో
తెలియని భయానకమైన భీభత్సం
నింగి నేల నీరు నిప్పు గాలి
పంచభూతాలు భూ కామాంధుల కబ్జా
ఇరవై ఇరవై ఐదు అంతస్తుల భవనాలు
సముద్రాలు నదులు చెరువులు
కాలువలు గుంతలు బావులు
ఆక్రమణలు ప్లాటింగ్ వ్యాపారం
అడవులు కొండలు గుట్టలు
లోయలు జలపాతాలు సరస్సులు
రూపు రేఖలు లేకుండా మాయం
అభివృద్ధి పేరుతో
సాంకేతిక వైజ్ఞానిక పరిజ్ఞానం కొత్త పుంతల
పేరుతో పెద్ద పెద్ద సెల్ ఫోన్ టవర్లు
పెద్ద పెద్ద ఫ్యాక్టరీ ల నుండి వచ్చే
దట్టమైన పొగ నల్లని పొగతో
వాతావరణం కాలుష్యం
విమానాలు రైల్వేలు బస్సులు లారీలు ట్రాక్టర్ లు
జీబులు వివిధ వాహనాల
సైరన్ ల ధ్వని కాలుష్యం
ప్రాజెక్టుల పేరుతో ఊళ్ళూ,
అడవులు, చెట్ల కూల్చివేత
పంచభూతాలతో పరిహాసం
ప్రజల ప్రాణాలతో చెలగాటం
అభివృద్ధి పేరుతో అంతా అంధకారబంధురం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988

## విలువల నిధి



పవిత్ర విలువలే పరమాత్మయని..
ఆదర్శాలను అక్కున చేర్చిన కోవెల
జ్ఞానాంధకారాల్ని నిర్దయగా చిదిమి..
కాలాన్ని గెలిచి నిలిచిన మహాకావ్యం
లోకానికే దారి చూపిన దీపస్తంభం !
ఆటంకాల్ని దాటించే దిక్సూచి
సన్మార్గ దిశ నిర్దేశక నిఘంటువు
రాక్షస ప్రవృత్తిని పాతరేసేందుకు..
ఆదర్శాక్షర ఆయుధాల్ని సంధించిన..
అపురూప శ్రీమద్రామాయణ కల్పవృక్షం !
వావివరసల్లేని వక్రబుద్ధి వాలిని వదించి..
రాక్షస రావణ దశకంఠాల్ని తెగనరికి..
శూర్పనక కామచూపుల్లి కాల్చి వేసి..
వక్రబుద్ధుల మందరలను మందలించి..
ఆనందభాష్పాలతో ఆత్మశుద్ధి చేసుకోవాలె !
పాతివ్రత్యానికే పట్టం కట్టిన జానకి
సోదర ప్రేమకు నిలువుటద్దం లక్ష్మన్న
హిమవత్ శిఖర సమాన భక్త హనుమ
తోడ్కొని వచ్చె విలువల సుగంధమాలలు !

మధుపాళీ , 9949700037

### చిటికెన రచించిన చిత్రానికి

## పిన్ టీవీ ఫిల్మ్ ఫెస్టివల్ పురస్కారం




తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డుల గ్రహీత ప్రముఖ రచయిత, విమర్శకులు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ రచించిన "ఓ తండ్రి తీర్పు" లఘు చిత్రానికి హైదరాబాద్ నగరానికి చెందిన పిన్ టీవీ సంస్థ నిర్వహించిన లఘు చిత్ర పోటీలలో పాల్గొని ప్రశంసా పత్రాన్ని గెలుచుకొన్నది. శ్రీ రామదూత ఫిల్మ్ మేకర్స్ పతాకం పై చిట్టా రాజేశ్వరరావు, చిట్టా అపూర్వ లు నిర్మించగా ఇట్టి చిత్రానికి ఐదు ప్రభుత్వ నంది అవార్డులు అందుకొన్న గాధంశెట్టి ఉమామహేశ్వరరావు దర్శకత్వం వహించారు. అంతర్జాల విపణి నుండి పలు ఓ.టి.టి ఏజెన్సీ ప్లాట్ ఫార్మ్ ల ద్వారా ప్రేక్షకులు వీక్షిస్తున్న ఈ చిత్రానికి గతంలో ఇంటర్నేషనల్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ (ఐ.ఎఫ్.ఎం.ఎ) వారి ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డు అందుకున్నది. సమాజంలోని అనేక కుటుంబాల్లో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ఇతివృత్తంగా తీసుకొన్న కథా నేపథ్యంతో తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాల్సిన తనయులైన యువత తమ బాధ్యతను విస్మరిస్తున్నారని, నిరాదరణకు గురి అవుతున్న తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని యువత నందు మార్పు దిశగా ఈ చిత్రం నిర్మించబడినదని, పలువురు సాహితీ రచయి తలు, సంపాదకులు పత్రికాముఖంగా సమీక్షలు తెలియజేశారని చిత్ర కథా రచయిత డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ తెలిపారు. వరుసగా పురస్కారాలు అందించిన నిర్వాహక సంస్థలకు, జూరీ గా వ్యవహరించిన న్యాయ నిర్ణేతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మౌఖరి వంశం, వంగ రాజ్య వంశం, కదంబ వంశం

## (బ్రాహ్మణ రాజులు-16, 17, 18)



వనం జ్వాలా నరసింహారావు
80081 37012



భారత దేశంలోని ప్రాచీన రాజ వంశాలలో మౌఖరి వంశం కూడా ఒకటి. మహాభారతంలో మద్ర దేశాధీశుడు, అశ్వపతి వంశీయుడు, మౌఖరులు ఈ అశ్వపతి వంశానికి చెందిన వారు. వీరు గొప్ప రాజ్యాన్ని నెలకొల్పి పాలించారు. మద్రదేశం నేటి పంజాబ్ లోనిది. ఆశ్వపతులు ఈ ప్రాంత పాలకులు. మౌఖరి వంశీయులు ఉత్తర హిందూ దేశమంతా వ్యాపించారు. క్రీస్తుశకం ఆరవ శతాబ్దంలో గయ ప్రాంతాన వీరి పాలన కొనసాగింది. గయ జిల్లాలోని నాగార్జునికొండ, బరబరా కొండలలో ఈ వంశానికి చెందిన శాసనాలు లభించాయి. ఈ వంశానికి చెందిన ముగ్గురు రాజులు యజ్ఞవర్మ, శార్దూలవర్మ, అనంత వర్మలు గుప్త చక్రవర్తుల సామంతులుగా వ్యవహరించారు.

మౌఖరి వంశానికి ఆద్యుడు యజ్ఞవర్మ గుప్త చక్రవర్తులకు సామంతుడిగా వ్యవహరించాడు. విదేయ సామంతుడిగా గుప్త రాజుల శత్రువులతో పోరాడి విజయాలు సాధించాడు. ఇతడి పాలనా కాలం క్రీస్తుశకం 501–520. సుమారు 19 సంవత్సరాలు. యజ్ఞవర్మ అనంతరం శార్దూల వర్మ మౌఖరి సామంత రాజ్యాధిపత్యం స్వీకరించాడు. శార్దూల వర్మ గుప్త రాజులతో చక్కటి సంబంధాలు కలిగి వున్నాడు. శార్దూల వర్మ క్రీస్తుశకం 520 నుండి క్రీస్తుశకం 535 వరకు 15 సంవత్సరాలు పాలించాడు. మౌఖరి వంశ రాజులలో అనంత వర్మ మూడవ వాడు. ఇతడు తన సామంత రాజ్యాన్ని క్రీస్తుశకం 535 నుండి క్రీస్తుశకం 550 వరకు సుమారు 15 సంవత్సరాలు పాలించాడు.

మౌఖరి వంశంలో రెండవ శాఖ వారు శక్తిమంతులు. బలపరాక్రమ సంపన్నులు. వీరు గొప్ప రాజ్యాలను స్థాపించారు. మౌఖరి వంశీయుల రాజ్యం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యాపించింది. మౌఖరి వంశంలో నాల్గవ రాజైన ఈశానవర్మ సామంత రాజ్యాదిపత్యం వహించిన తరువాత ఈ వంశీయుల అభ్యుదయం ఉన్నత శిఖరాలను అధిరోహించింది. ఈశానవర్మ కుమారుడు శర్వవర్మ. విష్ణుకుండిన ఇంద్రభట్టారకుడు శర్వవర్మకు తన కుమార్తె ఇంద్రభట్టారికను ఇచ్చి వివాహం చేసి, రెండు రాజ్యాలు సఖ్యంగా వుండడానికి తోడ్పడ్డాడు. మౌఖరి రాజ్యాన్ని విస్తృత పరచాలన్న ఆశయంతో ఈశానవర్మ అంగరాజ్యాన్ని జయించి, ముందుకు సాగాడు. ఈశానవర్మ అపరిమిత సైన్యసంపద కలవాడు. మౌఖరి రాజులలో ఈశానవర్మ కడు సమర్థుడు. స్వతంత్ర రాజ్య స్థాపకుడు. గుప్తరాజులు వారి పూర్వ వైభవాన్ని పునరుద్ధరించాలని భావించి, సైన్యాన్ని పెంపొందించుకొని మౌఖరి ఈశానవర్మను ఎదిరించారు. ఈశానవర్మ పోరాడినా లాభం లేకపోయింది. అపజయం పొందాడు. అపరిమిత సైన్యంతో అనేక దేశాలను జయించి, మౌఖరి వంశ ప్రతిష్టను ఇనిమడింప చేసిన ఈశానవర్మ భారతదేశ చరిత్రలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించి, క్రీస్తుశకం 550 నుండి క్రీస్తుశకం 576 వరకు 26 సంవత్సరాలు రాజ్యపాలన చేశాడు.

మౌఖరి ఈశానవర్మ కుమారుడు శర్వవర్మ తండ్రి అనంతరం రాజ్యాదిపత్యాన్ని వహించాడు. ఇతడు రాజకీయ దురంధరుడు. అపరిమిత బలసంపన్నుడు. అజేయుడు. ఇతడు తన కుమారుడితో కలిసి యుద్ధం చేసి మగధ రాజ్యాన్ని ఆక్రమించాడు. శర్వవర్మ తండ్రితో కలిసి హూణులతో యుద్ధాలు చేసి విజయాలు సాధించారు. శర్వవర్మ కొద్దికాలం (క్రీస్తుశకం 576–580) మాత్రమే పాలించాడు. మౌఖరి శర్వవర్మ కుమారుడు అనంతవర్మ (అవంతీవర్మ) ఆ తరువాత రాజ్యానికి వచ్చాడు. ఇతడు కూడా అసాధారణ ప్రజ్ఞావంతుడు. మౌఖరి వంశీయులలో గర్వించదగ్గ వ్యక్తి. అవంతీవర్మ తరువాత అతడి కుమారుడు గృహవర్మ మౌఖరి రాజ్యాధిపతి అయ్యాడు. ఇతడి పాలనాకాలం క్రీస్తుశకం 600 నుండి క్రీస్తుశకం 606. గృహవర్మ మరణానంతరం అతడి సోదరుడు మౌఖరి రాజ్య పాలనా బాధ్యత వహించాడు. ఈశానవర్మ వంశ చరిత్ర ఇంతటితో ముగిసింది. క్రీస్తుశకం 7 వ శతాబ్ది ప్రథమ పాదం వరకు మౌఖరి వంశేయులు గొప్ప రాజులుగా కీర్తించబడి వైభవోపేతంగా పాలించారు.

### వంగ రాజ్య వంశం

గుప్త సామ్రాజ్య పతనానంతరం వంగ దేశంలో ఒక స్వతంత్ర రాజ్యం ఆవిర్భవించింది. ఈ రాజ్యం మొదట్లో దక్షిణ, పశ్చిమ ప్రాగ్భాగాలలో విస్తరించింది. క్రీస్తుశకం ఆరవ శతాబ్ది ప్రథమార్థంలో స్వతంత్ర వంగ రాజ్యం నెలకొల్పబడింది. వంగ రాజ్యానికి సంబంధించిన తొలి ముగ్గురు రాజులు గోపచంద్రుడు, ధర్మాదిత్యుడు, సమాచారదేవుడు. వీరి సమగ్ర సమాచారం లభ్యం కావడం లేదు. ఈ ముగ్గురు రాజులలో సమాచారదేవుడు ప్రకటించిన బంగారు నాణేలు కనుగొన బడ్డాయి. శాసనాలలో ఈ రాజులు మహారాజాదిరాజులుగా వర్ణించబడ్డారు. వైశ్యగుప్తుడు, గోపచంద్రుడు వేయించిన శాసనాలలో విజయసేనుడి ప్రశంస వున్నది. విజయసేనుడు వైశ్యగుప్తుడి సామంతుడు. వైశ్యగుప్తుడి తరువాత వంగ దేశంలో గుప్త చక్రవర్తుల పరిపాలన అంతరించిపోయింది. క్రీస్తుశకం 507 లో గోపచంద్రుడు స్వతంత్ర రాజ్యం నెలకొల్పాడు.

క్రీస్తుశకం 543 వరకు గుప్త చక్రవర్తుల అధికారం ఉత్తర వంగ దేశంలో చెల్లుతుండేది. గోపచంద్రుడు వంగ దేశాన్ని క్రీస్తుశకం 507 నుండి క్రీస్తుశకం 525 వరకు స్వతంత్రంగా పాలించాడు. గోపచంద్రుడి తరువాత ధర్మాదిత్య, సమాచారదేవులు వంగ దేశాన్ని పాలించారు. సమాచారదేవుడు 14 సంవత్సరాలు పాలించాడు. మొత్తంమీద గోపచంద్రుడు, ధర్మాదిత్యుడు, సమాచారదేవుడు కలిపి క్రీస్తుశకం 507 నుండి క్రీస్తుశకం 575 వరకు వంగ రాజ్యాన్ని ఏలారు. బాదామీచాళుక్య చక్రవర్తి కీర్తివర్మ, టిబెట్ రాజు స్రోన్బట్సన్ దండయాత్రల వల్ల వంగ రాజ్యం పతనమై పోయింది. వంగ రాజ్యం వంగ, గౌడ రాజ్యాలుగా విభజించబడింది. గౌడ దేశం ఉత్తర, పశ్చిమ వంగ దేశ భాగాలుగా వ్యాపించి వుండేది. దక్షిణ, తూర్పు భాగాలు వంగ దేశంగా పరిగణించబడేవి. వంగ దేశ ప్రాచీన నామం సమతత. మహాసేన గుప్తుడి చివరి రాజ్య సంవత్సరాలలో గౌడ దేశంలో శశాంకుడు పాలనా బాధ్యత వహించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. శశాంకుడు మహాసేన గుప్తుడి సోదరుడి కొడుకు. శశాంకుడి రాజధాని కనక సువర్ణపురం. మూర్షిదాబాద్ జిల్లాలోని బెర్హంపూర్ కు 10 కిలోమీటర్ల దూరంలో వున్న రాంగామాట శిధిలాలు పూర్వం కనక సువర్ణపురివై వుండవచ్చు.

మాణ వంశీయులు శశాంకుడికి పూర్వం వంగ దేశంలోని పర్వత ప్రాంతాలను పాలించారు. వీరి రాజ్యం మిడ్నాపూర్, గయల దాకా విస్తరించి వుండేది. వీరు కళింగం దాకా తమ రాజ్యాన్ని వ్యాపింప చేసుకున్నారు. శంభుయశనుడు ఈ వంశీయుడు. క్రీస్తుశకం 580 నుండి క్రీస్తుశకం 603 వరకు 23 సంవత్సరాలు కళింగ దేశాన్ని పాలించాడు. శశాంకుడు ఇతడిని ఓడించి అతడికి చెందిన కొన్ని ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాడు.

శైలోద్భవ వంశీయులు కొంగోద రాజ్యాన్ని పాలిస్తూ క్రీస్తుశకం 619 వరకు శశాంకుడి సామంతులుగా వున్నారు. తరువాత స్వతంత్రులయ్యారు. శశాంకుడు గౌడ దేశాన్ని మహేంద్రగిరి దాకా విస్తరించాడు. ఉత్తర మగధ భూభాగాలను స్వాధీనపర్చుకున్నాడు. కనోజి పాలకుడు గృహవర్మ మౌఖరి వంశీయుడు. మౌఖరి ఈశానవర్మ కాలం నుండి గౌడులు మౌఖరులతో శత్రుత్వం కలిగి వుండేవారు. మాళవ గుప్త రాజులకు మౌఖరులకు బద్ధ వైరం. కాబట్టి శశాంకుడు దేవగుప్తుడితో స్నేహం చేసుకున్నాడు.

శశాంకుడు క్రీస్తుశకం 637–638 వరకు మగధను పాలించినట్లు ఆధారాలున్నాయి. శశాంకుడు వంగ దేశ ప్రథమ స్వతంత్ర ప్రభువు. అతడు గౌడ రాజ్యాన్ని స్వతంత్ర రాజ్యంగా రూపొందించడమే కాకుండా దక్షిణ అంగ, కళింగ దేశాలను జయించి ప్రబల శక్తి సమన్వితమైన రాజుగా కీర్తి వహించాడు.

### కదంబ వంశం

దక్షిణాపథ, దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధికెక్కిన రాజవంశాలలో కదంబ వంశం ఒకటి. ఈ వంశీయుల తొలి నివాసం తెలంగాణాలోని మహబూబ్ నగర్ జిల్లాలో వున్న కందూరు గ్రామం. కందూరు చాళుక్యుల కాలంలో ప్రసిద్ధికెక్కిన గిరి దుర్గం. కందూరునాడును కందూరు పట్టణంగా కూడా పిలవడం జరిగింది. తెలుగు చోడులలో ఒక శాఖవారు తెలంగాణాలోని నల్లగొండ, మహబూబ్ నగర్ మండలాలను, ఖమ్మం మండలంలోని నేలకొండపల్లి ప్రాంతాన్ని, కొలనుపాక, కోదూరు, కందూరు, వర్ధమానపురం, పానుగల్లు పట్టణాలను రాజధానులుగా చేసుకుని పాలించారు.

కందూరులో పెద్ద సంఖ్యలో కదంబ వృక్షాలుండేవి. కదంబ వృక్షాల వల్ల మయూర శర్మ వంశానికి కదంబ వంశమని పేరు వచ్చింది. కదంబులు హారీత పుత్రులు. మానవ్యస గోత్రులు. వేదవేదాంగేతిహాస, కావ్య నాటక, అలంకార శాస్త్రాలను క్షుణ్ణంగా అభ్యసించారు. సకల సద్గుణ సంపన్నులు. వీరు బ్రాహ్మణులు. కందూరు గ్రామ వాస్తవ్యులు.

కదంబ వంశంలో మయూర శర్మ జన్మించాడు. బ్రాహ్మణుడైన మయూర శర్మ పౌరుష ప్రతాపాలున్నవాడు. అతడు బ్రాహ్మణ్యాన్ని వీడకుండా క్షత్రియ ధర్మాన్ని అవలంభించి, బ్రహ్మక్షత్రతేజో భృతుడయ్యాడు. అతడు కాంచీ నగరాన్నుండి బయల్దేరి శ్రీ పర్వతారణ్యంలోని ఆటవిక జాతుల వారిని పురికొల్పి, తన సైన్యాన్ని చేర్చుకుని, వారికి సైనిక శిక్షణ ఇచ్చి, వీరులుగా తీర్చిదిద్దాడు. తన గ్రామంలోని, పరిసర గ్రామాలలోని స్నేహితులను సైన్యంలో చేర్చుకున్నాడు. అలా చేర్చుకున్న సైన్యంతో కలిసి మయూర శర్మ అనేక ప్రాంతాల మీద దండయాత్రలు నిర్వహించి విజయుడై, తన వంశం పేరుతో కదంబ రాజ్యాన్ని స్థాపించాడు. అతడి రాజ్యం క్రమేపీ అభివృద్ధి చెంద సాగింది. మయూర శర్మ పల్లవ రాజుల సామంతులుగా వున్న బృహద్బాణ రాజులను ఓడించాడు.

మయూర శర్మ కదంబ రాజ్యాన్ని నిర్భీతిగా, ప్రశాంతంగా, ప్రజానురంజకంగా పాలించాడు. అతడు అష్టాదశ అశ్వమేధ యాగాలు చేశాడని అంటారు. పరశురాముడి లాంటి పరాక్రమవంతుడని అతడికి పేరు. మయూర శర్మ కాలంలో భారత దేశాన్ని పాలించిన అనేక రాజ వంశాల వారు బ్రాహ్మణులు. వారు క్షత్రియ ధర్మాన్ని అవలంభించి, బ్రాహ్మణత్వాన్ని వీడకుండా పరిపాలన చేశారు. ఆ రోజుల్లో క్షత్రియులు, బ్రాహ్మణుల మధ్య వైవాహిక సంబంధ బాంధవ్యాలు వుండేవి. మయూర శర్మ క్రీస్తుశకం 345 నుండి క్రీస్తుశకం 360 వరకు సుమారు 15 సంవత్సరాలు పాలించాడు.

మయూర శర్మ మరణించిన తరువాత అతడి కుమారుడు కంగవర్మ కదంబ రాజ్య సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడు సమర్థుడైన రాజు. ఇతడు సుమారు 25 సంవత్సరాలు వైభవంగా పాలించాడు. కంగవర్మ కుమారుడు భగీరథుడు క్రీస్తుశకం 385 లో రాజ్యానికి వచ్చి సుమారు 25 సంవత్సరాలు పాలించాడు. తండ్రి, తాతల లాగానే ఇతడు కూడా చక్కటి పాలన అందించాడు. భగీరథుడి పెద్ద కుమారుడు రఘువు క్రీస్తుశకం 410 లో రాజ్యానికి వచ్చి 15 సంవత్సరాలు పాలించాడు. ఇతడి పాలనా కాలం స్వర్ణయుగం అని పిల్వబడ్డది. రఘువు కదంబ రాజ్యాన్ని బలిష్టపర్చాడు. రఘువు తరువాత భగీరథుడి రెండవ కుమారుడు కకుత్స వర్మ రాజ్య పాలనా బాధ్యత వహించి ఇరుగు పొరుగు రాజులతో, రాజ వంశాల వారితో చక్కటి సంబంధ బాంధవ్యాలు నెలకొల్పాడు. కకుత్స వర్మ గొప్ప వీరుడు. ఇతడు క్రీస్తుశకం 425 నుండి సుమారు 25 సంవత్సరాలు పాలించాడు.

కకుత్స వర్మ పెద్ద కుమారుడు శాంతి వర్మ క్రీస్తుశకం 450 లో అధికారంలోకి వచ్చాడు. ఇతడు శత్రు భయంకరుడు. అనేక రాజ్యాలను జయించి విశాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశాడు. ఇతడి పాలనా కాలం సుమారు 25 సంవత్సరాలు. కకుత్స వర్మ రెండవ కుమారుడు కృష్ణ వర్మ, శాంతి వర్మ తరువాత రాజయ్యాడు. కృష్ణ వర్మ కుమారుడు విష్ణు వర్మ తండ్రి మరణానంతరం కదంబ రాజ్య పాలనా బాధ్యతలు స్వీకరించాడు. ఇతడు పల్లవుల ధాటికి తట్టుకోలేక వారికి సామంతుడిగా వుండిపోయాడు. శాంతి వర్మ కుమారుడు మృగేశ వర్మ కదంబ రాజ్య పాలనా బాధ్యతను క్రీస్తుశకం 470 లో స్వీకరించి సుమారు 18 సంవత్సరాలు పాలించాడు. ఇతడు సకల విద్యలలో నిష్ణాతుడు. పల్లవ రాజ్యం మీద దండయాత్రలు చేసి విజయం సాధించి, కదంబ వంశ ప్రతిష్టను ఇనుమడింప చేశాడు.

మృగేశ వర్మ కుమారుడు రవి వర్మ క్రీస్తుశకం 488 లో కదంబ రాజ్య పాలనా బాధ్యతలు వహించాడు. రవి వర్మ బలసంపన్నుడు. తన జ్ఞాతి అయిన విష్ణు వర్మ పల్లవుల సామంతుడు కావడం సహించలేక, అతడి రాజ్యం మీద దండయాత్రలు చేశాడు. పల్లవులు విష్ణు వర్మకు సైన్య సహాయం చేశారు. అయినప్పటికీ యుద్ధంలో విష్ణు వర్మ, రవి వర్మ చేతిలో చనిపోయాడు. రవి వర్మ పట్టుదల కలవాడు. విష్ణు వర్మకు సహకరించిన పల్లవుల మీద దండయాత్ర చేసి వారిని ఓడించాడు. చివరకు అఖండ కదంబ రాజ్య పాలకుడు అయ్యాడు. రవివర్మ 60 సంవత్సరాలు పాలించాడు.

రవి వర్మ తరువాత అతడి కుమారుడు హరి వర్మ క్రీస్తుశకం 538 లో కదంబ రాజ్య సింహాసనాన్ని అధిష్టించాడు. ఇతడు శాంతి కాముకుడు. ఇతడి పాలనా కాలంలో మొదటి పులకేశి విజృంభించి, కదంబ రాజ్యంలోని అనేక భాగాలను జయించాడు. హరివర్మ అతడిని ఎదిరించలేక మిగిలిన భూభాగాలను 12 సంవత్సరాలు పాలించాడు. ఇతడితో కదంబ వంశం ప్రధాన శాఖ అంతరించింది.

ఇదిలా వుండగా కృష్ణ వర్మ సంతతి వారిలో విష్ణు వర్మ కుమారుడు సింహ వర్మ పల్లవుల సహాయంతో రాజ్యాన్ని తిరిగి సంపాదించాడు. అతడి వంశీయులలో రెండవ కృష్ణ వర్మ, మాంద్రాత్రి వర్మ, అజ వర్మ, భోగి వర్మ కదంబ రాజ్యాన్ని పాలించారు. అజ వర్మ, భోగి వర్మల కాలంలో కదంబ రాజ్య వంశం పూర్తిగా అంతరించి పోయింది.

**(స్వర్గీయ బీఎన్ శాస్త్రి గారి బ్రాహ్మణ రాజ్య సర్వస్వం ఆధారంగా)**

# అణచివేతపై స్వేచ్ఛా గీతం - 'రాయగూడని పద్యం'




దైనందిన మానవ జీవితంలోని పలు పార్శ్వాలను స్పృశిస్తూ ఆ జీవనవిధ్వంసానికి దారితీసే కారణాలను అన్వేషిస్తూ విభిన్న మనస్తత్వాల మధ్య అనునిత్యం జరిగే సామాజిక సంఘర్షణలోని పలు కోణాలను కథలుగా మలుస్తున్న కథకుడు, కవి, పత్రికాసంపాదకుడు ఈతకోట సుబ్బారావు. కళ్లముందు జరిగే కఠోర వాస్తవాలు ఈయన కథలకు నేపథ్యాలవుతుంటాయి. పలు కారణాలతో మానవ సంబంధాలు మృగ్యమైపోతుండడాన్ని ఆ కథలు ఎత్తిచూపుతాయి. సమకాలీన సామాజికత ప్రధాన వస్తువుగా కనిపించి సీరియస్ కథాసంవిధానంతో సాగే ఈయన కథలు మానవ జీవితంలోని పలు పార్శ్వాలకు దర్పణాలుగా కనిపిస్తాయి. క్రూరమృగాలున్న అడవి కంటే అంతకన్నా క్రూరంగా అనునిత్యం జనజీవనసంక్షోభం తలెత్తే మానవసమాజం ఎంత ప్రమాదకరమైనదో తెలుపుతూ ఆ జీవనసంక్షోభాన్నీ, జీవనమనుగడ కోసం అనుదినం సంపాదనలో సతమతమైపోతూ అసలైన జీవనమాధుర్యాన్ని చవిచూడలేని మనిషి అంతరంగ సంఘర్షణనీ, రక్తసంబంధాల్ని సైతం రక్తమోడేలా చేసే మనిషి స్వార్థాన్నీ కథలుగా మలిచి ఈ రచయిత గతంలో 'కాశీబుగ్గ' కథాసంపుటిని వెలువరించారు. ఇప్పుడు సంక్లిష్ట సామాజిక పరిస్థితుల్లో మనిషి చేసే జీవనయానాన్నీ చిత్రిస్తూ ఆ ప్రయాణంలో అతడు ఎదుర్కొనే సమస్యల్నీ, ఆ సమస్యల్ని సృష్టించే మనిషి మనోవికారాల్నీ21 కథలుగా మలిచి ఈ రచయిత తాజాగా వెలువరించిన కథాసంపుటి 'పోడుగాలి'.

ఇందులోని కథలన్నింటికీ సంబంధించిన సామాజిక సంవేదన కథకుడి ఆవేదన అయింది. అందుకే ఆస్తుల పంపకాలు జరిగిపోయాక ఇక అవసరం లేదన్నట్టుగా తల్లిని బతికివుండగానే స్మశానంలో వదిలివెళ్లిపోయే కొడుకుల అనుబంధరాహిత్యమూ, అవినీతికి, అకృత్యానికీ పాల్పడేవాడు తన కొడుకైనా అతనిని పోలీసులకు పట్టిచ్చే అవినీతి నిరోధక శాఖ అధికారి నిజాయితీ, ఒక అనాధను కొడుకులా ఆదరించి అతడిని ప్రయోజకుడిని చేసే వేశ్యమాత తల్లిమనసు, వందేళ్లక్రితం వరద వచ్చి నది ఇసుకలో కూరుకుపోయిన గ్రామం ఆనవాళ్లను త్రవ్వకాల్లో వెలికితీసిన ఐదుగురు యువకుల ఆత్మవిశ్వాసం, ఒక కుక్కపిల్ల ఆత్మీయత ద్వారా ఒక తల్లిమనసును గెలుచుకున్న పసిహృదయపు నిర్మలత్వం, తన ఆధిపత్యం కోసం, తన స్వార్థం కోసం ఎక్కడో మారుమూల గూడెంలో తలదాచుకునే అమాయకుల్ని బలితీసుకున్నా పైకిమాత్రం అందరిదృష్టిలో వారికి ఆపద్బాంధవుడిలా పేరుతెచ్చుకునే భూస్వామి కర్కశత్వం... ఇవన్నీ ఈ కథలకు వస్తువులయ్యాయి. ఈ కథల్లో రచయిత మానవసంబంధాలకు ఎంత ప్రాధాన్యతనిచ్చారో పర్యావరణానికీ అంతే ప్రాధాన్యతనిచ్చి ఆ రెంటినీ మమేకం చేయడం విశేషం. ఆ నేపథ్యంలోంచి వెలివడినవే మనిషిచెట్టు, ప్రాణంచెట్టు కథలు. కథకుడు కథాసంవిధానం రహస్యం తెలిసినవాడు గనుకనే 'మనిషిచెట్టు' కథలో మనిషిలో మొక్కను మమేకం చేసి ఆ మొక్క ద్వారా మనిషికి సందేశాన్నిస్తాడు. వెంకట్రామయ్య కనుసన్నల్లో పెరిగిన శంకరం పెళ్లయిన తరువాత తన భార్యకు పిల్లలు పుట్టని కారణంగా ఇరుగుపొరుగువారి హేళనతో బాటు ఆమెను హింసిస్తే, శంకరానికి ఆయన మొక్క ద్వారా సందేశాన్నిస్తాడు. తను నాటిన మొక్కకు పూలుపూయలేదని తన స్నేహితురాళ్లు తనను ఎగతాళి చేస్తున్నారని ఆతని మనవరాలు మారాం చేస్తే అసలు మొక్క ఎందుకు పుష్పించలేదో కారణాలు అన్వేషించాలని అతడు శంకరానికి కనువిప్పు కలిగేలా సందేశమిస్తాడు.

ఈ సంపుటిలోని 'ఆడపిల్ల' కథ స్త్రీవాదానికి అచ్చమైన ప్రతీకగా కనిపిస్తుంది. తల్లికి ఆడపిల్ల పుడుతుందని ఆమెకు అబార్షన్ చేయించాలని తన తండ్రీ, నానమ్మ నిర్ణయించుకుంటే ఆడపిల్లకు పుట్టే హక్కు లేదంటే ఇంట్లో వున్న ఆడవాళ్లకు కూడా ఆ హక్కు లేదని, నానమ్మ, అమ్మలతో పాటి తానూ ఆత్మహత్య చేసుకుంటామంటూ తన మాటలతో వాళ్లకు కనువిప్పు కలిగిస్తుంది వారి గారాలపట్టి. ప్రేమికుడు తనను గర్భవతిని చేసి మోసం చేస్తే జీవితంపై విరక్తితో రైలు పట్టాలపై ఆత్మహత్య చేసుకోబోయిన యువతికి అక్కడ పట్టాలు దాటుతుంటే చేతికర్ర విరిగిపోయినా తట్టుకొని నిలబడే వికలాంగుని ఆత్మవిశ్వాసం కనిపించి ఆమెలో ఆశల్ని రేకెత్తిస్తుంది 'చేతికర్ర' కథలో. చెట్లతో ఆదినారాయణ ఏర్పరచుకునే అనుబంధాన్నీ, తనపిల్లలతో వున్న అనుబంధాన్ని ఆ చెట్ల అనుబంధంతో సంలీనం చేయడాన్నీ తెలియజేస్తుంది 'ప్రాణంచెట్టు' కథ. పట్టణాల్లో స్థిరపడిపోయిన తన కొడుకూ కూతుళ్లకు దూరంగా తన ఊళ్లో చెట్లమధ్య ఒంటరిగా జీవించే ఆదినారాయణ మరణించిన అనంతరం ఆయన సెల్ ఫోన్ లోని కొడుకూకూతుళ్ల కాంటాక్ట్సులో ప్రొఫైల్ ఇమేజ్ లుగా ఆతడు ఆత్మీయంగా పెంచుకుంటున్న చెట్ల బొమ్మలు వుండడాన్ని గమనించిన ఆయన పిల్లలు పశ్చాత్తాపానికి లోనుకావటం ఆ కథలో కనిపిస్తుంది. మాటతీరు మనిషిని ఎంత ఉన్నతంగా తీర్చిదిద్దుతుందో, సమాజంతో ఎంతగా మమేకం చేస్తుందో తెలియజేసే కథ 'మాటలమనిషి'. తన ఏకైక కుమార్తె పెళ్లైపోయి విదేశాల్లో స్థిరపడిపోతే ఒంటరిగా జీవించే ఆమె తండ్రి మరణించినప్పుడు ఆయనది అనాధ మరణమైపోయిందని బాధపడిపోయే ఆమె ఊహల్ని పటాపంచలు చేస్తూ ఆయన అంత్యక్రియల్లో అశేషజనం పాల్గొని నివాళులర్పించడం ఆయన మాటతీరు వల్లేననిపిస్తుంది. పుట్టినవూరి పట్ల మమకారం చెక్కుచెదరకపోయినా కొన్నేళ్ల తరువాత పేరపంచీకరణ వంటి పరిస్థితుల ప్రభావంతో ఆ వూరి రూపురేఖలే మారిపోయి అప్పుడు మనిషి తన వైఖరినే మార్చుకోవలసివస్తుంది. 'పుట్టినవూరు' కథలో తన వూరిలో మళ్లీ తన పూర్వవృత్తిని మొదలుపెట్టాలని కొన్నేళ్ల తరువాత ఆ వూరికి వచ్చిన మంగలి నాదమునికి ఇలాంటి స్థితే ఎదురవుతుంది. సున్నితమైన అనుబంధాలతో ముడిపడివుండే కొన్ని ఆకాంక్షలను తీర్చలేనప్పుడు జరిగే విపరీత పరిణామాలతో పోడుగాలి వంటి దుఃఖం ఆవహించి మనుషుల్ని నిశ్చేష్టుల్ని చేసే వైనం 'పోడుగాలి' కథలో చూడవచ్చు. తహసీల్దారుగా వున్న మహిళ కుటుంబ బంధాలకు మరింత దగ్గరకావడానికి వాలంటరీ రిటైర్మెంటుకు సిద్ధమైతే అందుకు సుముఖత వ్యక్తం చేయని తండ్రి కోరిక తీర్చనందుకు ఆయనను పోగొట్టుకొని ఆ అనుబంధానికే ఆమె దురమవుతుంది.

ఈ సంపుటిలోని పలు కథలు కవితాత్మక వర్ణనలతో మనల్ని ముప్పిరిగొంటాయి. ఈ రచయిత స్వయంగా కవి కావడం వల్ల కథకుడు చేసిన 'సాయంసంధ్యవేళ పగలంతా డ్యూటీ చేసి కందిపోయిన ముఖంతో పడమటి శిబిరానికి తరలివెళుతున్నాడు సూర్యుడు' (పసిహృదయం) వంటి ప్రతీకాత్మక వర్ణనలు ఆ కథలకే వన్నెతెచ్చాయి. విభిన్న జీవితాల్లోని బాధల్నీ, గాధల్నీ ఈ కథలు రికార్డు చేశాయి. ఆ బాధలు సామాజిక సంవేదనలై ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతాయి. ఆ ప్రశ్నల్లోంచి ఉద్భవించే ఆలోచనలు మనిషి మానసిక ప్రక్షాళనకు దారితీస్తాయి. ఈ కథలకు కొండంత ప్రయోజనాన్ని చేకూరుస్తాయి. మనిషి జీవన సంఘర్షణ వంటి ఈ పోడుగాలిని తట్టుకొని నిలబడవలసిందే.

**పోడుగాలి – కథాసంపుటి, పుటలు 179, వెల రూ.200, ఈతకోట సుబ్బారావు 9440529785**

**- డాక్టర్ కొత్వాలు అమరేంద్ర -9177732414)**

# పుస్తకం ప్రపంచ విజ్ఞానానికి ముఖ ద్వారం

మానవుని మెదడు పరిమిత విషయాలను మాత్రమే నిక్షిప్తం చేసుకోగలిగిన శక్తిని కలిగి ఉంటుంది. మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు ఎన్నో అనుభ వాలు ఎన్నో ప్రాంతాల సందర్శన మరియు సంఘర్షణల చిత్రాలను విషయాలను మెదడు తనలో దాచుకుంటుంది. అయితే మెదడు తన జ్ఞాపకశక్తి పరిమితికి మించి విషయాలను నిక్షిప్తం చేసుకోలేదు. ఒకవేళ మనము చొప్పించాలని ప్రయత్నం చేసినా కొన్ని విషయాలను మర్చి పోయే అవకాశం ఉంటుంది. ఇలాంటి విషయాలను మర్చిపోయే సందర్భము వచ్చినప్పుడు ఆ విషయాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం మనకు ఉన్నప్పుడు ఆ అదనపు విషయాలను మనము పుస్తకాలలో దాచుకునే అవకాశం మనకు ఉంది. కావున మనకు పుస్తకాలు మన జ్ఞాపకశక్తి పరిమితికి మించిన విషయాలను దాచుకోవడానికి మెమొరీ కార్డు లాగా పెన్ డ్రైవ్ లాగా కంప్యూటర్ హార్డ్ డిస్క్ లాగా మనకు పుస్తకము ఉపయోగపడుతుంది. వ్యవసాయదారుడు పంటను నూర్పిడి చేయడానికి యంత్రాలను ఉపయోగిస్తున్నాడు. నూర్పిడి యంత్రము ఏం చేస్తుంది? పంటను కోసి గింజలను వేరు చేసి ఒకచోట విసర్జిస్తుంది. దానిని రైతు బస్తాలలో భద్రపరుస్తాడు. అలానే కాలం వదిలేసిన జ్ఞాపకాలను సంఘటనలను చిత్రాలను పుస్తకంలో భద్రపరుస్తున్నారు శాస్త్రవేత్తలు, చరిత్రకారులు, రచయితలు, కవులు .పుస్తకం మన ప్రియనేస్తం. ఎన్నో అనుభవాలను వడపోసి గెలుపోటముల సంఘర్షణలో విజయాలను నమోదు చేసుకున్న ఉత్కృష్ట జీవన చుక్కాని.. మన్నికైన జీవన మార్గాన్ని చూపే జీవనజ్యోతి. తప్పులను చెరిగి సత్యాలను కాచి వడగట్టిన ఉన్నత మార్గాల సమాహారం పుస్తకం.

**పుస్తకం ప్రాముఖ్యత :** పుస్తకము అనేది ఒక చిన్న పదమే అయినప్పటికీ అది ఎంతోమంది కలల సాకారానికి ఆయువు పట్టు. చిరిగిన చొక్కా నైనా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని గురజాడ అప్పారావు ఎన్నడో సెలవిచ్చారు. పదిమంది చేరి ఇతరుల గురించి చెడుగా మాట్లాడుకోవడం కంటే ఒక పుస్తకం కొనుక్కొని దాన్ని చదవడం ఎంతో ఉత్తమం. పుస్తకం మనలో ఒంటరితనాన్ని దూరం చేసే ఒక ఆత్మీయ తోడు. ఒక మంచి పుస్తకం వెయ్యి మంది స్నేహితులతో సమానమని పుస్తక విశిష్టతను కొనియాడుతూ ఒక మహానుభావుడు చెప్పారు. అందమైన అక్షరాల కూర్పుతో పదునైన పదాల పలకరింపుతో పులకరింపజేసి మెదడులో అందమైన భావ చిత్రాల కదలికతో మనసును రంజింపచేసి తనలో లీనం చేసుకుంటుంది. పుస్తకం నోరులేని అద్భుతమైన, ఆకర్షణీయమైన బోధకుడు, మౌన తపస్వికుడు. పుస్తకాలు మనకు మంచి నేస్తాలు అవి మన చుట్టూ ఉన్న సమాజం యొక్క దృక్పతాన్ని మనకు తెలియజేస్తాయి. మనకు ఒక నిర్దిష్టమైన దృక్పథాన్ని ఏర్పరుస్తాయి. అవి ప్రపంచాన్ని చూయించే జ్ఞాన నేత్రాలు, ప్రపంచ విజ్ఞానానికి ముఖ ద్వారం లాంటివి. పుస్తక పఠనం ద్వారా మన ఊహలకు రెక్కలు తొడిగి మన మనోవికాసాన్ని పరిమళింపజేసి జ్ఞాన సముపార్జనకు తోడ్పడతాయి. నిరంతర అధ్యయనం ద్వారా మన కీర్తి ప్రతిష్ఠల్ని నక్షత్రాల సరసన ప్రకాశంప జేస్తాయి. పుస్తకాలు మనలో విశ్వాసాన్ని, మానసిక దృఢత్వాన్ని పెంచి మనం ఏదైనా సాధిస్తామనే నమ్మకాన్ని, ఏకాగ్రతను దృఢ చిత్తాన్ని, పట్టుదలను , మనకి మానసిక స్థైర్యాన్ని పెంపొందింప చేస్తాయి. అవి మనలో నైపుణ్యాలను, జ్ఞాపక శక్తిని తెలివితేటలను, పెంపొందిస్తూ మన ఆలోచన పరిధిని విస్తృతం చేస్తాయి. ప్రపంచంతో మనకు అనుసంధానం చేసి, ప్రపంచ గమనాన్ని ప్రజల జీవన విధానాన్ని ,స్థితిగతులను అక్కడి భౌగోళిక పరిస్థితులకు పుస్తకం అద్దం పడుతుంది. అది ప్రాపంచిక ఆచారాలు, కట్టుబాట్ల మధ్య ఉన్న అడ్డుగోడలను చెరిపి విభిన్న నాగరికత సంస్కృతులను సార్వజనీనం చేస్తున్న సంధానకర్త. పుస్తకం మనలో విమర్శనాత్మక విశ్లేషణ శక్తిని సృజనాత్మకతను కలిగిస్తూ... మన జీవన సరళిని సరళీకృతం చేస్తూ మెరుగైన జీవన మార్గాలను నిర్దేశిస్తుంది.



**పుస్తకం గురించి ప్రముఖుల అభిప్రాయాలు**

ఒక పుస్తకం ఒక పిల్లవాడు ఒక ఉపాధ్యాయుడు ఈ ప్రపంచాన్నే మార్చగలరని మాలాల యూసఫ్ జాయ్ అంటారు.

పుస్తకం గురించి మరొక రచయిత ఇలా అన్నారు మీరు చదవాలనుకునే పుస్తకం మీకు దొరక్కపోతే అది ఇంకా వ్రాయబడకపోతే మీరు దానిని తప్పక వ్రాయాలని టోనీ మోరిసన్ అంటారు.

పుస్తకం కంటే నమ్మకమైన స్నేహితుడు ఈ ప్రపంచంలో ఎవరూ లేరని ఎర్నెస్ట్ హెమింగ్ వే అనే రచయిత పుస్తకం గురించి తన అభిప్రాయాన్ని పై విధంగా తెలిపారు.

చనిపోయే ముందు పాఠకుడు వేయి మంది జీవితాలలో జీవిస్తాడని జార్జ్ మార్టిన్ ఉద్ధాటించారు

పుస్తకాలు కాలమనే మహా సముద్రంలో నెలకొల్పబడిన కాంతిపుంజాలు అని.. ఏపీ విప్పల్ సెలవిచ్చారు.

మీతో పడుకోవడానికి ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కోండి అది గురక పెట్టదు అని డియోడోర్న్ చమత్కరించారు

మీ పిల్లలు మేధావులు కావాలని మీరు కోరుకుంటే వారిచే అద్భుతమైన కథలు చదివించండి. వారు మరింత తెలివిగా ఉండాలని మీరు కోరుకుంటే వారికి మరిన్ని పుస్తకాలు ఇవ్వండని ఆల్బర్ట్ ఐన్స్టీన్ ఐాత్మకంగా వివరించారు.

ఈరోజు పాఠకుడే రేపటి నాయకుడని మార్గరెట్ ఫుల్లర్ తెలియజేశారు.

**నేపథ్యం :** దీనిని ప్రపంచ పుస్తక దినోత్సవం లేదా ప్రపంచ పుస్తకము మరియు కాపీరైట్స్ దినంగా లేదా అంతర్జాతీయ పుస్తక దినోత్సవం గా కూడా పిలుస్తారు. ప్రపంచ పుస్తకం మరియు పుస్తక హక్కులను ప్రోత్సహించడానికి యునెస్కోచే నిర్వహించబడే వార్షిక కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమాన్ని పుస్తక పఠనం, అధ్యయనం, విమర్శనాత్మక, విశ్లేషణలు పుస్తకాల క్రయవిక్రయాలు పెంచి కవులను రచయితలను పుస్తక పరిశ్రమలోని ప్రధాన రంగాలకు ప్రోత్సాహకంగా ఉండేందుకు యునెస్కో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.మొదటి ప్రపంచ పుస్తక దినోత్సవం 1995 ఏప్రిల్ 23న జరుపుకున్నారు. ప్రతి ఏడాది ఈ ప్రపంచ పుస్తక దినోత్సవం జరుపుకోవడానికి పుస్తక రాజధానిగా ఒక నగరాన్ని ఎంపిక చేస్తుంది. ఇందులో భాగంగా ఘనా రాజధాని అయిన అక్రాలో 2023 ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవం జరుపుకోవడం జరిగింది. మన భారతదేశంలో కూడా ప్రతి ఏడాది ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.ఈ ఏడాది ఏప్రిల్ 23న ఫ్రాన్స్ దేశం గ్రాండ్ ఈస్ట్ ప్రాంతంలోని స్ట్రాస్ బర్గ్ అనే పట్టణంలో ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని జరుపుకోవడానికి యునెస్కో నిర్ణయించింది.

(ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వ్యాసము)

**కొప్పోలు యాదయ్య, 949427373**

సూర్య
విజయవాడ
సోమవారం
22 ఏప్రిల్ 2024
5

# బిజినెస్

## 'ఐదు రోజుల పని'కి స్వస్తి

కార్పొరేట్ రంగంలో వారానికి ఐదు రోజుల పని ధోరణికి స్వస్తి పలుకుతూ ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ శామ్‌సంగ్ కీలక నిర్ణయం తీసుకుంది. శామ్‌సంగ్ గ్రూప్ దాని ఎగ్జిక్యూటివ్‌ల కోసం కఠినమైన ఆరు రోజుల పని షెడ్యూల్‌ను ప్రకటించింది. కొరియా ఎకనామిక్ డైలీ వెల్లడించిన ఈ నిర్ణయం కార్పొరేట్ ల్యాండ్‌స్కేప్‌లో చెప్పుకోదగ్గ మార్పును సూచిస్తుంది. నివేదిక ప్రకారం.. ఆరు రోజుల పనివారం అమలు ప్రారంభమైంది. కొంతమంది ఉన్నత ఉద్యోగులకు ఈ వారంలోనే పొడిగించిన షెడ్యూల్‌ను అనుసరించాలని చెప్పారు. దక్షిణ కొరియా దిగ్గజం ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ చర్య వచ్చింది. చమురు ధరలు పెరగడం, రుణ భారం అధికమవడం, దక్షిణ కొరియా కరెన్సీ వోన్ విలువ గణనీయంగా తగ్గడం వంటి అంశాలు శామ్‌సంగ్ నివేదికలో "అత్యవసర మోడ్"గా వర్ణించిన ఈ నిర్ణయానికి కారణాలుగా తెలుస్తోంది. గత సంవత్సరంలో ప్రధాన యూనిట్ల పనితీరు తక్కువగా ఉండటం వల్లే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు శామ్‌సంగ్ గ్రూప్‌లోని సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఒకరు పేర్కొన్నారు. కంపెనీ సాంకేతిక విభాగాలలో ఆరు రోజుల పనివారం తక్షణమే అమలులోగా భవిష్యత్తులో ఈ విధానాన్ని దాని ఆర్థిక సేవల రంగాలకు విస్తరించడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి.

## 33 కిలో మీటర్లు మైలేజ్ ఇస్తున్న కారు



రోజులు గడిచే కొద్ది కార్లలో టెక్నాలజీ అప్‌డేట్ అవుతుంది. ఒకప్పుడు ప్రజలు కారు కొనాలంటే ముందుగా ధరను మాత్రమే చూసేవారు. ఫీచర్లు, సేఫ్టీ గురించి పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఆ రోజుల్లో కార్లు పెద్ద చెప్పుకోదగ్గా మైలేజ్ కూడా ఇచ్చేవి కాదు. కానీ ఇప్పుడు కార్లలో లేటెస్ట్ టెక్నాలజీ వచ్చేసింది. దీంతో ఫీచర్లతో పాటు అధిక మైలేజ్ ఇచ్చే కార్లు అందుబాటులోకి వచ్చాయి. మరీ ముఖ్యంగా పెట్రోల్ కార్ల కంటే సీఎన్‌జీ వెహికల్స్ మైలేజ్ విషయంలో అందరి అంచనాలను తారుమారు చేశాయి. మైలేజ్ ఇవ్వడంలో పెట్రోల్ కార్లను మంచి పోయాయి. దీంతో సీఎన్‌జీ కార్లను భారీ డిమాండ్ ఏర్పడింది. కొనుగోలుదారులు కూడా మైలేజ్ కార్లకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం మొదలుపెట్టారు. కంపెనీలు సైతం సీఎన్‌జీ వాహనాలకు ఫుల్ పబ్లిసిటీ చేశారు. అయితే ఇటీవలే ఓ కంపెనీకి చెందిన సీఎన్‌జీ కారు 30 కిలో మీటర్ల మైలేజ్ సాధించింది. అధికూడా ఏసీ ఆన్‌లో ఉంచగా జరిగింది. ఏసీ ఆఫ్ చేయగా 33 కిలీమీటర్లు మైలేజ్ ఇచ్చింది. అంటే దగ్గరగా బైకులకు సమానంగా అని చెప్పాలి. ఎస్‌యూవీ కార్లకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగిపోతుంది. అయితే వీటి ధరలు ఎక్కువగా ఉండటంతో సేల్స్ కాస్త తక్కువగానే ఉంటుంది. దీంతో వినియోగదారులు మైక్రో ఎస్‌యూవీల వైపు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ మైక్రో ఎస్‌యూవీలలో హ్యుందాయ్ ఎక్స్‌టర్ బెస్ట్ కారుగా ఉంది. ఈ కారు గతేడాది జూలైలో లాంచ్ అయింది. ఇందులో 1.2 లీటర్ నేచుర్ అస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ సెట్ ఉంటుంది. ఇది 82 బీహెచ్‌పీ పవర్, 113 ఎన్‌ఎమ్ టార్క్‌ను రిలీజ్ చేస్తుంది. హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లో 5 మాన్యువల్ ట్రాన్స్ మిషన్, ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ గేర్ బాక్స్‌ను పొందుతుంది. ఈ వెహికల్‌లో ఎన్నో లేటెస్ట్, అడ్వాన్స్ ఫీచర్లు ఉన్నాయి. అంతేకాకుండా 40 ప్లస్ సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. అలానే టీపీఎంఎస్, బర్గలర్ అలారం, స్టైలిష్ హెడ్‌ల్యాంప్స్, ఆటో హెడ్ ల్యాంప్స్, స్మార్ట్ ఎలక్ట్రిక్ సన్ రూఫ్, డ్యూయెల్ కెమెరాలు వంటి అనేక అధునాతన ఫీచర్లు ఉన్నాయి. ఈ సీఎన్‌జీ వేరియంట్ ధర రూ. 8.23 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది.

## 140 కోట్ల మంది ప్రతినిధి మోడీ

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధిః ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ 140 కోట్ల మంది ప్రతినిధి భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మేనిఫెస్టో ప్రజలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ 140 మంది కోట్ల ప్రతినిధి నరేంద్ర మోడీ అని ఈ సందర్భంగా తెలియజేశారు అందరికీ నాణ్యమైన విద్య ఆరోగ్యం అందించేదే భారతీయ జనతా పార్టీ లక్ష్యం అని ఈ సందర్భంగా తెలిపారు వచ్చే ఐదేళ్లలో మూడు కోట్ల ఇల్లు నిర్మించి పేద ప్రజలకు అందజేస్తామన్నారు దేశంలోని అన్ని ర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అదే విధంగా పలు ప్రజాసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కృషి చేస్తామన్నారు. పేదలకు ఇల్లు నిర్మించి ఆదివాసి గిరిజన తండాల్లో సైతం రాబోయే ఐదేళ్లలో ఉచితంగా నీరు అందించే నిజమైన అద్భుత పథకానికి ప్రతీకగా మోడీ గ్యారెంటీ అని ఈ సందర్భంగా తెలిపారు సంపూర్ణ అక్షరాస్యత నెలకొల్పే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని ఇది మోడీ గ్యారెంటీ అని ఆయన తెలిపారు. బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత రెండు పర్యాయాలుగా ఎనలేని అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సైతం కృషి చేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే దేశంలో ఓబీసీలకు బడ్జెట్ కేటాయింపులు సరి అయిన విధంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి మోడీ కావడం ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు.

## కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ

**ప్రధాన మంత్రికి ఆర్. కృష్ణయ్య లేఖ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన దేశంలోని 75 కోట్ల మంది బీసీల అభివృద్ధికి, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రికి రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య లేఖలో ప్రధానమంత్రి నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేశారు. అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నవి. మెజారిటీ జనాభా గల బీసీలకు మంత్రిత్వ శాఖ లేదు. దీనిలో ఈ కులాల సాంఘిక, ఆర్థిక అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించలేక పోతున్నారు. రాజ్యాంగబద్ధమైన మండల కమిషన్ బీసీ కులాల అభివృద్ధికై ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. అలాగే బీసీ కులాల్లో సంధార జాతులు, భిక్షాటన వృత్తి గల కులాలు ఉన్నవి. పారిశ్రామికరణలో అనేక కులవృత్తులు దెబ్బ తిన్నాయి. ఈ కులాల వృత్తులు గల కులాల వారికి ప్రతి కుటుంబానికి ప్రత్యామ్నయ ఉపాధి కల్పించడానికి 20 లక్షల నుండి 50 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర బడ్జెట్ 47 లక్షల కోట్లలో 56% జనాభా గల బీసీలకు 2లక్షల కోట్లు కేటాయించడం ఏమంత భారం కాదని అన్నారు. దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు.

## యునైటెడ్ నేషన్స్ సహకారంతో 'రీబూట్ ది ఎర్త్'

హైదరాబాద్: సి ఆర్ ఏం పరిష్కారాలలో సేల్స్ ఫోర్స్ ఒక ప్రపంచ నాయకుడు, ఈ ప్రపంచ ఎర్త్ డే సందర్భంగా " రీబూట్ ద ఎర్త్" అని వాతావరణ కేంద్రీ కృత ఆవిష్కరణ ని ఐదు యునైటెడ్ నేషన్స్ ఏజెన్సీల సహకారం తో ప్రవేశ పెట్టింది: యునైటెడ్ నేషన్స్ సెక్రెట్రియేట్, యు ఎన్ యువజన ఆఫీస్, ఆరోగ్య మరియు వ్యవసాయ సమాచార కేంద్రాలయం మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ యొక్క కార్యాలయం మరియు డిజిటల్ పబ్లిక్ వస్తువుల కూటమి తో ప్రవేశ పెట్టబడినది. ఈ హ్యాకతాన్ హైదరాబాద్ లో జరిగింది. ఇది ముఖ్యంగా యువ కంప్యూటర్ ప్రోగ్రామర్ లను, నిర్వాహకులను, ఆర్కిటెక్ట్ లను, సేల్స్ ఫోర్స్ ఏకో సిస్టమ్ ని తెలిసిన వ్యక్తులను, మరియు ఇతర ఆసక్తికరమైన వ్యక్తులను పరిష్కారాలను పెంపొందించడానికి మరియు ప్రస్తుత వాతావరణ ఇబ్బందులను నివృత్తి చేయడానికి ఉపయోగపడుతుంది.

రీబూట్ ది ఎర్త్ ఆవిష్కరణచేసిన వారికి స్థానిక వాతావరణ సంక్షోభాలను పరిష్కరించే ఓపెన్ సోర్స్ డిజిటల్ పబ్లిక్ వస్తువుల సహకారంతో అభివృద్ధి చేయడానికి ఒక డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను అందిస్తుంది. విభిన్న నైపుణ్యం మరియు అత్యాధునిక సాంకేతికతను ప్రభావితం చేసే స్థిరమైన పరిష్కారాలను ప్రోత్సహిస్తుంది. హ్యాకథాన్ లో పాల్గొన్న వారు వివిధ టెక్నాలజీ లను వాడతారు. వాటిలో ఓపెన్ డేటా, సేల్స్ ఫోర్స్ పరికరాలు మరియు చాలా వాటిని వాడతారు. ఈ పరిష్కారాలను తయారు చేయడానికి రెండు రోజుల సమయం పడుతుంది. అవి ఇతరులు వాడుకున్న స్థానిక విభిన్న వాతావరణ అవసరాలను తీరుస్తుంది. ప్రతి ఒక్క కార్యక్రమంలో విజయ బృందం ఎంచుకోబడుతుంది మరియు వారికి బహుమతి పేకేజ్ అందించబడుతుంది. దీనిలో మద్దతు రుసుము కూడా ఉంటాయి. ఈ జూలైలో ఎన్ వి సి లో జరిగే ఓ ఎస్ పి ఓ ఫర్ గుడ్ కాన్ఫరెన్స్‌లో అధికారిక రీబూట్ ది ఎర్త్ అవార్డుల వేడుకకు వారి భాగస్వాములు హాజరయ్యే అవకాశం మరియు సేల్స్‌ఫోర్స్ నుండి ప్రో బోనో మెంటార్‌షిప్ ఉంటాయి



మే 22 మరియు 23 వ తరీకున హైదరాబాద్ లో ఇండియా లో ఈ కార్యక్రమం జరగనుంది. మీ స్పాట్ ని సురక్షితం చేసుకోవడానికి దయచేసి ఈ కార్యక్రమానిక రీబూట్ ద ఎర్త్- హైదరాబాద్ ద్వారా సైన్ అప్ అవ్వండి. మరింత సమాచారం కోసం దయచేసి ఈవెంట్ ఎఫ్ ఏ క్యూ విభాగాన్ని రిఫర్ చెయ్యండి."సేల్స్‌ఫోర్స్ యొక్క ప్రధాన విలువల యొక్క ముఖ్యమైన భాగం వద్ద స్థిరమైన భవిష్యత్తు కోసం మా తిరుగులేని నిబద్ధత ఉంటుంది. మేము కేవలం భాగస్వాములు మాత్రమే కాదు, ప్రాకృత్వ ఉద్యమంలో చురుకైన నాయకులు, స్థిరత్వం వైపు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నాము. 'రీబూట్ ది ఎర్త్'ను ప్రారంభించేందుకు యునైటెడ్ నేషన్స్ తో మా సహకారం మరియు మా సంకల్పానికి నిదర్శనం, మార్పును నడపడానికి సాంకేతికతను ఉపయోగించాలనే మా ఆశయానికి అద్దం పడుతుంది. కలిసి మన పర్యావరణ శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే ప్రపంచాన్ని మనం పునర్నిర్మించవచ్చు మరియు ప్రతి ఒక్కరికీ ముఖ్యంగా మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే గ్రహాన్ని అందిస్తాము." అని సేల్స్ ఫోర్స్ ఇండియా యొక్క ఉత్పత్తుల మరియు టెక్నాలజీ, ఆపరేషన్స్ సైట్ నాయకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సంకేత్ అటల్ అన్నారు.

## బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ తో ఐకేపీ నాలెడ్జ్ పార్క్ భాగస్వామ్యం

హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ సైన్స్ పార్కులు, ఇంక్యుబేటర్‌లలో ఒకటైన ఐకేపీ నాలెడ్జ్ పార్క్, బయోమ్ వర్చువల్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్ లో చేరడానికి గాను బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. సాంకేతికతతో నడిచే ఆరోగ్య సంరక్షణ జోక్యాలు మరియు సామాజిక ప్రయోజనం కోసం ఫలితాలను వేగవంతం చేయడానికి అత్యాధునిక బయోమెడికల్ పరిశోధన, ఆవిష్కరణలలో యువ ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. 20 ఏప్రిల్ 2024న ఐకేపీ నాలెడ్జ్ పార్క్ లో ఐకేపీ నాలెడ్జ్ పార్క్ ఛైర్మన్, సీఈఓ డాక్టర్ దీపన్వితా చటోపా ధ్యాయ బీఎఫ్ఐ సీఈఓ డాక్టర్ గౌరవ్ సింగ్ ఈ ఒప్పందప్రతులను మార్చుకున్నారు. ఐకేపీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యా రామనాథన్, బీఎఫ్ఐ సీనియర్ సలహాదారు ప్రకాష్ దాష్, ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ పూజా అగర్వాల్ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం కుదిరింది.

ఐకేపీ నాలెడ్జ్ పార్క్, బీఎఫ్ఐ బయోమ్ వర్చువల్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్ మధ్య భాగస్వామ్యాన్ని బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ వ్యవస్థాపకుడు శ్రీ సందీప్ నైల్‌వాల్ ప్రశంసించారు. భారతదేశంలో బయోమెడికల్ పరిశోధన, ఆవిష్కరణలను అభివృద్ధి చేయడం కోసం అంకితమైన 15 మిలియన్ డాలర్ల ప్రోగ్రామ్‌తో బీఎఫ్ఐ-బయోమ్ కార్యక్రమం ప్రముఖ పరిశోధకులు, సాంకేతిక నిపుణులు, ఆవిష్కర్తలను ఒక నెట్‌వర్క్ రూపం లో కలిపి ఒత్తిడితో కూడిన ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి బయోమెడికల్ రంగం లో చర్చించడం, గుర్తించడం, సహకరించడం, ఆవిష్కరించడంలను లక్ష్యంగా పెట్టుకుంది..



ఈ ఒప్పందాన్ని స్వాగతిస్తూ, ఐకేపీ నాలెడ్జ్ పార్క్ ఛైర్మన్, సీఈఓ దీపన్వితా చటోపాధ్యాయ మాట్లాడుతూ, "ఐకేపీ తన 25 సంవత్సరాల చరిత్రలో భాగస్వామ్యాలకు సంబంధించి గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. మేం బీఎఫ్ఐ-బయోమ్ నెట్‌వర్క్ తో భాగస్వామిగా ఉండటానికి సంతోషిస్తున్నాం. ఆరోగ్య సాంకేతికతలో బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి ఈ కార్యక్రమం ద్వారా వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడానికి మేం ఆసక్తిగా ఉన్నాం" అని అన్నారు.

## హెల్త్ ఇన్సూరెన్స్ అమలులో కీలక మార్పులు




ఆరోగ్య బీమాకు సంబంధించి భారత భీమా నియంత్రణ.. అభివృద్ధి సాధికారిక సంస్థ (ఐఆర్‌డీ ఏఐ) తీసుకున్న కీలక నిర్ణయాలు బీమాదారులకు మరింత మేలు చేకూర్చనున్నాయి. ఆరోగ్య బీమా తీసుకున్న వారికి ఇప్పటి వరకు ఉన్న కొన్ని నిబంధనలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. తాజా నిర్ణయాలతో అనేక నిబంధనలు నుంచి మినహా యింపు లభిస్తోంది. బీమా రంగంలో పాలసీదారు లకు పెద్ద పీట వేస్తూ భారత బీమా నియంత్రణ అభివృద్ధి సాధికారిక సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం ప్రకారం ఇప్పటి వరకు ఉన్న 65 ఏళ్ల వయో పరిమితిని తొలగించింది. దీనివల్ల ఇకపై 65 ఏళ్లు పైబడిన వారు కూడా ఆరోగ్య బీమా తీసుకకోవడానికి వీలవుతుంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచే ఈ కొత్త నిర్ణయం అమలులో ఉంటుంది. ఇకపై అన్ని వయసులు వారికి సరిపోయే ఆరోగ్య బీమా పథకాలను ఇన్సురెన్స్ కంపెనీలు తీసుకువస్తాయని ఐడీర్‌డీఏఐ వెల్లడించింది. నూతన నిర్ణయం వల్ల సీనియర్ సిటిజన్లకు అవసరమైన సేవలను అందించాలని, బీమా చెల్లింపులకు సంబంధించిన వారి కోసమే ప్రత్యేకంగా కొన్ని విభాగాలను ఏర్పాటు చేయాలని ఐఆర్‌డీఏఐ సూచించింది. కేన్సర్, గుండె, కిడ్నీ జబ్బులు, ఎయిడ్స్ వంటి తీవ్రమైన అరాఓగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి కూడా ఆరోగ్య బీమా పథకాలను అందించాలని ఐఆర్‌డీఏఐ సూచించింది. ఆ వర్గాలకు ఇన్సురెన్స్ నిరాకరించడం ఇకపై కుదరదని బీమా కంపెనీలకు స్పష్టం చేసింది. ఆరోగ్య బీమా తీసుకున్న తరువాత వ్యాధులకు అది వర్తించడానికి ప్రస్తుతం అమలులో ఉన్న 48 నెలల వెయిటింగ్ పీరియడ్‌ను 36 నెలలకు ఐఆర్‌డీఏఐ తగ్గించింది. ఈ మార్పు రోగులకు పాలసీదారులకు ఎంతగానో మేలు చేకూర్చనుంది.

ప్రస్తుతం ఇన్సురెన్స్ తీసుకుంటున్న వారికి బీమా సంస్థలు కొన్ని షరతులు విధిస్తున్నాయి. ఫలానా జబ్బు గురించి తెలియజేయలేని కారణంగా ఇన్సురెన్స్ వర్తించడం లేదంటూ పలు ఇన్సురెన్స్ కంపెనీలు చెబుతున్నాయి. దీనివల్ల రోగులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. అయితే, నూతనంగా తెచ్చిన మార్పులు పాలసీదారులకు ఈ తరహా ఇబ్బందులు నుంచి ఉపశమనం కలిగించనున్నాయి. ఎందుకంటే పాలసీదారులు తన జబ్బులు గురించి వెల్లడించినా, వెల్లడించకపోయినా బీమా తీసుకున్న 36 నెలలు తరువాత అన్ని జబ్బులకు బీమా ఇవ్వాల్సిందేనని ఇన్సురెన్స్ కంపెనీలకు ఐఆర్‌డీఏఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం ఆస్పత్రిలో తీసుకున్న చికిత్స వ్యయాన్ని భరించేలా ఆరోగ్య బీమా స్కీమ్స్ ఉన్నాయి. దీనికి బదులుగా నిర్ణీత వ్యాధులకు నిర్ణీత బీమా సొమ్మును కంపెనీలు అందించాలని, తద్వారా పాలసీదారులకు తమ వద్ద ఉన్న బీమా పథకం గురించి ముందే స్పష్టత ఉంటుందని ఐఆర్‌డీఏఐ వెల్లడించింది. ఇన్సురెన్స్ కపంఎనీలు ఈ మార్పు దిశగా క్రమంగా కార్యాచరణ చేపట్టాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది.

**మారటోరియం ఐదేళ్లకు తగ్గింపు**

ఆరోగ్య బీమాపై మారటోరియం వ్యవధిని కూడా తగ్గించింది. ప్రస్తుతం ఉన్న ఎనిమిదేళ్ల మారటోరియం వ్యవధిని ఐదేళ్లకు కుదించింది. ఐదేళ్లపాటు ప్రీమియం చెల్లిస్తే బీమా పథకంలోని అన్ని సేవలను పాలసీదారులకు కంపెనీ అందించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఐఆర్‌డీఏఐ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఐఆర్‌డీఏఐ తీసుకున్న నిర్ణయాలపై బీమా రంగ నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయాలతో దేశంలో మరింత సమ్మిళిత ఆరోగ్య సేవలకు అవసరమైన వాతావరణం నెలకొంటుందని, ఇన్సురెన్స్ కంపెనీలు వైవిధ్యపూరిత సేవలు అందించడానికి వీలు కలుగుతుందని నిపుణులు వెల్లడించారు.

## జర్మనీలో జాబ్ సెర్చ్ ఇక ఈజీ..




జర్మనీలో జాబ్ చేయాలనుకుంటున్నారా.. మీకు అవసరమైన అర్హతలు, నైపుణ్యాలు ఉంటే ఈ దేశంలో చట్టబద్ధంగా ఉద్యోగ అవకాశాలను పరిశీలించవచ్చు. ఇందు కోసం 'ఆపర్చునిటీ కార్డు' పేరుతో ప్రత్యేక కార్డును ఆ దేశ ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. నైపుణ్యం కలిగిన ఉద్యోగార్థులు జర్మనీలో ఉంటూ ఉద్యోగం వెతుక్కునేందుకు వీలుగా జర్మనీ ప్రభుత్వం వచ్చే జూన్ నెల నుంచి ఈ కార్డు'ను జారీ చేయనుంది. విదేశీయులు తమ విదేశీ అర్హతల పూర్తి గుర్తింపును పొంది 'నైపుణ్యం కలిగిన కార్మికులు'గా పరిగణించబడే వారు ఎటువంటి ప్రత్యేక అవసరాలు లేకుండా ఈ ఆపర్చునిటీ కార్డును పొందవచ్చు. వారు శాశ్వత ఉద్యోగ ఒప్పందానికి సంబంధించిన రుజువును సమర్పించాల్సిన అవసరం లేదు.

అభ్యర్థులు జర్మనీలో ఉద్యోగాలు పొందడాన్ని ఆపర్చునిటీ కార్డ్ సులభతరం చేస్తుంది. ఇది దరఖాస్తుదారులను సుదీర్ఘ గుర్తింపు ప్రక్రియ లేకుండా జర్మనీలో పని చేయడానికి అనుమతిస్తుంది. ఇందు కోసం కనీసం రెండు సంవత్సరాల వృత్తిపరమైన శిక్షణ లేదా విశ్వవిద్యాలయ డిగ్రీ, అలాగే జర్మన్ లేదా ఇంగ్లిష్‌లో నైపుణ్యం అవసరం.ఆపర్చునిటీ కార్డ్‌లను అభ్యర్థుల అర్హతను బట్టి గరిష్టంగా ఒక సంవత్సరం వరకు వ్యవధితో జారీ చేస్తారు. ఈ కార్డు ఉన్నవారు జర్మనీలో ఉండి ఉద్యోగ ప్రయత్నాలు చేసుకోవచ్చు. వారానికి గరిష్టంగా 20 గంటల పాటు తాత్కాలిక ఉపాధిని చేపట్టవచ్చు. అక్కడ మంచి ఉద్యోగం దొరికి నివాస హోదా పొందలేని అభ్యర్థుల విషయంలో ఈ ఆపర్చునిటీ కార్డును మరో రెండు సంవత్సరాల పాటు పొడిగించుకునే అవకాశం ఉంది.

## మతిపోగొడుతున్న జీప్ రాంగ్లర్



అమెరికాకు చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ జీప్‌కు గ్లోబల్ మార్కెట్‌లో ప్రత్యేకమైన స్థానం ఉంది. జీప్ ఇప్పటికే పవర్ ఫుల్ ఎస్‌యూవీలను భారత్‌లో విడుదల చేసింది. తాజాగా కంపెనీ మరో కొత్త ఎస్‌యూవీ వెహికల్ జీప్ రాంగ్లర్‌ను తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. ఇది ఆఫ్ రోడింగ్ సెగ్మెంట్‌లో తీసుకొస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేసిన రాంగ్లర్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను కంపెనీ విడుదల చేయనుంది. ఏప్రిల్ 22న ఈ వెహికల్ భారత్ మార్కెట్‌లోకి రానుంది. ఈ జీప్ రాంగ్లర్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌లో కంపెనీ ఎలాంటి మార్పులు చేసిందో చూడండి.రాంగ్లర్ ఎస్‌యూవీ ఫేస్‌లిఫ్ట్ వేరియంట్ జీప్ ద్వారా రేపు దేశీయ రోడ్లపైకి రానుంది. జీప్ ఆఫ్‌రోడ్ ఎస్‌యూవీగా అందిస్తోంది. రాంగ్లర్ ఫేస్‌లిఫ్ట్‌లో ఇంటీరియర్, ఎక్స్టీరియర్ రెండింటిలోనూ కంపెనీ మార్పులు చేసింది. ఈ ఎస్‌యూవీలో కొత్త మెరుగైన 12.3-అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంటుంది. రాంగ్లర్‌లో కొత్త డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కూడా ఉండొచ్చు. దీనితో పాటు గ్రిల్, అల్లాయ్ వీల్స్, రూఫ్ రైల్‌ను కూడా ఎక్స్టీరియర్‌లో మార్చుకోవచ్చు. సేఫ్టీ పరంగా కూడా మరికొన్ని ఫీచర్లను అప్‌డేట్ చేసింది. 2024 జీప్ రాంగ్లర్ వెర్షన్‌లో కంపెనీ రెండు లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్ ఇస్తుంది. దీని కారణంగా ఎస్‌యూవీ 266 బిహెచ్‌పి పవర్, 400 న్యూటన్ మీటర్ల టార్క్‌ను విడుదల చేస్తుంది. దీనితో ఎనిమిది స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఇవ్వవచ్చు. ఎస్‌యూవీని ఫోర్ వీల్ డ్రైవ్‌తో తీసుకురావచ్చు. ఎస్‌యూవీలో డీజిల్ ఇంజన్ ఆప్షన్ కూడా ఉండొచ్చు. రాంగ్లర్ ఎస్‌యూవీని కంపెనీ రూబికాన్, అన్‌లిమిటెడ్ వేరియంట్‌లలో అందిస్తోంది. రెండు వేరియంట్‌లను ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌లో కూడా ఇవ్వవచ్చు. ప్రస్తుత వేరియంట్‌తో పోలిస్తే కొత్త వెర్షన్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 2 నుంచి 4 లక్షలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

## కేసీఆర్ ది చాణక్యరీతి

**వలసలకు అడ్డుకట్ట వేసే దిశగా కసరత్తు - రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మా మనసు మార్చుకోవడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించిన కేటీఆర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్:: ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మనసు మార్చుకున్నట్టు తెలుస్తోంది. రేవంత్ రెడ్డి తో వెయిట్ చేయనా ఎమ్మెల్యే మరోవైపు కేటీఆర్ తో కూడా కలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్నారు.సిట్టింగ్ చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ గెల్చుకోవాలని బీఆర్ ఎస్ అధినాయకత్వం రంగంలోకి దిగింది. ఈ స్థానం నుండి ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న బిసి వర్గానికి చెందిన సీనియర్ నేత కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను పార్లమెంటుకు పంపి ఆ వర్గాలకు ప్రత్యేకించి ముదిరాజ్ వర్గానికి గౌరవం ఇచ్చుకోవాలని పట్టుదలతో ఉన్నది. ఈ విషయంలో సీరియస్ గా బిసి అభ్యర్థి నినాదంతో ప్రచారంలో సానుకూలంగా దూసుకుపోతున్న దశలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారెందుకు సీఎం రేవంత్ రెడ్డి ని కలువడంతో కలకలం రేగింది. దీంతో వెంటనే రంగంలోకి దిగిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో పాటు పార్టీ ఎమ్మెల్యేలు గాంధీ, యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు రోహిత్ రెడ్డి, మహేష్ రెడ్డి, మెతుకు ఆనంద్ తో మాట్లాడి నష్టానివారణ చర్యలకు ఉపక్రమించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ లో చేరికపై అటు మీడియాలో వార్తలు జోరందుకున్న పరిస్థితుల్లో పార్టీ శ్రేణుల్లో గందరగోళం నెలకొనకుండా ఎంపిఅభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ సబితా రెడ్డితో ఉదయం భేటి అయ్యారు. బిసి అభ్యర్థి నినాదంతో ఎన్నికల్లో గెలుపు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ లోకి వెళ్ళకుండా ఆపాలని ఇరువురు నేతలు సమాలోచన చేశారు. చేవెళ్ల ఎంపీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ గెలుపును సవాల్ గా తీసుకున్న సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తో ఫోన్లో మాట్లాడి పార్టీ మారవద్దని, బిసి నినాదంతో బిసి అభ్యర్థి జ్ఞానేశ్వర్ ను పోటీకి దింపిన తాజా పరిస్థితుల్లో పార్టీని వీడితే ప్రజల్లోనూ తప్పుడు సంకేతాలు వెళతాయని సూచించినట్లు సమాచారం మరోవైపు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు కూడా అభిప్రాయ సేకరణలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మార్పుపై పూర్తిగా విముఖత చూపడం గమనార్హం. మరో వైపు నామినేషన్ల దశలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎపిసోడ్ ను బిఆరెస్ అధిష్టానం సిరియస్ గా తీసుకొని పార్టీకి నష్టం వాటిల్లకుండా వెంటనే అలెర్ట్ అయ్యింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాత్రి ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, సబితారెడ్డి, ఇతర చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ లోకి వెళతారని ప్రచారం జరిగిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా హాజరయ్యారు. ప్రజలు విశ్వశించి బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే గా గెలిపించాక అధికార పార్టీలో చేరితే రాజకీయ భవిష్యత్తుకు తీవ్ర నష్టం తప్పదని కేటీఆర్ ఎమ్మెల్యేలకు సూచించారని తెలిసింది. ప్రజల్లో ఉండి కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడి బిసి వర్గాలకు పెద్ద దిక్కుగా ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ను చేవెళ్ల ఎంపీగా గెలిపించుకునేందుకు సమనవయంతో పని చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వెంటనే అన్నిస్థాయిల పార్టీ కేడర్ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయాలని , ఈ దిశగా ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రూట్ మ్యాప్ రెడీ చేసుకోవలని సూచించారు. ఎట్టి పరిస్తితుల్లో జ్ఞానేశ్వర్ ను ఎంపీగా గెలిపించి చేవెళ్ల గడ్డపై మూడోసారి గులాబీ జెండాను ఎగురవేద్దాం.. అని కేటీఆర్ స్పష్టం చేశారు.



## శ్రీరాముడి పేరుతో ఓట్లు అడుగం: బండి సంజయ్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఓట్లు కోసం శ్రీరాముడి పేరు వాడుకోవడం లేదని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ స్పష్టం చేశారు. భక్తితో రాముడి పేరు వాడుకుంటున్నామన్నారు. బీఆర్ఎస్ వాళ్లు గుడిని మింగితే.. కాంగ్రెస్ వాళ్లు గుడి లోపలి లింగాన్ని మింగే రకమని ఆయన అభివర్ణించారు. ఆదివారం రాజన్న సిరిసిల్లలో పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల కోసం బీజేపీ పోరాడితే.. కాంగ్రెస్ వాళ్లకు ఓటు వేస్తారా ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని విమర్శించారు. రైతులకు నష్టపరిహారం కోసం పోరాటం చేశానని ఈ సందర్భంగా బండి సంజయ్ గుర్తు చేశారు. రైతులకు బోనస్, నష్టపరిహారం, మహిళలకు రూ. 2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని.. కానీ ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చలేదన్నారు. తాను దీక్ష చేస్తానని భయపడి, నేతన్నలకు రూ. 50 కోట్ల బకాయిలు విడుదల చేశారని చెప్పారు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్‌లాగే కాంగ్రెస్ పార్టీ కూడా వ్యవహరిస్తే వుట్టగతులు లేకుండా పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలోని మంత్రి, కేటీఆర్‌లు మంచి దోస్తులన్నారు. కేసీఆర్‌ను గద్దె దించింది బీజేపీనేనని ఈ సందర్భంగా సంజయ్ గుర్తు చేశారు.
లోక్ సభ ఎన్నికల వేళ.. ఏదో ఒక అంశాన్ని ప్రధాని మోదీ తెరపైకి తీసుకు వస్తారని.. ఆ క్రమంలో ఈ సారి అయోధ్యలో శ్రీరాముడి అంశాన్ని తెరపైకి తీసుకు వచ్చారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. అలాంటి వేళ.. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మరోవైపు.. తెలంగాణలోని మొత్తం 17 లోక్ సభ స్థానాలు ఉన్నాయి. వాటిని తమ ఖాతాలో వేసుకోవాలని.. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమదైన వ్యూహాలతో ముందుకు వెళ్తున్నాయి. మే 13న తెలుగు రాష్ట్రాల్లో లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది

# ఎన్నికల్లో గెలవలేని వారు రాజ్యసభకు వెళ్లారు

● టెక్ సిటీ బెంగళూరును ట్యాంకర్ సిటీగా మార్చారు. ● బెంగళూరు నీటి కరువుపై ప్రధాని మోదీ విసుర్లు
● దేశాన్ని అన్నిరంగాల్లో గ్లోబల్ హబ్ గా మారుస్తానని హామీ ● ఇండియా కూటమికి మాత్రం మోదీని తప్పించడమే లక్ష్యమని విమర్శ



జాలోర్ ... రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్ గెహ్లాట్ పోటీ చేస్తున్న జాలోర్ ఎంపీ స్థానంలో బీజేపీ అభ్యర్థి లుంబరం చౌదరి తరువున ప్రధాని మోదీ ఆదివారం ప్రచారం చేశారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలవలేని వారు, రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యులు అయ్యారు. అని అన్నారు. రాజస్థాన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీలను ప్రధాని మోదీ ప్రశ్నించారు. రాజస్థాన్ నుంచి ఒక దక్షిణాది నేతను కాంగ్రెస్ రాజ్యసభకు పంపింది. ఆయన ఎప్పుడూ రాజస్థాన్ గురించి మాట్లాడలేదు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ని కూడా రాజ్యసభకు పంపారు. మీరు ఆయనను రాజస్థాన్లో చూశారా..? మరి ఇప్పుడు ఎన్నికల్లో పోరాడి గెలవలేని వారిని రక్షించారు. రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వచ్చారు. అని సోనియాగాంధీ పేరు చెప్పకుండా విమర్శలు గుప్పించారు.
దేశంలో ఇప్పటికే 5జీ అందుబాటులోకి తెచ్చామని, త్వరలోనే 6జీ తీసుకొస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. ఇది మోదీ గ్యారంటీ అని చెప్పారు. దేశానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తీసుకొస్తామని మోదీ హామీ ఇస్తుంటే ప్రతిపక్షాల కూటమి మాత్రం మోదీని తొలగిస్తామని చెబుతోందని, చంద్రయాన్ ద్వారా ప్రపంచ దేశాల ముందు భారతీయులు గర్వించేలా చేస్తానని మోదీ హామీ ఇస్తుంటే.. ఇండియా కూటమి నేతలు మాత్రం మోదీని తొలగిస్తామని హామీ ఇస్తున్నారని విమర్శించారు.
కాంగ్రెస్ చేసిన పాపాలకు దేశం ఆ పార్టీని శిక్షిస్తోందని, ఒకప్పుడు 400 సీట్లు గెలుచుకున్న ఆ పార్టీ, ఈ లోక్సభ ఎన్నికల్లో కనీసం 300 స్థానాల్లో పోటీ చేయలేకపోయిందని పీఎం మోదీ అన్నారు. మొదటి దశ ఓటింగ్లో రాజస్థాన్లో సగం మంది ప్రజలు కాంగ్రెస్ని శాసించారు, దేశభక్తి నిండిన రాజస్థాన్ ప్రజలకు కాంగ్రెస్ ఎప్పుడూ దేశాన్ని శక్తివంతం చేయదనే విషయం తెలుసని ఆయన అన్నారు. జలోల్ జిల్లాలో జరిగి ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2014కి ముందు ఉన్న పరిస్థితులు మళ్లీ రావాలని దేశం కోరుకోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఆశ్రిత పక్షపాతం, అవినీతి చెదపురుగులను వ్యాప్తి చేయడం ద్వారా దేశాన్ని భ్రష్టపట్టించిదని, ఈ రోజు దేశ ప్రజలు కాంగ్రెస్పై కోపంతో ఉన్నారని, ఆ పార్టీ చేసిన పాపాలకు శిక్ష అనుభవిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుత పరిస్థితికి కాంగ్రెస్ పార్టీనే కారణమని ఆపార్టీ ఇప్పుడు 543 సీట్లలో 300 సీట్లకు సైతం పోటీ చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు.
మరోవైపు లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెంగళూరులో జరిగిన ర్యాలీలో మోదీ మాట్లాడుతూ.. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతూ అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలపాలని మోదీ కష్టపడుతున్నాడని చెప్పారు. అయితే, ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలు మాత్రం మోదీని తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. టెక్ సిటీని ట్యాంకర్ సిటీగా మార్చిన ఘనత కాంగ్రెస్ సర్కారుకే దక్కుతుందని బెంగళూరు నీటి కటకటపై ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు.
ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కర్ణాటకను యాంటీ ఇన్వెస్టిమెంట్, యాంటీ ఎంట్రప్రెన్యూర్ షిప్, యాంటీ ప్రైవేట్ సెక్టార్, యాంటీ టాక్స్ పేయర్, యాంటీ వెల్త్ క్రియేటర్ గా కాంగ్రెస్ సర్కారు తీర్చిదిద్దిందని విమర్శించారు. అయితే, మోదీ మాత్రం దేశాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా, ఫార్మా హబ్ గా, ఎలక్ట్రానిక్స్ హబ్ గా, ఎలక్ట్రికల్ వెహికల్ హబ్ గా, గ్లోబల్ ఇన్నొవేషన్ హబ్ గా తీర్చిదిద్దాలని, తద్వారా ఇండియాను గ్లోబల్ ఎకానమీ హబ్ గా మార్చాలని కష్టపడుతున్నాడని వివరించారు. కర్ణాటక రాష్ట్ర ప్రజల కలలను సాకారం చేసేందుకు జనతాదళ్ సెక్యులర్ (జేడీయూ), బీజేపీ కలిసి పనిచేస్తాయని మోదీ చెప్పారు. మీ కలలను సాకారం చేస్తామని నేను గ్యారంటీ ఇస్తున్నా.. నా జీవితాన్ని మీకోసం, దేశం కోసమే అంకితం చేశా అంటూ మోదీ కర్ణాటక ప్రజలకు హామీ ఇచ్చారు. అయితే, ఈ విమర్శలను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తిప్పికొట్టారు. వరదలు, కరువుతో కర్ణాటక ఇబ్బందిపడుతుంటే ప్రధాని మోదీ ఎక్కడున్నారని ప్రశ్నించారు.

# 24 నుంచి కెసిఆర్ బస్సు యాత్ర

## మిర్యాలగూడలో ప్రారంభం-సిద్దిపేటలో ముగింపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 24న మిర్యాలగూడ నుంచి యాత్ర మొదలుపెట్టి వచ్చే నెల పదో తేదీన సిద్దిపేట బహిరంగసభతో ముగించనున్నారు. ఉదయం పూట రైతాంగ సమస్యల మీద క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల కష్టనష్టాలు తెలుసుకోనున్న కేసీఆర్ సాయంత్రం వేళ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ముఖ్యమైన మూడు నుంచి నాలుగు ప్రాంతాలను ఎంపిక చేసుకొని రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. లోక్సభ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయనున్న భారత్ రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ బుధవారం నుంచి రోడ్ షోలు ప్రారంభించనున్నారు. ఇప్పటికే కరీంనగర్, చేవెళ్ల, మెదక్ బహిరంగ సభల్లో పాల్గొన్న ఆయన ఈ నెల 24 వ తేదీన మిర్యాలగూడ నుంచి బస్సు యాత్ర చేపట్టనున్నారు. లోక్సభ నియోజకవర్గాల వారీగా రోడ్ షోలు ఉంటాయి. ఒక్కో నియోజకవర్గంలో మూడు, నాలుగు ప్రాంతాల్లో రోడ్ షో నిర్వహిస్తారు. మే 10న సిద్దిపేటలో ఈ యాత్ర ముగుస్తుంది.
ఈ నెల 24న మిర్యాలగూడ, సూర్యాపేటలో కేసీఆర్ రోడ్ షో,25న భువనగిరి,26న మహబూబ్నగర్, 27న నాగర్కర్నూల్, 28న వరంగల్, 29న ఖమ్మం, 30న తల్లాడ, కొత్తగూడెం,మే 1న మహబూబాబాద్,2న జమ్మికుంట 3న రామగుండం,4న మంచిర్యాల,5న జగిత్యాల,6న నిజామాబాద్, 7న కామారెడ్డి, మెదక్,8న నర్సాపూర్, పటాన్చెరు 9న కరీంనగర్,10న సిరిసిల్ల, సిద్దిపేట లలో జరిగే సభలలో పాల్గొంటారు.
రోడ్ షోలలో భాగంగా ఉదయం పూట రైతాంగ సమస్యల మీద క్షేత్రస్థాయిలో పర్యటించి ఎండిన పంట పొలాలు, ధాన్యం కల్లాలను కేసీఆర్ సందర్శించనున్నారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శిస్తూ, వారి కష్టనష్టాలకు తెలుసుకోనున్నారు. సాయంత్రం పూట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ముఖ్యమైన మూడు నుంచి నాలుగు ప్రాంతాలను ఎంపిక చేసుకొని కేసీఆర్ రోడ్ షోలు జరగనున్నాయి. ముఖ్యమైన కేంద్రాల్లో బహిరంగ సభను కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇలా బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా కేసీఆర్ విస్తృత ప్రచారం సాగించనున్నారు. ప్రజల వద్దకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుంటూ తమకు ఓటు వేస్తే పార్లమెంటులో రాష్ట్రం కోసం గళం ఎత్తుతామని చెప్పనున్నారు. అలాగే ఈ రోడ్ షోలలో ముఖ్యంగా కేసీఆర్ తమ ప్రభుత్వ హయాంలో ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించనున్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఇటీవలే ఓ సభలో పాల్గొన్న కెసిఆర్, ఇక ఉద్యమం నాటి కేసీఆర్ను ప్రజలు చూడబోతున్నారని చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేసీఆర్ బస్సు యాత్రలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# పంద్రాగస్టులోపు పక్కాగా రుణమాఫీ

● హామీల అమలులో వెనకంజ వేయం ● ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు
● కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ రైతులకు పలు హామీలు ఇచ్చింది. ఇందులో రైతు భరోసా కింద ఏడాదికి రూ.15 వేలు అందించడం. వరికి బోనస్ గా రూ.500 చెల్లించడం. అలాగే రూ.2 లక్షల రుణ మాఫీ చేయడం. అయితే కాంగ్రెస్ ఇప్పటి వరకు ఇందులో ఏ ఒక్కటి అమలు చేయాలేదు. ఈ హామీలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాలో ఆదివారం పర్యటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వచ్చే ఏడాది నుంచి వరికి రూ.500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించారు.
అంతే కాకుండా రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఆగస్ట్ 15 లోవు రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రూ.2 లక్షల రుణ మాఫీ ఏక మొత్తంలో చేయనున్నారు. అయితే ఇంత డబ్బు ప్రభుత్వం వద్ద లేదు. దీంతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆ దిశగా చర్యలు కూడా చేపట్టింది. కార్పొరేషన్ కు బ్యాంకు నుంచి రుణాలు తీసుకొచ్చి రైతు రుణ మాఫీ చేయాలని యోచిస్తోంది. ఇందు కోసం బ్యాంకర్లతో చర్చలు జరువుతోంది.
బ్యాంకుల నుంచి తీసుకొచ్చిన అప్పులకు ప్రభుత్వం నెలనెలా తిరిగి చెల్లించనుంది. ఇందుకు కోసం స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల శాఖ నుంచే వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని ఉపయోగించనుంది. రాష్ట్రంలో రైతు రుణాలు తీసుకున్న దాదావు 30 లక్షల మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో రూ.30 రుణం తీసుకున్న వారు ఉన్నారు. రూ.2 లక్షలు రుణం తీసుకున్న వారు ఉన్నారు. అంతకంటే ఎక్కువ రుణం తీసుకున్న వారు ఉన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం రూ.2 లక్షల వరకే మాఫీ చేయనుంది.
రుణ మాఫీ కోసం ప్రభుత్వానికి రూ.32 కోట్లు అవసరం అయ్యే అవకాశం ఉంది. ఈ మొత్తాన్ని బ్యాంకుల నుంచి రుణాలు రూపంలో తీసుకోవాలని భావిస్తోంది. అందుకే కార్పొరేషన్ ఏర్పాటు దిశగా సన్నాహాలు చేస్తోంది. రైతు రుణ మాఫీ అనేది ఎప్పటి నుంచే పనికొచ్చే హామీగా ఉంది. బీఆర్ఎస్ రెండు సార్లు అధికారంలోకి వచ్చినప్పుడు రుణ మాఫీ చేసింది. అయితే ఈసారి రుణ మాఫీ హామీ ఇవ్వకపోవడంతో ఓటమి పాలయింది అనే విమర్శలు ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రాధాన్యతను సంతరించుకుంది. వాస్తవానికి రుణమాఫీని అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఆయన ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. ఈ లోవు పాలనపరమైన ఆర్థికపరమైన ఇబ్బందులతో జాప్యం జరిగింది. అంతేకాకుండా అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్లమెంటు ఎన్నికలు కూడా వరుసగా రావడంతో రుణమాఫీకి అడ్డంకులు ఎదురయ్యాయి అని ముఖ్యమంత్రి చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రుణమాఫీ అమలుకు సంబంధించి తాము వెనకడుగు వేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు వారి మాటలను



నమ్మవద్దు అని ప్రజలకు పిలువునిచ్చారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఓవైసీ బ్రదర్స్ ఆటలు సాగవు : మాధవీలత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పాతబస్తీలో ఇప్పటి నుంచి ఒవైసీ బ్రదర్స్ చట్టవ్యతిరేక ఆటలు సాగనివ్వనని బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత హెచ్చరించారు. ఆదివారం ఐఎస్‌సదన్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైనార్టీలకు ఒవైసీ చేసిన న్యాయం ఏమిలేదని, కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటూ పబ్బం గడువుతున్నారని విమర్శించారు. ఈ సారి హైదరాబాద్ కోటను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరేందర్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, నేతలు మన్నె శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. వినయ్‌నగర్ విజయ వినాయక ఆలయంలో ఎంపీ అభ్యర్థి మాధవీ లత ప్రత్యేక పూజలు నిర్వహించే సమయంలో కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి సెక్యూరిటీ సిబ్బంది నెట్టివేయడం ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకులు సెక్యూరిటీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. మాధవీలత జోక్యం చేసుకుని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## 24న తెలంగాణ ఇంటర్ ఫలితాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలు ఈ నెల 24న విడుదల కానున్నాయి. ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రథమ, ద్వితీయ ఏడాది పరీక్ష ఫలితాలను ఇంటర్ బోర్డు ఒకేసారి వెల్లడించనుంది. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు ఇంటర్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహించింది. ఈ పరీక్షలకు దాదావు 10 లక్షల మంది హాజరయ్యారు. మార్చి 10 నుంచి ఈ నెల 10 వరకు మూల్యాంకనాన్ని పూర్తి చేశారు. గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం 15 రోజుల ముందుగానే ఫలితాలు ప్రకటించనున్నారు. మార్కుల నమోదులో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. ఈ నెల మొదటి వారంలో ఓఎంఆర్ షీట్ల డీ కోడింగ్ చేశారు. మార్కులు ఆన్లైన్లో నమోదు చేసిన తర్వాత అన్ని విధాలా పరిశీలన చేశారు

# కేసీఆర్ అంటేనే ఆర్భాటం, ఆరంభం, అంతం




▶▶ ప్రజల్ని కాపాడాల్సిన సీఎం కన్నీరు పెట్టుకుంటే ఎలా ? ▶▶ సీఎం రేవంత్ కు సవాల్ ప్రతి సవాల్ విసిరిన బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ▶▶ రింగ్ రోడ్డు ను అష్టవంకర్లు తిప్పిన వ్యక్తీ వెంకట్రామి రెడ్డి ▶▶ ప్రతి వంక వద్ద రాజపుష్పకు భూములు ఎక్కడివి ? ▶▶ మెదక్ జిల్లా కు వెంకట్రాం రెడ్డికి ఏం సంబంధం ▶▶ 2015 లో ఓటు కి నోటు కేసు వస్తె 2024 వరకు రేవంత్ ను కాపాడింది ఎవరు? ▶▶ పఠాన్ చెరువు లో కాంగ్రెస్ వ్యక్తిని ఒడగొట్టిన వ్యక్తికి మెదక్ అభ్యర్థి గా కాంగ్రెస్ ప్రకటించింది ▶▶ ఇంటింటికి ఓట్లు పంచి నన్ను ఓడించింది హరీష్ రావు కొత్త ప్రభాకర్ రెడ్డి
▶▶ డబ్బు పంచలేదని వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రమాణం చేద్దామా హరీష్ నేను సిద్ధం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో క్రాస్ టాక్ విత్ రఘునందన్ రావు ఆదిత్య పార్క్ హోటల్ లో టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోబీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు పాల్గొని జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. మాజీ డిసిపి రాధాకిషన్ వాగ్మూలంలో వెంకట్రామిరెడ్డి కంపెనీ రాజ్ వుష్ప నుంచి ఎన్నికలకు డబ్బులు పంపించాం అని వెల్లడించిన
వెంకట్రామిరెడ్డి రాజ్ వుష్ప మీద రేవంత్ సర్కార్ఎందుకు చర్యలు లేవు ఆలోచించండని .రింగ్ రోడ్డు ను అష్టవంకర్లు తిప్పిన వ్యక్తీ వెంకట్రామి రెడ్డి కి ప్రతి వంక దగ్గర భూములు ఎక్కడివన్నారు. వెంకట్రాంరెడ్డి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడని అందుకే ఆయనపై చర్యలు ఉండవన్నారు.
కాంగ్రెస్ కి బీ అర్ ఎస్ తో సంబంధాలు లేకుంటే వెంకట్రామిరెడ్డి పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలన్నారు. 2015 లో ఓటు కి నోటు కేసు వస్తె 2024 వరకు రేవంత్ ను కాపాడింది ఎవరు?రేవంత్ ను దేవుడు కూడా కాపాడలేదు అన్న కేసీఆర్ ఎందుకు ముందడుగు వేయలేదు సమాధానం చెప్పాలన్నారు. రెండు కుటుంబాల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి కాబట్టే వెంకట్రామిరెడ్డి, కవితను అరెస్ట్ చేయట్లేదని మెదక్ కి వెంకట్రామిరెడ్డి కి ఏం సంబంధం ? ఏమిటో చెప్పా లన్నారు ఆయనేందుకు మెదక్ ప్రజలు భరించాలని పోరాటాల గడ్డ మీద ఒక్క ఉద్యమకారుడు మెదక్ ఎంపీ టిఆర్ఎస్ అభ్యర్థిగా కేసిఆర్ కు దొరకలేదా! అని ప్రశ్నించారు. ఇంటింటికి నోట్లు పంచి నన్ను దుబ్బాక లో హరీష్ , ప్రభాకర్ రెడ్డి ఒడగొట్టాని డబ్బులు పంచలేదని దుబ్బాక వేంకటేశ్వర స్వామి గుడి మీద ఒట్టేస్తారా? నేను సిద్ధమంటూ హరీష్ రావుకు కొత్త ప్రభాకర్ రెడ్డి సవాల్ విసిరారు. విద్యాసంస్థలలో పూర్వ వైభవం తీసుకొస్తామని తక్షశిల నలంద విశ్వవిద్యాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చి అన్నని ద్రాక్షగా ఉన్న విద్య లో అందరి హక్కుగా మారుస్తామన్నారు. కేసిఆర్ కి రేవంత్ పెద్ద తేడా ఏమీ కనపడట్లేదు, బీజేపీ కి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా మాట్లాడే రేవంత్ కి మాకు ఎలా సంబంధం ఉంటాదన్నారు ఆయన ఎడమ, కుడి పక్కన కూర్చున్న వాళ్లే ఆయన కుర్చీ లాక్కుంటారు తప్ప ఇంకొక్కరు లాక్కునే పరిస్థితి లేదని ఆయన ఐదేళ్లు సీఎం గా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు..సీఎం రేవంత్ మెదక్ లో ఏదంటే అదే మాట్లాడి వెళ్ళారని ఆయన ఒక సీఎంల కాకుండా మాట్లాడడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. ఆయన ఒక గడియల ద్వారా ఈయన ఒక గడియలు దొర అని మాట్లాడుతున్నాడని నా ఇల్లు గడిని ఆయన ఎవరు పేరు చెప్తే వారికి రిజిస్ట్రేషన్ చేపించడానికి సిద్ధంగా ఉన్నానంటూ సవాల్ విసిరారు. దుబ్బాక అభివృద్ధి కోసం సీఎం రేవంత్ వస్తానంటే బస్సు చార్జీలు తానే భరిస్తానని అభివృద్ధిపై బుక్కు రెడీగా ఉందని ఏ సమయానికైనా మీడియాతో రావాలంటూ సవాల్ విసిరారు. ఎమ్మెల్యేగా దుబ్బాక కి ఏమి చేశానో ఒక వుస్తకం తయారు చేసి.. మా నియోజక వర్గంలో 75 వేల మందికి పంపిణీ చేశానని రేవంత్ రెడ్డిసిఎం ఎప్పుడూ వచ్చిన సరే ..మా గడిని మీకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తాను అన్నారు దుబ్బాక అభివృద్ధి పై మీరెప్పుడు వచ్చిన నేను రెఢీ ఉన్నానని సమయం చెప్పాలన్నారు.
నేతలు ఇటు నుంచి అటు వెళ్లే బదులు అటు నుంచి ఇటు వస్తే పరిస్థితి ఎంటి ?
కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు ఏబీవీపీ పూర్వజాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ మురళీ మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి ఐఎఫ్ డబ్లుజే జాతీయ ఉపాధ్యక్షులు పెద్దవురం నరసింహ వర్కింగ్ కమిటీ మెంబర్ కపిలవాయి రవీందర్ టీజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి కృష్ణ టీజేయు రాష్ట్ర కార్యదర్శి కనకా రెడ్డి సహాయ కార్యదర్శి బాబురావు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు సిద్ధల రవి గ్రేటర్ మహబూబాబాద్ కన్వీనర్ సతీష్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ వేముల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

▶▶ మోడీ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్లు నిధులు
▶▶ ప్రపంచమే మోడీ వైపు చూస్తుంది
▶▶ క్రిస్టియన్ ముస్లింలు సైతం బిజెపికి ఓట్లు వేయాలి
▶▶ రెండు సీట్ల నుండి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో అధికారంలోకి బిజెపి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో మోడీ మూడోసారి ప్రధాని కావడం ఖాయమని బిజెపి మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కాంక్షిస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ మాట్లాడుతూ 1982లో రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ రెండుసార్లు అధికారాన్ని కైవసం చేసుకుని దేశంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. మన దేశ ప్రజలు ప్రపంచం వైవు చూస్తుంటే ప్రపంచమంతా మోడీ వైవు చూస్తుందని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో రెండవ స్థాయిలో నిలిపిన ఘనత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కిందన్నారు. త్రిబుల్ తలాఖ్, కాశ్మీర్ కు రాష్ట్ర హోదా, మహిళా బిల్లు ఆమోదం లాంటి ప్రయోగాత్మక నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజాస్వామ్య చరిత్రలో కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి లక్షలాది కోట్ల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి చేసిన ఘనత ఇండియా ప్రభుత్వానిదేనన్నారు. కరోనా లాంటి కష్ట కాలంలో ప్రజలను ఆదుకొని నిరుపేదలకు ఇప్పటికీ కోట్లాదిమందికి ఉచితంగా రేషన్ బియ్యం అందజేసి నిరుపేదల ఆకలిని తీర్చిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని దేనన్నారు. ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీలు సైతం భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా చిన్నమనేని స్రవంతి విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యామ్నాయాల వైపు- సర్కారు చూపు

▶▶ అడుగంటిన భూగర్భ జలాలతో ప్రభుత్వం సతమతం ▶▶ చుక్కల నటిన ట్యాంకర్ల రేట్లు ▶▶ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో నాగార్జున సాగర్ ,అక్కంపల్లి ,ఉస్మాన్ సాగర్ ,సింగూరు వంటి వనరులపై దృష్టి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్రంలో మరియు హైదరాబాదు రాజధాని లో తాగునీటి కొరత నివారణకు అధికార యంత్రాంగం నడుం బిగించింది. యుద్ధ ప్రాతిపదికన చర్యలకు ఉపక్రమించింది. నీటి సమస్యపై ఇక్కడికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారి యంత్రాంగానికి నిర్దిష్టమైన చర్యలకు ఆదేశించడం జరిగింది. ఆ దిశగానే చర్యలు ప్రారంభమయ్యాయి.
తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. మరోవైపు భూగర్భ జలాలు అడుగట్టుతున్నాయి. అటు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీరు రోజు రోజుకి తగ్గిపోతోంది. దీంతో చాలా చోట్ల నీటి కొరత ఏర్పడింది. ముఖ్యంగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రంగా ఉంది. శివారు ప్రాంతాల్లోనే కాదు.. సిటీలో కూడా నీటి సమస్యలు ఉన్నాయి. చాలా మంది నీరు లేకు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదే సమయంలో ట్యాంకర్ల ధరలు భారీగా పెరిగి పోయాయి. ఒక్కప్పుడు ట్యాంకర్ కు రూ.500 తీసుకునే వారు ఇప్పుడు రూ. 1000 నుంచి రూ.1400 వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్ జలమండలి కూడా నీటి కొరత రాకుండా చర్యలు తీసుకొంటోంది. హైదరాబాద్ కు నాగార్జున సాగర్ నుంచి రోజుకు 270 మిలియన్ గ్యాలన్స్ ఫర్ డే సరఫరా చేస్తున్నారు. ఈ నీటిని మొదటగా.. అక్కంపల్లి రిజర్వాయర్ కు తరలిస్తారు.. అక్కడి నుంచి కొదండాపూర్ నీటి శుద్ధి కేంద్రానికి తరలిస్తారు. అక్కడి నుంచి సిటీకి వాటరు వస్తాయి. నాగార్జునసాగర్ నీటి మట్టం తగ్గడంతో అధికారులు నీరు ఉన్న చోట పంపింగ్ చేయాలని నిర్ణయించారు. వుట్టంగండి వద్ద పంపింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్ అటు ఎల్లంపల్లి నుంచి కూడా నీరు వస్తోంది. అంతేకాకుండా మంజీరా, సింగూరు, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి కూడా హైదరాబాద్ కు నీరు వస్తోంది. అంత కలిపి రోజుకు 500 మిలియన్ గ్యాలన్స్ ఫర్ డే సరఫరా అవుతోంది. ఇందులో నాగార్జునసాగర్ నుంచి అధిక మొత్తంలో సిటీకి నీరు సరఫరా అవుతోంది. అటు ఎల్లంపల్లిలో కూడా నీటి నిల్వ తగ్గుతోంది. దీంతో మే 15 నుంచి అత్యవసర పంపింగ్ ప్రారంభించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి హైదరాబాద్ అవసరానికి నీరు సరిపోతుందని అధికారులు చెబుతున్నారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరు రిజర్వాయర్లలో నీరు ఉందని అక్కడి నుంచి నీటి సరఫరా పెంచుతామని అధికారులు చెబుతున్నారు. జూన్ఆఖరు నాటికి హైదరాబాద్ కు నీటి సమస్య రాకపోవచ్చని అంచనా వేస్తున్నారు. జూన్ లో వర్షాలు కురిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని భావిస్తున్నారు.

సూర్య
కలర్స్
LIFE IS A RAINBOW
features@suryaa.com
సూర్య
విజయవాడ
సోమవారం
22 ఏప్రిల్ 2024




# ఏపి రాజకీయాలలో పొత్తులు - పై ఎత్తులు

## ఎట్టకేలకు ఎన్‌డిఏ అభ్యర్థుల ఖరారు

## మేమంతా సిద్ధం పేరుతో దూసుకు వెళ్తున్న జగన్

## ప్రచారం జోరు పెంచిన చంద్రబాబు - పవన్

**ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఎన్నికలు మాత్రం దేశ వ్యాప్తంగానే కాదు.. విదేశాల్లోనూ బెట్టింగులకు పాల్పడుతున్నారనే సమాచారం అందుతోంది. 2019 ఎన్నికల్లో 151సీట్ల అత్యధిక స్థానాలు సంపాధించుకొని తెలుగుదేశంపార్టీని ఓడించి అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్సార్‌సీపీ పార్టీ ఈ సారి కూడా తిరిగి అధికారాన్ని అందిపుచ్చుకోవాలని తీవ్రంగా కృషి చేస్తోంది. ఇందుకోసం వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్రను కొనసాగిస్తూ... తనదైన శైలిలో టీడీపీ పై విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు ఉమ్మడిగా ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేపథ్యంలో ఫలితాలపై భారీ స్థాయిలో బెట్టింగురాయుళ్లు ఉరకలు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.**

టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ సంయుక్తంగా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. వారు పర్యటిస్తున్న ప్రాంతాల్లోని ప్రజల స్థితిగతులను, అక్కడి పరిస్థితులపై ప్రజల నుండి సమాధానాలు చెప్పిస్తూ... అధికారపార్టీపై నిప్పులు చెరుగుతున్నారు. అంతే వేగంగా మరుసటి రోజు తన బస్సుయాత్రలో భాగంగా సిద్ధం సభల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షపార్టీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల వేడి నువ్వా.. నేనా.. అన్నట్టుగా సాగుతోంది. వైనాట్ 175 అంటూ వైఎస్సార్‌సీపీ తన నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లుందుకు పాటుబడుతోంది. 25 ఎంపీ స్థానాలకు 25 ఎంపీ స్థానాలు సాధించాలన్న పట్టుదలతో తన పంథాను కొనసాగిస్తోంది. ఇందుకోసం ఎన్నికల షెడ్యూల్ వెలువడక మందే... ఆరు నెలల నుండే 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ముఖ్యమంత్రి జగన్ ఎంపిక చేయడం... అసమ్మతి గళం విప్పిన నేతలతో ఒకటి రెండుసార్లు చర్చించడం... వినకపోతే.. మీ ఇష్టం అన్నట్లుగా తెగేచి చెప్పడంతో వారు ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలో చేరి పోటీకి దిగుతుండటం ఇక్కడ చెప్పుకోతగిన విషయం.

## జతకట్టి బరిలోకి

ఏపీ ఎన్నికల్లో టీడీపీ జనసేన జతకట్టి బరిలోకి నిలబడాలని నిర్ణయించుకున్నాయి. అంతకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబును స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ అధికారులు అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో చంద్రబాబుతో భేటీ అయిన జనసేనాధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ టీడీపీ, జనసేన కలిసే 2024 ఎన్నికల్లో పోటీ చేస్తాయని తేల్చి చెప్పారు. అయితే ఎంతో కాలంగా ఆంధ్రప్రదేశ్‌లో జనసేన-బీజేపీ ఇద్దరూ కలిసే ఉండటంతో టీడీపీతో కలిసి పోటీ చేయాలా..? వద్దా అనే అంశాన్ని ఢిల్లీ స్థాయిలో నిర్ణయించాల్సి రావడంతో ఇక్కడ ఎంతో జాప్యం జరిగింది. మరోవైపు అధికారి వైఎస్సార్‌సీపీ ఆరు నెలల ముందు నుండీ అభ్యర్థులను ప్రకటించడంతో... బీజేపీ టీడీపీల పొత్తు విషయం తేల్చడానికి నెలల పాటు కాలయాపన జరిగడంతో ప్రతిపక్షపార్టీలకు చెందిన అభ్యర్థులు అయోమయపరిస్థితుల్లో ఉండిపోయారు. . టిడిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సెప్టెంబర్‌లో అరెస్టు అయినప్పటి నుండీ పొత్తకు సంబంధించిన చర్చలు ప్రారంభమయ్యాయి. అవినీతి కేసు. అరెస్టను రాజకీయ ప్రతీకార చర్యగా అభివర్ణిస్తూ జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. మూడు పార్టీల కూటమిని ప్రకటించిన చంద్రబాబునాయుడు, ఇది ఆంధ్రప్రదేశ్దే, దేశానికి సేవ చేయడానికి కట్టుబడి ఉన్న భాగస్వామ్యమని ప్రకటించారు.



### సినిమా హీరోలంటే జగన్‌కు కుళ్లు..

లక్షలాది మంది అభిమానులు ఉన్న సినిమా హీరోలంటే సీఎం జగన్‌కు కుళ్లు అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. అందరు సినీ హీరోల అభిమానులు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా చాలా మంది నటులు ఇతర పార్టీల్లో ఉన్నారు. ఆయన్ను రాజకీయంగా విమర్శించే వారు. కానీ, ఎప్పుడూ కూడా ఎన్టీఆర్.. వారిని ఇబ్బంది పెట్టలేదు. అదీ.. ఆయన సంస్కారం. తెలుగుదేశం పార్టీతో గతంలో వ్యక్తిగతంగా విభేదాలున్నప్పటికీ నా సినిమాలను ఎప్పుడూ ఆపలేదు.సినిమా టికెట్ల ధరల విషయమై సీఎం జగన్‌తో మాట్లాడేందుకు చిరంజీవి, ప్రభాస్, మహేశ్ వెళితే వారిని అగౌరవపర్చారు. ఇంటి బయట ఎక్కడో వాహనాలు ఆపేసి.. నడిపించారు. ప్రైవేటు మీటింగ్ జరుగుతుంటే.. శాడిస్టిక్‌గా సీక్రెట్ కెమెరాలు, మైక్‌లు పెట్టారు. చిరంజీవి అందరి తరఫున మాట్లాడితే.. ఆ వీడియోలను బయటకు రిలీజ్ చేసి అగౌరవపరి చారు. లక్షలాది మంది అభిమానులు గుండెల్లో పెట్టుకునే హీరోలంటే జగన్‌కు కుళ్లు. కలుగులో ఎలుక లాంటి జగన్.. అది తట్టుకోలేరు. సినిమా టికెట్ల ధరలు పెంచాలంటే చిరంజీవికి, హీరోలకి సంబంధం లేదు. అందుకోసం నిర్మాతల మండలి, ట్రేడ్ బాడీ ఉంది. అని పవన్ అన్నారు.

## మూడు పార్టీల వ్యూహాత్మక మద్దతు ఎలా ఉండబోతోంది...?!

అయితే, కొన్నాళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పార్టీల వ్యూహాత్మక మద్దతును బీజేపీ పొందింది. కొన్నాళ్లుగా, టీడీపీ, వైఎస్సార్‌సీపీ రెండూ పార్లమెంట్‌లో బీజేపీకి మద్దతివ్వడంతో ఫెడరలిజం స్ఫూర్తి వెనక్కు తగ్గింది. ఎన్‌డీయే నుండి బయటకు వచ్చినప్పటికీ, టిడిపి తన రెండవ టర్మ్‌లో ఎక్కువ కాలం బిజెపిపై ఎలాంటి విమర్శనాస్త్రాలు చేయకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. ఫిబ్రవరిలో మధ్యంతర బడ్జెట్ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక హెూదాను ప్రస్తావిస్తూ, దానిని మంజూరు చేయడంలో కేంద్రం విఫలమైందని ఉన్నట్టుండి

### విమర్శలను ఎక్కుపెడుతున్న సీఎం జగన్

కాకినాడలో మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్యాకేజి స్టార్ కు రాష్ట్రం అంటే ఎంతో చులకన అని, జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ వెళ్లిపోతాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని హెూల్ సేల్ గా దోచుకునేందుకు, దోచుకున్నది పంచుకునేందుకు చంద్రబాబు రాజకీయాలు చేస్తుంటే, కులాన్ని హెూల్ సేల్ గా బాబుకు అమ్మేయగలనన్న భ్రమతో ప్యాకేజి స్టార్ రాజకీయం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. ఈ ప్యాకేజి స్టార్ కు మన రాష్ట్రం అంటే ఎంతో చులకన అని... జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ వెళ్లిపోయేంత చులకన అని వ్యాఖ్యానించారు. "ఇంతకు ముందు ఈ ప్యాకేజి స్టార్ కు పాలకొల్లు, భీమవరం, గాజువాక మూడయ్యాయి. ఇప్పుడు పిఠాపురం నాలుగోది. ఈ ప్రాంతం ప్రేమ ఉండదు, ఈ మ్యారేజి స్టార్ కు ఏ భార్య మీదైనా ఎలాంటి ప్రేమ ఉండదు. పెళ్లిళ్లే కాదు, ఇప్పుడు నియోజకవర్గాలు కూడా నాలుగయ్యాయి. పెళ్లికి పిఠాపురం వెళుతూ వెనుకటికి ఒకడు పిల్లిని చంకలో పెట్టుకుని వెళ్లాడన్నది సామెత ఇప్పుడు మనకు గుర్తుకు వస్తుందని ఎద్దేవా చేశారు. ఆ పిల్లిని చంకలో పెట్టుకున్నది చంద్రబాబు అని, ఆ పిల్లిని పిఠాపురంలో వదిలాడని ఇప్పుడర్థమైంది. ఇదీ గాజు గ్లాసు పార్టీ పరిస్థితి. ఈ గ్లాసుతో గటగటా తాగేది బాబు... దాన్ని తోమి, తుడిచి బాబుకు అందించేది మాత్రం ఈ ప్యాకేజి స్టార్. ఇక ఈ కూటమిలో వదినమ్మ గురించి మాట్లాడదామా.. ? బాబు చేరమంటే ఈ వదినమ్మ కాంగ్రెస్ లో చేరింది. ఇదే బాబు బీజేపీకి ట్రాన్స్ ఫర్ ఆర్డర్ ఇచ్చిన వెంటనే బీజేపీలో చేరింది. బాబు పొడవమంటే సొంత తండ్రినే వెన్నుపోటు పొడిచేసింది. 30 ఏళ్లుగా ఏ పార్టీలో ఉన్నా బాబు కోవర్టుగా ఇదే పనిలో ఉంది. బీజేపీలో ఉన్నా బాబు ఎవరికి సీటు ఇవ్వమంటే వారికి ఇస్తుంది" అంటూ పురందేశ్వరిపైనా విమర్శనాస్త్రాలు సంధించారు. మీకు లోకల్ హీరో కావాలా... జ్వరం వస్తే హైదరాబాద్ వెళ్లిపోయే సినిమా హీరో కావాలా? అంటూ సీఎం ప్రజలను ప్రశ్నించారు.



విమర్శలు ప్రారంభించారు. టీడీపీ మళ్లీ ఎన్డీయేలో చేరడానికి ముందే ఇది జరిగింది. అధికార వైఎస్సార్‌సీపీకి చెందిన ఒక ఎమ్మెల్యే కూడా సీఏఏను ప్రస్తుత రూపంలో పార్టీ వ్యతిరేకిస్తుందని చెప్పారు. అయితే 2019లో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీలు సీఏఏ బిల్లు సవరణకు అనుకూలంగా ఓటు వేశారు. జగన్ మోహన్ సోదరి వై.ఎస్. షర్మిల తెలంగాణ లోని తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి, ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా, షర్మిల తన ప్రచారంలో బిజెపి ద్రోహం చేసిందని ఎస్సీఎస్‌ని తిరస్కరించడాన్ని ప్రస్తావిస్తూ, అసెంబ్లీ చర్చకు డిమాండ్ చేస్తున్నారు. షర్మిల చేరిక దీర్ఘకాలంలో కాంగ్రెస్ ఏపీలో కాస్త పుంజుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబున్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా మరోసారి ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్ర హెూదాకు సంబంధించిన అంశం ప్రధాన ప్రచారంగా ఎన్నుకోవడం అన్ని పార్టీలతో పాటు ప్రజల్లోనూ తీవ్ర అసంతృప్తిని నెలకొల్పేలా ఉందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## నువ్వా నేనా..

అధికార వైఎస్సార్‌సీపీ, ఉమ్మడి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల మధ్య పోటీ నువ్వా నేనా.. అన్నట్టుగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఇక్కడి ఓటర్ల తీర్పును మాత్రం ఇప్పటికి ఇప్పుడే అంచనా వేయలేమని వారు చెబుతున్నారు. ఈనెల 25వ తేదీన పోటీలో ఉన్న అభ్యర్థుల ఆధారంగా ఫలితాలు తారుమారు అయ్యే అవకాశాలున్నాయంటున్నారు. అలాగే... ఇప్పటికీ ఒకపార్టీ నుండి మరోపార్టీలోకి గోడ దూకుతున్నవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ ఉండటంతో పార్టీల బలాబలాలు అంచనాలను కచ్చితంగా అంచనా వేయడం కూడా కష్టమని విశ్లేషకులు చెబుతున్నారు. ఏది ఏమైనా దేశ వ్యాప్తంగా జరిగే ఎన్నికల కంటే... ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఎన్నికలు మాత్రం తీవ్ర ఉత్కంఠతను రేకెత్తిస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

**- వి.వి.వెంకటేశ్వరరావు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు.**
**63008 66637.**



### వైఎస్సార్‌సీపీ, టీడీపీ మధ్య వర్గపోరు...?!

సిద్ధం పేరుతో జనవరిలో జరిగిన వైఎస్సార్‌సీపీ ఎన్నికల సమావేశంలో జగన్ మోహన్ రాబోయే ఎన్నికలను పేదలకు ప్రాతినిధ్యం వహిస్తున్న తన పార్టీకి, చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న పెట్టుబడిదారులకు మధ్య వర్గయుద్ధంగా పేర్కొన్నారు. జగన్ మోహన్ తన సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్నారు. కానీ నాయుడు జగన్ మోహన్ పదాన్ని విధ్వంసక రాజకీయంగా అభివర్ణిస్తూ... తన దృష్టి అభివృద్ధి, సంక్షేమం రెండింటిపై ఉందని చెబుతున్నారు. అధికార పార్టీలోని వ్యతిరేకత ఈ ఎన్నికల్లో పార్టీ మళ్లీ ఎన్నికయ్యే అవకాశాలను దెబ్బతీసినట్లు కనిపిస్తోంది. జగన్ మోహన్ అనేక మంది ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలను తొలగించారు. దీంతో ఈ అంశం వరుస ఫిరాయింపులను ప్రేరేపించింది. కనీసం ఐదుగురు సిట్టింగ్ ఎంపీలు వైఎస్సార్‌సీపీని వీడటంతో పార్టీ విజయావకాశాలపై ఆశలు తక్కువగా ఉన్నాయంటూ... రాజకీయ విశ్లేషకులు అనుమానం వ్యక్తం చేస్తున్నాం. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వైఎస్సార్‌సీపీ వ్యతిరేక ఓట్లను చీల్చకుండా నివారించుకోవడానికి అన్నిరకాల ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. అయితే బీజేపీతో సీట్ల పంపకాల ఒప్పందాలు టీడీపీ నేతలకు అంతగా అందడం లేదు. జెఎస్పీ మద్దతుదారులలో ఒక వర్గం కళ్యాణ్ రాజకీయాలలో తగ్గుముఖం పట్టడంపై అసంతృప్తితో ఉంది. వీరిలో చాలా మంది టాలీవుడ్ స్టార్ టీడీపీ, వైఎస్సార్‌సీపీ రెండింటికీ ప్రత్యామ్నాయాన్ని అందించగలరని నమ్మకంతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లలో విశ్వాస లోపాన్ని ఎదుర్కొంటాయి. ప్రజలలో చట్టబద్ధతను తిరిగి పొందడం ఒక బలమైన ఆయుధంగా ఈపార్టీలు భావిస్తున్నాయి.

# జగన్‌కి గాయం... ఇండస్ట్రీ మౌనం

ఆంధ్రప్రదేశ్లో వైసీపీ ప్రభుత్వం విషయంలో తెలుగు సినీ పెద్దల వైఖరి ఏమిటి అన్నది ఇవుడు చర్చకు వస్తోంది. ఏపీలో గత అయిదేళ్ల వైసీపీ అధికారంలో సినీ రంగానికి పెద్దగా ఒరిగింది ఏదీ లేదన్న భావన వారిలో ఉందని అంటున్నారు. మొదటి నుంచి సినీ రంగం పై వైసీపీ కాస్త నిర్లక్ష్యంగానే వ్యవహరించిందని కూడా చెప్పవచ్చు. ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి, 2019 ఎన్నికల ముందు చాలా మంది సినీ ప్రముఖులు వైసీపీకి మద్దతుగా నిలిచారు. వారంతా వైసీపీకి అనుకూలంగా ఎన్నికల్లో ప్రచారం కూడా చేశారు. కానీ పార్టీలో మాత్రం ఆ తరువాత ఎవరికీ పెద్దగా పదవులు దక్కింది లేదని అంటారు. దాంతో వారంతా తొందరలోనే వైసీపీకి దూరం అయ్యారు. ఇక పోసాని క్రిష్ణ మురళి ఒక్కడే ఈ రోజుకీ వైసీపీ వాయిస్ గా ఉన్నారు. అలీకి ఎలక్ట్రానిక్ మీడియా అడ్వైజర్ పదవిని ఇచ్చారు. కానీ ఆయన ఎంపీ లేదా ఎమ్మెల్యే సీటుని కోరుకున్నారు. కానీ ఆయనకు ఇవ్వలేదు. దాంతో నాటి నుంచి అలీ మౌనంగానే ఉంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే గత శనివారం రాత్రి జగన్ మీద రాళ్ల దాడి జరిగింది. దాంతో దేశవ్యాప్తంగా చర్చ సాగింది. దేశ ప్రధాని నుంచి పలువురు ముఖ్యమంత్రుల దాకా అంతా జగన్ కి పరామర్శ చేశారు కోలుకోవాలని ఆకాక్షించారు.



ఏపీలో అయితే టీడీపీ అధినేత చంద్రబాబు చాలా లేట్‌గా రియాక్ట్ అయ్యారు అని వైసీపీ నుంచి విమర్శలు వచ్చాయి. ప్రధాని మోడీ పరామర్శ తరువాతనే బాబు స్పందించారు అని అప్పటికీ ఆయన పార్టీ టీడీపీ కోడి కత్తి డ్రామా అంటూ విమర్శలు చేస్తూనే ఉంది అని గుర్తు చేశారు. ఇక జనసేన అధినేత పవన్ అయితే తెనాలి సభలో జగనే రాయి వేయించుకుని ఉంటారు అని హాట్ కామెంట్స్ చేశారు. దాని మీద సజ్జల రామకష్ణారెడ్డి కూడా ఘాటుగా రియాక్ట్ అయ్యారు. ఇవన్నీ పక్కన పెడితే టాలీవుడ్ ప్రముఖులు ఎవరూ ఒక ముఖ్యమంత్రికి గాయం అయితే ఎందుకు రియాక్ట్ కాలేదు అన్న చర్చ నడుస్తోంది. దానికి కారణం జగన్ ప్రభుత్వం అయిదేళ్ళ కాలంలో సినీ పరిశ్రమను ఇబ్బందులు చాలానే పెట్టిందని అందుకే వారు కీలక వేళలో మౌనం దాల్చారు అని అంటున్నారు. సినీ ప్రముఖులు అంతా కలసి జగన్ వద్దకు వెళ్లి టాలీవుడ్ సమస్యలు ఏకరువు పెట్టినా ఆశించిన స్థాయిలో స్పందన లేదని కూడా ఒక రకమైన భావన వారిలో ఉందని అంటున్నారు. మరో వైపు చూస్తే సినీ రంగం నుంచి పవన్ కళ్యాణ్ జనసేన తరవున



ఈసారి చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఆయన అన్న మెగాస్టార్ ఇండైరెక్ట్ గా జనసేన కు మద్దతుగా ఉంటున్నారు. ఇక ఇండైరెక్ట్ ఏంటి డైరెక్ట్ ఏంటి వారిద్దరూ అన్నదమ్ములు అంటే కామన్గా సపోర్ట్ అనేది ఉంటది అందరికీ తెలిసిన విషయమే. దాంతో మెగా ఫ్యామిలీ ఎటు వైవు చూసిన వారు అంతా మౌనంగా ఉండడమే బెటర్ అని రియాక్ట్ కాలేదని అంటున్నారు. అదే విధంగా చూస్తే టాలీవుడ్ లో నందమూరి ఫ్యామిలీకి మంచి పలుకుబడి ఉంది. బాలయ్య టీడీపీ తరవున పోటీ చేస్తూ ప్రచారంలో ఉన్నారు. దాంతో టాలీవుడ్ లో పట్టున్న రెండు వర్గాలు కీలక నటులు అంతా ఒక వైవు ఉండడంతో మిగిలిన వారు కూడా ఎందుకొచ్చిన గొడవ అని జగన్ గాయం విషయంలో మౌనం పాటించారు అని అంటున్నారు. ఇక చూస్తే ఏపీలో రాజకీయం మారుతుందని అంతా ఆశిస్తున్నట్లుగా కూడా చెబుతున్నారు. అయితే ఒకవేళ రాజకీయం మారకపోతే మాత్రం అప్పుడు ఎలా ఉంటుంది ఈనాటి మౌనానికి అవుడు సమాధానం ఎలా చెప్పుకుంటారు అన్నది కూడా వైసీపీ నుంచి వస్తున్న ప్రశ్నలు. ఏది ఏమైనా టాలీవుడ్ కి వైసీపీకి మధ్య గ్యాప్ అయితే బాగానే ఉందని అంటున్నారు. దానికి ఈ ఘటన రుజువుగా ఉందని అంటున్నారు.

అంతేకాకుండా ఒకానొక సమయంలో పవన్ సినిమాలు అన్నీ కూడా ఏపీలో విడుదల కాకుండా ఆపించడం కూడా జరిగింది. అదే విధంగా టికెట్ రేట్లు కూడా అక్కడ పెద్దగా పెంచడానికి అక్కడి ప్రభుత్వం నిరాక



రించింది. ఇక ఇటీవలె రామ్గోపాల్ వర్మ తీసిన కొన్ని చిత్రాలను కూడా ఏపీలో నిలిపివేయడం జరిగింది. మరి ఇలాంటి ఘటనలన్నీ ఉన్నప్పుడు ఏపీ ప్రభుత్వానికి సినీ ఇండస్ట్రీ పెద్దగా మద్దతుగా నిలిచినట్లు కనిపించడం లేదు. మరి ఇకముందు వైసీపీ అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో వేచి చూడాలి

## టాలీవుడ్ వణుకుతోందా ?

ఇక ఇదిలా ఉంటే నిజానికి టాలీవుడ్ సినీ ప్రముఖులు అంతా ఆంధ్రాకు చెందినవారే వారి మూలాలు అన్నీ ఏపీ లోనే ఉన్నాయి. అటువంటిది వారు మాత్రం బయటకు వచ్చి ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయడం లేదు. సినిమా రంగానికి రాజకీయ రంగానికి మధ్య సున్నితమైన తెర ఎవుడో కట్ అయింది. సినీ రంగం నుంచి రాజకీయ రంగానికి వచ్చి రాణిస్తున్న వారు అనేక మంది ఉన్నారు. ముఖ్యంగా దక్షిణాదిన సినీ ప్రముఖు లకు రాజకీయ పార్టీలతో సంబంధాలు ఉండడం కొన్ని దశాబ్దాలుగా వస్తోంది. ఒక ఎన్టిఆర్ ఎమ్జీఆర్, జయల లిత, కరుణానిధి వంటి వారు సినీ రంగం నుంచి రాజకీ యాల్లోకి వచ్చి రాణించిన వారే. ఆ తరువాత కాలంలో సీఎం సీటు దాకా రాక0పోయినా ఎంపీలుగా ఎమ్మెల్యే లుగా నెగ్గి కేంద్ర రాష్ట్ర మంత్రులుగా పనిచేసిన సినీ రంగ ప్రముఖులు చాలా మంది ఉన్నారు. ఇక ఏపీలో చూస్తే మెగా ఫ్యామిలీ నందమూరి ఫ్యామిలీ రాజకీయాలతో దశాబ్దాలుగా పెనవేసుకుని పోతున్న నేపథ్యం ఉంది. ఎన్టీఆర్‌కు మారుడు బాలయ్య అయితే ఎమ్మెల్యేగా రెండు సార్లు నెగ్గారు. ఈసారి పోటీ చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఈసారి అసెంబ్లీకి వెళ్లాలని పట్టుదలగా ఉన్నారు. మరి ఈ నేపథ్యం నుంచి చూసినవుడు సినీ రంగం నుంచి ఏపీ వైవు దృఎష్టి సారించాల్సిన అవసరం అయితే ఉందనే అంటున్నారు. కానీ గడచిన కొద్ది రోజులుగా చూస్తే టాలీవుడ్ ఫుల్ సైలెంట్ గా ఉంది. అసలు తనకేం సంబంధం అన్నట్లుగా చోద్యం చూస్తోంది. నిజానికి టాలీవుడ్ సినీ ప్రముఖులు అంతా ఆంధ్రాకు చెందినవారే వారి మూలాలు అన్నీ ఏపీలోనే ఉన్నాయి. అటువంటిది వారు మాత్రం బయటకు వచ్చి ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయడం లేదు. దీని కంటే కాస్తా ముందుగా అంటే నాలుగు నెలల క్రితం జరిగిన తెలంగాణా ఎన్నికల్లో కూడా టాలీవుడ్ నుంచి ఎవరూ బయటకు వచ్చింది లేదు, ప్రచారం చేసింది లేదు. అంతా గప్ చుప్ గానే ఉన్నారు. దానికి కారణం ఏంటి అన్నది తెలియడం లేదు కానీ ఆ మధ్యన ఒక బడా ప్రొడ్యూసర్ మీడియాతో మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదు అని. చంద్రబాబు అరెస్ట్ ని ఎందుకు ఖండించలేదు అన్న దానికి ఆయన ఇచ్చిన రియాక్షన్ ఇది. తమకు అన్ని రాజకీయ పార్టీలు సమానమే అన్నారు. అంతే కాదు. తమకు సినీ రంగం ప్రయోజనాలే ముఖ్యం అని అన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా తమ రాజకీయ ఇష్టాలు ప్రకటించుకుంటే అది వేరు కానీ టాలీవుడ్ లో ఉన్న సంఘాలు మాత్రం ఎవరికీ మద్దతుగా నిలిచేది ఉండదని కూడా తేల్చి చెప్పేశారు. దీనిని బట్టి చూస్తే అర్థం అయ్యేది ఒక్కటే టాలీవుడ్ సైలెంట్ స్పెక్టేటర్ గానే ఉంటుందని, జరుగుతున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తుంది అని. నిజానికి ఏపీలో రాజకీయాలు చూస్తే కూడా బొత్తిగా అర్థం కావడంలేదు. ఎవరు అధికారంలోకి వస్తారో కూడా తెలియడం లేదు. ఎవరు వచ్చినా తక్కువ సీట్లతోనే అని అంటున్నారు. ఇంత టైట్ గా ఫైట్ సాగుతున్నవుడు వన్ సైడెడ్ గా రాజకీయం లేనవుడు ఏ వైవు వచ్చి సపోర్ట్ తీసుకుని ప్రచారంలోకి దిగితే రేవు రివర్స్ అయితే ఏమిటి అన్న చర్చ కూడా సాగుతోందిట. దాంతోనే టాలీవుడ్ లో సినీ ప్రముఖులు అంతా సైలెంట్ గా ఉన్నారు అని అంటున్నారు. ఇక ఒక పార్టీకి మద్దతు ఇచ్చి వేరే పార్టీ అధికారంలోకి వస్తే



అవుడు ఏ సమస్యకు అయినా ఆ ప్రభుత్వం దగ్గరకు వెళ్ళేందుకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది అని కూడా ఆలోచిస్తున్నారుట. 2019లో అయితే టాలీవుడ్ నుంచి ప్రధాన పార్టీలకు సపోర్ట్ లభించింది. కానీ ఈసారి మాత్రం అలాంటి పరిస్థితి లేదు. అంతా సైలెంట్ అంటున్నారు. ఇక పవన్ కళ్యాణ్ సినిమా మనిషి కాబట్టి ఆయనకు మద్దతుగా జబర్దస్త్ బ్యాచ్ మాత్రం అక్కడక్కడ



ఏపీలో తిరుగుతోంది. అంతకు మించి ప్రముఖులు ఎవరూ బయటకు రావడం లేదు. బాహాటంగా మద్దతు ఇవ్వడంలేదు. అసలు మాకు ఎందుకు ఈ రాజకీయాలు అని కొందరు అంటున్నారు. మరి కొందరు మాత్రం బయటకు వచ్చి తమకు ఇష్టమైన పార్టీకి మద్దతు ఇవ్వాలని అనుకున్నా ఏమో రేవు ఏమి జరుగుతుందో తాము సపోర్ట్ చేసిన పార్టీ పవర్ లోకి రాకపోతే తాను డైరెక్ట్ గా కార్నర్ అవుతామని కూడా జడిసి కూర్చుకుంటున్నారుట. నిజానికి సామాజిక వర్గాల పరంగా చూస్తే సినీ రంగంలో ఏ రాజకీయ పార్టీకి ఎంత మద్దతు ఉంటుంది అన్నది సగటు ప్రజానీకానికి తెలుసు. ఏ నిర్మాత ఏ హీరో ఏ టెక్నీషియన్ ఎటు వైవు అన్నది తెలుసు. కానీ వారు నోరు విప్పి ముద్ర వేయించుకోవడానికే జంకుతున్నారు అని అంటున్నారు. మొత్తానికి 2024 ఎన్నికల్లో సినీ తళతళలు అయితే పెద్దగా ఉండకపోవచ్చు అని అంటున్నారు.

# వరుణ్ సందేశ్ నింద పోస్టర్



ప్రస్తుతం కంటెంట్, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రాలను ఆడియెన్స్ ఎక్కువగా ఆదరిస్తున్నారు. మంచి కథ, కొత్త కథాంశంతో చిత్రాలను తెరకెక్కిస్తుంటే.. థియేటర్లో, ఓటీటీల్లో ఇలా అన్ని చోట్లా ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రస్తుతం అలాంటి ఓ కొత్త కాన్సెప్ట్తో వరుణ్ సందేశ్ హీరోగా రాబోతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా నింద అనే చిత్రాన్ని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు.

ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించిన ఈ మూవీకి సంబంధించిన అప్డేట్ను టీం విడుదల చేసింది. కాండ్రకోట మిస్టరీ అనే క్యాప్షన్తో రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ను గమనిస్తుంటే ఎన్నో హింట్స్ ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. ఊరి వాతావరణం, ఆ చీకటి, గుడిసె, కత్తి పట్టుకున్న ఓ వ్యక్తి.. కత్తి పట్టుకుని దుర్మార్గులను అంతం చేసేందుకు సిద్దంగా ఉన్నటువంటి న్యాయదేవత విగ్రహం కూడా కనిపిస్తోంది.

ఇలా పోస్టర్తోనే ఎంతో ఆసక్తికిని రేకెత్తించారు. ఇక ఈ మూవీని ఆల్రెడీ ఇండస్ట్రీలోని ప్రముఖులకు చూపించారు. వారంతా కూడా సినిమాను మెచ్చుకున్నారు. మంచి కాన్సెప్ట్తో చిత్రాన్ని తెరకెక్కించారని దర్శక నిర్మాతను ప్రశంసించారు. ఇక ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# బోల్డ్ అవతార్‌లో ఈషా

బాలీవుడ్ నటి ఈషా గుప్తా బోల్డ్ లుక్స్కి ప్రత్యేకించి ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియాల్లో ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లకు జనాదరణ అసాధారణం. తాజాగా రేసీ ఫోటోషూట్ నుండి రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన ఇషా గుప్తా.. ఫోటో లీక్లతో ఇంటర్నెట్ను షేక్ చేస్తోంది. 38 ఏళ్ల ఇషా హాట్ ఇమేజెస్ బంచ్ ని పోస్ట్ చేసింది. ఈ ఫోటోషూట్ లో పాస్టెల్ నియాన్ గ్రీన్ ప్యాంట్సూట్- స్ట్రాప్లెస్ టాప్ లో ఇన్నర్ అందాలు వెదర్ ని హీటెక్కించాయి. దీనికి 'హాయ్' అని సింపుల్ క్యాప్షన్ ఇచ్చింది ఈషా. తాజా లుక్ పై అభిమానుల స్పందనలు అనూహ్యం. ఈషాజీ చాలా అందంగా ఉంది! అని ఒకరు వ్యాఖ్యానించగా, హాటీ! మీరు చాలా అందంగా ఉన్నారు అని మరొకరు వ్యాఖ్యానించారు. ఈషా గుప్తా బోల్డ్ ఫ్యాషన్ ఎంపికలు తరచుగా హెడ్ లైన్స్ లోకొస్తున్నాయి. ఈషా అద్భుతమైన ఫార్మల్ లుక్ తో ప్రతిసారీ చర్చల్లో నిలుస్తున్నారు. ఈషా తాజా లుక్ ని మనీష్ పాల్ డిజైన్ చేసారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ఈషా గుప్తా చివరిసారిగా ప్రకాష్ ఝా 'ఆశ్రమ్ 3'లో కనిపించింది. ఇందులో బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటించారు. 'ఆశ్రమ్ 3'లో బాబీ డియోల్ టైటిల్ క్యారెక్టర్ అయిన నిరాలా బాబా ఇమేజ్ని మార్చడానికి బరిలో దిగిన ఇమేజ్ బిల్డర్ సోనియా పాత్రను ఈషా గుప్తా పోషించింది. ప్రకాష్ ఝా దర్శకత్వం వహించిన వెబ్ సిరీస్ తనకు మంచి పేరును తెచ్చింది. దీనిపై ఈషాజీ స్పందిస్తూ.. నేను ఈ ప్రదర్శన గురించి మౌత్ టాక్ చాలా విన్నాను. మహమ్మారి సమయంలో అందరూ దాని గురించి మాట్లాడుకున్నారు. ఆ సమయంలో నేను ఢిల్లీలోని నా తల్లిదండ్రుల ఇంట్లో ఉన్నాను. ప్రతి ఒక్కరూ, 'ఏమిటీ ప్రదర్శన!' అంటూ ఆశ్చర్యపోయారు. కాబట్టి ప్రకాష్ ఝా నాకు ఇలాంటి అవకాశం ఇచ్చినప్పుడు .. నేను దీనిగురించి ఏమీ వినాలనుకోలేదు. మీరు నాకు ఒక్క రూపాయి ఇచ్చినా చాలు.. అయినా చేస్తాను. డబ్బు గురించి లేదా షూటింగ్ షెడ్యూల్ గురించి ..నా తేదీల గురించి అస్సలు చింతించలేదు. నా మేనేజర్కి ఉన్నదంతా చెప్పాను. ఈ షోలో నాకు అంతా బాగానే ఉంది. ప్రకాష్ సర్ సోనియా పాత్రలో అవకాశం కల్పించినందుకు ఆనందించాను" అని ఈషా అన్నారు. ఈషా గుప్తా ఇంతకుముందు రామ్ చరణ్ వినయ విధేయ రామ చిత్రంలో హాట్ ఐటమ్ నంబర్ 'ఏక్ బార్..' లో నర్తించిన సంగతి తెలిసిందే.



# మ్యూజిక్ షాప్ మూర్తి టీజర్ లాంచ్



అజయ్ ఘోష్, చాందినీ చౌదరిలు ప్రముఖ పాత్రలు పోషించిన మ్యూజిక్ షాప్ మూర్తి సినిమాను ఫ్లై హై సినిమాస్ బ్యానర్ మీద హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మించారు. శివ పాలడుగు ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహించారు. ఈ మూవీకి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఆల్రెడీ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ను శనివారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ఈవెంట్లో అజయ్ భూపతి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్రయూనిట్ను అభినందించారు. అనంతరం చిత్రయూనిట్ మీడియాతో మాట్లాడుతూ.. అజయ్ భూపతి మాట్లాడుతూ.. మ్యూజిక్ షాప్ మూర్తి టీజర్ చాలా బాగుంది. ఈ మధ్య కాలంలో ఓ సినిమా మీద ఇంట్రెస్ట్ క్రియేట్ చేయించడం చాలా కష్టం. టీజర్, ట్రైలర్ బాగుంటే.. సిని మాకు రావాలనే ఇంట్రెస్ట్ ఏర్పడు తుంది. అలా ఈ మూవీ టీజర్ చాలా బాగుంది.. సినిమాను చూడాలనే కోరిక కలిగేలా.. మళ్లీ మళ్లీ టీజర్ చూడాలనిపించేలా ఉంది. ఈ టీజర్ను గమనిస్తుంటే.. న్యూ జనరేషన్ అమ్మాయి.. ఓల్డ్ జనరేషన్ వ్యక్తితో జరిగే ప్రయాణం కనిపిస్తోంది. ఇలా రెండు భిన్న తరాల వ్యక్తులు కలిసి ప్రయాణం చేస్తే ఎన్నో మంచి విషయాలు తెలుస్తాయి. నేను కూడా అలాంటి వ్యక్తులతోనే స్నేహం చేస్తాను. అందుకే నా ఆర్ఎక్స్ 100 మూవీలో డాడీ పాత్ర, మహాసముద్రంలో మామ పాత్ర, మంగళవారంలో అజయ్ ఘోష్ గారి పాత్రను డిజైన్ చేశాను. అజయ్ ఘోష్ గారు కోట శ్రీనివాసరావు గారిలా అంతటి స్థాయికి ఎదిగే సత్తా ఉన్న నటులు. అంతటి స్థాయికి ఎదుగుతారని ఆశిస్తున్నాను. చాందినీ చౌదరి సినిమాలన్నీ నేను చూస్తుంటాను. పాత్రకు ప్రాధాన్యం ఉన్న సినిమాలు చేస్తుంటారు. ఈ మూవీకి సంగీతం బాగుందనిపి స్తోంది. టీజర్లో మ్యూజిక్ నాకు చాలా నచ్చింది. ఇలాంటి కథను రాసిన, తీసిన దర్శక నిర్మాతలకు హ్యాట్సాఫ్. ఈ చిత్రాన్ని అందరూ తప్పకుండా చూసి ఆదరించాలి అని అన్నారు. భాను చందర్ మాట్లాడుతూ.. మ్యూజిక్ షాప్ మూర్తి కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమా. కమర్షియల్ సినిమాలు ఎప్పుడూ వస్తుంటాయి. కానీ ఇలాంటి సినిమాలను అందరూ ఎంకరేజ్ చేయాలి. ఇది కూడా ఓ కమర్షియల్ మూవీనే. కానీ ఇందులో డిఫరెంట్, మంచి కాన్సెప్ట్ ఉంటుంది. ఇందులో నేను హీరోయిన్ ఫాదర్గా నటించాను. ప్రస్తుతం పిల్లలకు, తల్లిదండ్రులకు బాగా గ్యాప్ ఉంది. ఈ మూవీలో అది చక్కగా చూపించారు. చాందినీ చౌదరి చక్కని నటి. ఆమెకు సినిమా పట్ల, నటన పట్ల ఎంతో అంకితభావం ఉంటుంది. అజయ్ ఘోష్ విలక్షణమైన నటుడు. ఇంత మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్ అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044